Postel No. MBN/08/2016-2018




పురాతనమైన సమస్తరోగాలకు
ఆయుర్వేద చికిత్స
మూల వ్యాధి, తెల్లమచ్చలు,పక్షవాతములతోపాటు అన్ని రకాల రోగాలకు సమూలంగా వైద్యం చేయబడును.
శ్రీ దత్తత్రిలింగేశ్వరాలయము
నారాయణపేట రోడు,ఊట్కూర్‌మండలం
మహబూబ్‌నగర్ జిల్లా సెల్ 9640418895



# వార్తాతరంగాలు

జాతీయ తెలుగు దిన పత్రిక

website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com

Published from mahabub nagar సంపుటి :24 సంచిక :241 సంపాదకులు: కోటకొండ ఎడ్ల విజయరాజు మంగళవారం 23 డిసెంబర్ 2025 పేజీలు :12 వేల రూ5 /-


# గ్రేటర్ పై రేవంత్ గురి..



**హైదరాబాద్, డిసెంబర్ 22:**సీఎం రేవంత్‌రెడ్డి ఎప్పటికప్పుడు గేర్ మారుస్తున్నారు. జూబ్లీహిల్స్ బైఎలక్షన్ వరకు కాస్త స్లోగా..నెమ్మదిగా వెళ్లినట్లు కనిపించిన ముఖ్యమంత్రి..ఉప ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఫుల్ స్పీడ్‌లో దూసుకెళ్తున్నారు. వెంటనే పంచాయతీ ఎన్నికలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చి మూడు విడతల్లో పల్లెపోరును కంప్లీట్ చేశారు. మెజార్టీ సర్పంచ్ స్థానాలను గెలుచుకుని ఇంకా ఫుల్ జోష్‌లోకి వచ్చారు. ఈ క్రమంలో రాజకీయంగా వేగంగా పావులు కదుపుతున్నారు. పొలిటికల్ ఈక్వేషన్స్‌ను తనకు అనుకూలంగా మార్చుకుంటూ..ఒక్కో స్టెప్ ముందుకేస్తున్నారు.పంచాయతీ ఎన్నికల గెలుపుతో..గ్రేటర్ ఎన్నికలపై దృష్టి పెట్టారట సీఎం. తెలంగాణకు ఆర్థికంగానే కాదు.. రాజకీయంగా కూడా..హైదరాబాద్ గుండె లాంటిది. అయితే హైదరాబాద్‌లో గత అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క అసెంబ్లీని కూడా గెలువలేకపోయింది కాంగ్రెస్. అధికారంలోకి వచ్చిన తర్వాత..ఎమ్మెల్యేల మరణంతో వచ్చిన కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో విజయం సాధించి..గ్రేటర్‌లో రెండు సీట్లను తమ ఖాతాలో వేసుకోగలిగింది హస్తం పార్టీ. అటు పంచాయతీ పోల్స్, ఇటు రెండు బైఎలక్షన్లలో గెలుపు..ఇదే ఊపుతో గ్రేటర్‌లో పాగా వేసేలా పావులు కదుపుతోంది కాంగ్రెస్ పార్టీ.రేవంత్ రెడ్డి ఇప్పటినుంచే గ్రేటర్ ఎన్నికలపై ఫోకస్ పెట్టారట. జీహెచ్ఎంసీలో ప్రస్తుతం 150 డివిజన్లున్నాయి. అయితే పెరుగతున్న జనాభా..నగర విస్తరణ.. ఇప్పటికే మెర్జ్ అయిన మున్సిపాలిటీలు, నగర పాలక సంస్థల జనాభాను దృష్టిలో పెట్టుకుని కీలక నిర్ణయాలు తీసుకుంటుంది రేవంత్ సర్కార్. ఔటర్ రింగ్ రోడ్ వరకు..గ్రేటర్‌ను విస్తరించాలని డిసైడ్ చేసింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మొత్తం 300 డివిజన్లు కానున్నాయి. ఈ డివిజన్ల - మిగతా3లో

# 26 నుంచి పెరగనున్న రైల్వే చార్జీలు..




**న్యూఢిల్లీ, డిసెంబర్ 22:**భారతీయ రైల్వే టికెట్ ఛార్జీలు ఈ నెల 26 నుండి పెరగనున్నాయి. రైల్వే శాఖ విడుదల చేసిన వివరాల ప్రకారం, ఈ పెంపు ఆర్డినరీ, నాన్-ఏసీ, ఏసీ క్లాసుల ప్రయాణికులపై భారం మోపనుంది. ఆర్డినరీ క్లాస్‌లో 215 కిలోమీటర్లు దాటి ప్రయాణించే వారికి కిలోమీటర్‌కు ఒక పైసా చొప్పున అదనపు ఛార్జీ వసూలు చేస్తారు. అయితే, 215 కిలోమీటర్లలోపు ప్రయాణించే ఆర్డినరీ క్లాస్ ప్రయాణికుల టికెట్ ఛార్జీలలో ఎటువంటి మార్పు ఉండదు. నాన్-ఏసీ మరియు ఏసీ క్లాసుల్లో, కిలోమీటర్‌కు రెండు పైసల చొప్పున టికెట్ ధర పెరుగుతుంది. నాన్-ఏసీ రైళ్లలో 500 కిలోమీటర్లు దాటిన ప్రయాణాలకు అదనంగా 10 రూపాయల భారం పడనుంది.

# టీ రేషన్ యాప్...



**నిజామాబాద్, డిసెంబర్ 22:** తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డ్ ఉన్నవారి సౌకర్యం కోసం 'టీ?రేషన్' అనే అత్యాధునిక మొబైల్ యాప్‌ను ఇటీవల ప్రవేశపెట్టింది. ఈ యాప్ ద్వారా రేషన్ సేవలను ఇంటి నుంచే సులభంగా పరిశీలించవచ్చు, ఎటువంటి ఇబ్బందులు లేకుండా. సాంకేతికత ఆధారంగా రూపొందించిన ఈ యాప్, పౌరులకు పారదర్శకతను, సౌలభ్యాన్ని అందిస్తుంది. ఈ యాప్ ప్రధాన లక్ష్యం ఏమిటంటే, రేషన్ షాపులకు వెళ్లి ఎదురుచూడాల్సిన ఇబ్బందులను తగ్గిస్తుంది. మొబైల్‌లోనే అన్ని వివరాలు కనిపిస్తాయి. సమయం, శ్రమ ఆదా అవుతాయి.'టీ?రేషన్' యాప్ లో అన్ని ముఖ్య సమాచారం తెలుగు భాషలో లభిస్తుంది, కాబట్టి గ్రామీణ ప్రాంతాల్లోని సామాన్యులకు కూడా అర్థమవుతుంది. మీ రేషన్ కార్డు యాక్టివ్‌గా ఉందా లేదా సస్పెండెడ్‌గా ఉందా అనేది తక్షణం తెలుసుకోవచ్చు. కార్డు ఆధార్‌తో సరిగ్గా లింక్ అయిందా లేదా పెండింగ్‌లో ఉందా - మిగతా3లో


# టీబీజేపీకి ఏమైంది...



**హైదరాబాద్, డిసెంబర్ 22:**భారతీయ జనతాపార్టీ.. దశాబ్దా కాలంగా దేశంలో ఒక వెలుగు వెలుగుతోంది. మెజారిటీ రాష్ట్రాల్లో సొంతంగా, కొన్ని రాష్ట్రాల్లో మిత్రులతో కలిసి అధికారంలో ఉంది. కానీ తెలంగాణలో బీజేపీ బలపడడం లేదు. ప్రజలు ఆ పార్టీని ఆదరిస్తున్నా.. గెలిపించాలని చూస్తున్నా.. ఈ అవకాశాలను అందిపుచ్చుకోవడంలో పార్టీ విఫలవుతోంది. ఇందుకు తాజాగా ప్రధాని నరేంద్రమోదీ ఇచ్చిన హెచ్చరికే నిదర్శనం. ఎంఐఎం పార్టీకన్నా బలహీనంగా ఉందని పోల్చడం ద్వారా తెలంగాణలో పార్టీ పరిస్థితిని ఎంపీలకు గుర్తు చేశారు.బీజేపీకి సినీ నటుల ఆదరణ ఎక్కువ. చాలా మంది టాలీవుడ్, బాలీవుడ్, మాలీవుడ్, మరాఠా, కన్నడ, మళయాలీ నటులు బీజేపీలో ఉన్నాయి. తాజాగా సీనియర్ నటి ఆమని తాజాగా బీజేపీలో చేరనుందని ప్రకటించడంతో పార్టీలో ఉత్సాహం నెలకొంది. అయినా తెలంగాణలో బీజేపీ బలపడడం లేదు. తెలంగాణ ప్రజలు బీజేపీని అధికారంలోకి తీసుకురావాలని ఆశిస్తున్నారు. అయితే, కొందరు నాయకులు కాంగ్రెస్‌తో, మరికొందరు బీఆర్ఎస్‌తో దగ్గరి సంబంధాలు పెంచుకుంటున్నారు, ఇది పార్టీ ఐక్యతకు సవాల్‌గా మారింది.బీజేపీ పంచాయతీ ఎన్నికల్లో నిర్మల్ జిల్లాలో కాంగ్రెస్‌కు మించి స్థానాలు సాధించింది. ఇక్కడ ఇద్దరు ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ ఉన్న ప్రాంతంలో - మిగతా3లో

## జనవరి చివరి తర్వాత...

# ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు




**హైదరాబాద్, డిసెంబర్ 22:**తెలంగాణలో పంచాయతీ ఎన్నికల సందడి ముగిసింది. హోరాహోరీగా జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేసిన సర్పంచ్ అభ్యర్థులు ఎక్కువ స్థానాల్లో గెలవగా.. బీఆర్ఎస్ కూడా గట్టి పోటీ ఇచ్చింది. మొత్తం మూడు విడతలుగా ఎన్నికలు జరగ్గా.. 1205 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 11,497 స్థానాలకు ఎన్నికలు జరగ్గా.. 1,25,23,137 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తం 85.360 శాతం పోలింగ్ నమోదైంది. కాంగ్రెస్ మద్దతుదారులు 7,010, బీఆర్ఎస్ మద్దతుదారులు 3502 మంది గెలిచారు. ఇక బీజేపీ 688 స్థానాలను దక్కించుకుంది.సర్పంచ్ ఎన్నికలు ముగియడంతో ఇప్పుడు అందరూ ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారు. ఈ ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారనేది చర్చనీయాంశంగా మారింది. అయితే ఓటర్ల సమగ్ర సవరణ జాబితా సిద్ధం చేయాల్సి ఉండటం వల్ల ఈ ఎన్నికల నిర్వహణ ఆలస్యమవుతోంది. వచ్చే ఏడాది జనవరి తొలి వారంలో కేంద్ర ఎన్నికల సంఘం సమగ్ర సవరణ జాబితా విడుదల చేసే అవకాశముంది. ఈ జాబితా ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం భావిస్తోంది. సర్పంచ్ ఎన్నికలతో పాటు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ న్యాయపరమైన చిక్కుల వల్ల ఆగిపోయాయి. ఓటర్ల సవరణ జాబితా వచ్చిన తర్వాత ఈ ఎన్నికలను నిర్వహించనున్నారు. ఓటర్ల సవరణ జాబితా అందిన తర్వాత వార్డుల వారీగా ఓటర్ల విభజన చేయాల్సి ఉంటుంది. దీంతో జనవరి చివరి నాటికి ఎన్నికలు నిర్వహించే అవకాశం లేదని తెలుస్తోంది.ఇక ఫిబ్రవరిలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరిగే అవకాశముందని తెలుస్తోంది. అలాగే మున్సిపల్ ఎన్నికలను కూడా నిర్వహించాల్సి ఉంది. అయితే మున్సిపల్ వార్డుల విభజనకు సంబంధించిన వివరాలను ప్రభుత్వం ఇంకా ఈసీకి అందించలేదు. ఈ ప్రక్రియ పూర్తైన తర్వాత మున్సిపల్ ఎన్నికలు జరిగే అవకాశముంది. దీంతో ఫిబ్రవరిలో మిగిలిన స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగే అవకాశముందని సమాచారం. సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన జోష్‌లో కాంగ్రెస్ ఉండగా.. రాబోయే ఎన్నికల్లో కూడా గట్టి పోటీ ఇవ్వాలని బీఆర్ఎస్ భావిస్తోంది.

## కాంగ్రెస్ పార్టీలో

# పంచాయతీ సెగ..

## 16 మంది ఎమ్మెల్యేలపై సీరియస్..!!



**హైదరాబాద్, డిసెంబర్ 22:**తెలంగాణలో ఇటీవల ముగిసిన పంచాయతీ ఎన్నికలు అధికార కాంగ్రెస్ పార్టీకి ఒకవైపు విజయోత్సాహాన్ని ఇచ్చినా, మరోవైపు అంతర్గత లోపాలను ఎత్తిచూపాయి. క్షేత్రస్థాయిలో పార్టీ పట్టును నిరూపించుకోవాల్సిన ఈ ఎన్నికల్లో ఆశించిన స్థాయిలో ఫలితాలు రాకపోవడంపై ఏఐసీసీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ముఖ్యంగా సొంత నియోజకవర్గాల్లో పట్టు కోల్పోయిన 16 మంది ఎమ్మెల్యేలపై హైకమాండ్ ఆగ్రహం- మిగతా3లో

## సెంటిమెంట్ రాజకీయాలనే

# నమ్ముకున్న కేసీఆర్



**హైదరాబాద్, డిసెంబర్ 22:** చాలాకాలం తర్వాత గులాబీ దళపతి కేసీఆర్ తెలంగాణ భవన్ కు వచ్చారు.. కొంతకాలంగా వరుస ఓటములు ఎదుర్కొంటూ.. అంతర్గతంగా కూడా ఇబ్బంది పడుతున్న పార్టీకి జవసత్వం కల్పించాలని కెసిఆర్ నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా వ్యవసాయ క్షేత్రం నుంచి నేరుగా శనివారం రాత్రి నంది నగర్ వచ్చారు.. ఆ తర్వాత ఆదివారం భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో పార్టీ ఎంపీలు, ఇతర నాయకులతో సమావేశం నిర్వహించారు. ఏ అంశాలపై సమావేశం నిర్వహిస్తామో గులాబీ పార్టీ ముందుగానే మీడియాకు లీకులు ఇచ్చింది. దానికి తగ్గట్టుగానే ఆ పార్టీ అనుకూల మీడియా డబ్బాలు కొట్టింది.సమావేశంలో కేసీఆర్ మరోసారి సెంటిమెంట్ మాటలను మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటే తెలంగాణ రాష్ట్రం పాలిట శాపం అని కెసిఆర్ వ్యాఖ్యానించారు. సమైక్య రాష్ట్రంలో ఉమ్మడి పాలమూరు జిల్లా వివక్షకు గురైందని ఆరోపించారు. పాలమూరు జిల్లాకు రావాల్సిన నీళ్లు ఇప్పటికీ రావడంలేదని.. పాలమూరు, రంగారెడ్డి జిల్లాలకు 174 టీఎంసీల నీళ్లు రావాలని, కానీ అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఆర్సీ యాక్ట్ ప్రకారం కూడా అదే అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టాన్ని పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. వాస్తవానికి పాలమూరు, రంగారెడ్డి జిల్లాల కోణంలో మాట్లాడితే పెద్దగా ఇబ్బంది ఉండేది కాదు. కానీ ఎప్పుడైతే ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటే.. తెలంగాణ రాష్ట్రానికి అతిపెద్ద అన్యాయమని కెసిఆర్ అనడంతో ఒక్కసారిగా చర్చ మొదలైంది.గులాబీ పార్టీ మొదటి నుంచి కూడా సెంటిమెంట్ రాజకీయాలను మాత్రమే నమ్ముకుంది. 2014, 2018 ఎన్నికల్లో - మిగతా3లో



# ఢిల్లీ హైకోర్టుకు ఈడీ..

## సోనియా గాంధీ, రాహుల్‌కు నోటీసులు

**న్యూఢిల్లీ:** నేషనల్ హెరాల్డ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈడీ ఛార్జిషీటుపై ట్రయిల్ కోర్టు ఇటీవల ఇచ్చిన ఉత్తర్వులను దర్యాప్తు సంస్థ (ఇఆ) హైకోర్టు లో సోమవారంనాడు సవాలు చేసింది. దీంతో కేసులో నిందితులైన కాంగ్రెస్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ తదితరులకు హైకోర్టు నోటీసులు ఇచ్చింది. ఈడీ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు హాజరయ్యారు. ఈ కేసులో ఈడీ దర్యాప్తు పూర్తి చేసిందని, సాక్ష్యాలను సేకరించిందని, కేసులో భాగంగా పలుచోట్ల సోదాలు కూడా జరిపిందని చెప్పారు. ఈడీ ఛార్జిషీటును పరిగణనలోకి తీసుకోకుండా దిగువ కోర్టు తప్పు చేసిందని ఆయన వాదించారు. ఈ కేసుపై

## సంపాదకీయం

# బయో ఫ్యూయెల్‌కు ప్రోత్సాహం నిల్

మండించినపుడు శక్తిని ఉత్పత్తి చేసే పదార్థాన్ని ఇంధనం అంటారు. ఇంధన వాడకం నిత్యకృత్యం. వాహనాలు నడవడానికి, విద్యుత్ ఉత్పత్తి చేయడానికి, వంట చేయడానికి ఇలా ఇంధనం ఎన్నో రకాలుగా ఉపయోగ పడుతున్నది. మనం ప్రతిక్షణం ఎన్నోరకాల ఇంధనాలపై ఆధారపడి జీవిస్తున్నాం. నీరు, పెట్రోల్, డీజిల్, బొగ్గు, విద్యుత్, కట్టెపుల్లలు సహా ఎన్నో రకాల ఘన, ద్రవ, వాయు ఇంధనాలు, యురేనియం, థోరియం వంటి అణు రసాయన ఇంధనాలు నిత్య జీవితంతో పెన వేసుకుని పోయాయి. నిత్య జీవితంలో ఇంధనాలుగా ఉపయోగ పడుతున్నాయి. సంప్రదాయ ఇంధన వనరులైన బొగ్గు, పెట్రోల్, డీజిల్, అణు ఇంధనాలు ప్రకృతిలో పరిమితంగా మాత్రమే లభిస్తాయి. వాటిని ప్రస్తుతం వినియోగిస్తున్నట్లుగా విపరీతంగా వినియోగిస్తే ప్రమాదం తప్పదు. అవసరాలకు మించి వినియోగం చేస్తూ పోతే, భవిష్యత్తు అంధకారమే. అందుకే సంప్రదాయేతర ఇంధన వినియోగం ప్రత్యామ్నాయ మార్గంగా చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. పెట్రోల్ డీజిల్ గ్యాసులకు బదులుగా బయో ఇంధన వనరులను, బయోడీజిల్, బయో గ్యాస్ వంటి ఇంధన వనరులపై ఆధారపడడం వల్ల భవిష్యత్తు తరాలకు మేలు చేసినవారం అవుతాం. కొన్ని లక్షల సంవత్సరాల క్రితం భూమి అంతర్భాగంలో చేరి, భూమి లోపల విపరీతమైన ఉష్ణం, పీడనం కారణంగా మృత జీవజాలం నుండి శిలాజ నూనెలు/బొగ్గు ఏర్పడినవి. శిలాజ నూనెలు లేదా శిలాజ ఘన పదార్థాలను (నేల బొగ్గు వంటివి) తిరిగి సులభంగా పునరుత్పత్తి కావించుటకు సాధ్యం కాదు. అలా తిరిగి శిలాజ ద్రవ్యాలు ఏర్పడాలంటే మళ్లీ కొన్ని లక్షల సంవత్సరాలు పడుతుంది. అంటే శిలాజ ఇంధనాలను వాడే కొలది వాడి నిల్వలు తగ్గుతాయి కాని పెరగవు. 19వ శతాబ్ది నుండి శిలాజ ఇంధన వాడకం ప్రపంచ వ్యాప్తంగా పెరిగి పోయింది. పరిశ్రమల్లో బాయిలర్లలో, థెర్మోపవరు ప్లాంటు బాయిలరులో బొగ్గు వాడకం ఎక్కువ. పెట్రోలు, డీజిల్లను ఇంధనంగా వాడు వాహనాలు విపరీతంగా పెరిగిపోయాయి. అందువలన శిలాజ ఇంధనాల నిల్వలు త్వరగా కరిగి, తరిగి పోతున్నాయి. ఇలాగే శిలాజ ఇంధనాల వాడకం కొనసాగితే కొన్ని వందల సంవత్సరాల తరువాత శిలాజనిల్వలు తరిగి పోతూ, బైకులు, కార్లు, బస్సులు, ట్రక్కులు, విమానాలు, ఓడలు ఏవి కదలవు. మళ్ళి మానవుడు ఎద్దుల బండ్లను, గుర్రపు బళ్ళను, సైకిళ్ళను వాడ వలసి వుంటుంది. కనుక కొంత మేరకు పెట్రోలియం ఇంధనాల వాడకం తగ్గించే నేపథ్యంలో ఈ జీవ ఇంధనాల వైపు ప్రపంచ దృష్టి మళ్ళింది. చెట్లగింజల నుండి తీసిన కొన్ని నూనెలు ఆహార యోగ్యం కాదు. ఉదాహరణకు వేప, కానుగ. జట్రోఫా (అడవి ఆముదం, నేపాళం) వంటి అనేక నూనెలు ఆహార యోగ్యం కాదు. ఈ నూనెలను అల్కహొలసిస్ అనబడు ఎస్టరిఫికేసన్ రసాయన చర్య ద్వారా బయోడీజిల్ గా పరివర్తించి,10% వరకు డీజిల్‌లో కలిపి డిజిల్‌ను ఇంధనంగా వాహనాల్లో వాడటం వలన డీజిల్ వాడకాన్ని చాలా వరకు తగ్గించవచ్చు. డీజిల్‌తో నడిచే వాహనాల్లోని అంతర్గత దహన యంత్రం యొక్క కార్బోరేటరులో తగు మార్పులు చేసిన నేరుగా బయోడిజిల్‌ను వాడవచ్చును. అలాగే డీజల్‌తో నడిచే రైలు ఇంజనులలో బయోడిజిల్‌ను వాడవటం వలన కూడా డీజల్ వాడకాన్ని గణనీయంగా తగ్గించ వచ్చు. పశువుల పేడ, మూత్రాలను ఉపయోగించి బయోగ్యాస్ ఉత్పత్తి కొన్ని దశాబ్దాలుగా ఉత్పత్తి చేస్తున్న విషయం తెలినదే. అలాగే ఏదైన జీవద్రవ్య ఘన ఇంధనాన్ని తక్కువ ఆక్సిజన్ అందేలా/లేదా ఆక్సిజన్ రహిత వాతావరణంలో 450ళీ%జ%వద్ద మండించడం వలన జీవ వాయు ఇంధనం ఏర్పడుతుంది. ఘనజీవ ద్రవ్య పదార్థాలను తాపవిచ్ఛేదన / ఉష్ణవిచ్ఛేదన కావించిన హైడ్రోజన్, కార్బన్ మొనాక్సైడ్, మిథేన్, ఈథేను, ఇథైలిన్ వాయువులు ఏర్పడుతాయి. ఈ వాయువులను కండెన్సరు/ద్రవీకరణకారి లోద్రవీకరించిన ద్రవ ఇంధనం/బయోడీజిల్ ఏర్పడుతుంది. భారత గత యూపీఏ కేంద్ర ప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతి వ్యయం తగ్గించడం, వాతావరణ కాలుష్య నివారణకు, విలువైన విదేశీ మారక ద్రవ్యం మదింపుకోసం జీవ ఇంధనాల ఉత్పత్తులపై ప్రధానంగా దృష్టి నిలిపింది. ఇంధన భద్రతే విదేశాంగ విధానాలను నిర్ణయాత్మకంగా ప్రభావితం చేస్తున్న ప్రస్తుత కాలంలో శిలాజ ఇంధనాల నిల్వలు రోజురోజుకూ అడుగంటి పోతున్న కారణంగా కాక, భూ ఉష్ణోగ్రత వ్యాకోచానికి దారి తీస్తున్న, బొగ్గు పులుసు వాయువుల విడుదలను అరికట్టడానికి, ప్రత్యామ్నాయ ఇంధన వనరులను అభివృద్ధి చేయడం అనివార్యంగా మన్మోహన్ సింగ్ ప్రభుత్వం భావించింది. శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా జీవ ఇంధనాలు (బయో ఫ్యూయెల్) అన్ని విధాలా లాభసాటిగా గుర్తించారు. శిలాజ ఇంధనం పెట్రోలు స్థానంలో, కర్బనం తక్కువగా ఉండే బయో డీజిల్ ప్రత్యామ్నాయ రవాణా ఇంధనంగా అభివృద్ధి చేసే దిశలో, ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో, బయో ఇంధన ఉత్పత్తులపై దృష్టి నిలిపింది. బయో డీజిల్ విపణి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని భావించి, నిర్ధారించి, చమురు ధరలు పెరిగిపోవడాన్ని దృష్టిలో ఉంచుకొని భారత దేశంలో బయో డీజిల్ అభివృద్ధికి పెద్ద ఎత్తున ప్రోత్సాహం అందించే దిశగా కృషి చేసింది. బయో డీజిల్ అనగా కానుగ (శాస్త్రీయ నామం: పెన్నేటి) గింజలు లేదా పెద్ద నేపాళం (జట్రోటా) గింజలనుండి తీసే నూనె. బయోడీజిల్ రెండు దశాబ్దాల క్రితమే గుర్తించినా, అది కార్యరూపం దాల్చడానికి చాలా సమయం పడుతున్నది. సస్టేనెబుల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆఫ్ రూరల్ ఏరియాస్ (సూత్ర) అనే సంస్థ బెంగళూరులో బయో డీజిల్ తయారీ, వినియోగంపై విస్తృత పరిశోధన జరిపింది. బంజరు భూములు అధికంగాగల భారతావనిలో జీవ ఇంధనాన్ని ఉత్పత్తి చేయడానికి పలు పెద్ద సంస్థలు ప్రయత్నించాయి. కానుగ సాగుకు ఎంతో సాంకేతిక పరిజ్ఞానం అక్కరలేదు. కానుగ చెట్లు నెలకు ఒకటి, రెండు తడులతో మామిడి చెట్లంత పెరుగుతాయి. గృహావరణాల్లో, రోడ్ల కిరువైపులా కానుగ నాటితే ఆహ్లాదకరమైన నీడతోపాటు, వేణ్ణీళ్ళకు చన్నీ ళ్ళ తోడు లాగా ఆదాయం పెరుగుతుంది. ఈ చెట్లు 5 సంవత్సరాలు కాపు ప్రారంభించి, 30 ఏళ్ళ వరకు పంట నిస్తాయి. కానుగ స్వయంగా చీడ పీడల నివారణి అయినందున దానిపై ఎటువంటి చీడ పీడలుండవు. నరేంద్ర మోడీ గత ప్రభుత్వం ఇటీవలి కాలంలో పునరుత్పాదక ఇంధన పథకాలకు విశేష కృషి చేసింది. స్వచ్ఛమైన శిలాజ ఇంధనాలను, పర్యావరణ హితమైన ఇంధనాలను తగిన పరిమాణంలో అందుబాటులో ఉంచుకోవడానికి, అవి అందు బాటు యోగ్యంగా ఉండేలా చూడటానికి ప్రాధాన్యం ఇచ్చింది. దేశంలో సులభతర వాణిజ్య నిర్వహణకు ఎంతో చేయూత అందిస్తున్నది. స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారులకు సదుపాయంగా ఉండేలా, అన్ని మంత్రిత్వ శాఖల్లో ప్రాజెక్ట్ అభివృద్ధి విభాగాలను విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విభాగాలను ఏర్పాటు చేసింది. ఇంధన పేదరికాన్ని అంతం చేసే దిశగా, స్వచ్ఛమైన శిలాజ ఇంధనాలను, పర్యావరణ హితమైన ఇంధనాలను తగిన పరిమాణంలో అందుబాటులో ఉంచుకోవడానికి మార్గ నిర్దేశం చేసింది. స్వచ్ఛందంగా శిలాజ ఇంధన వినియోగం, స్వదేశీ ఇంధనాలపై మరింత ఎక్కువగా ఆధారపడటం, విద్యుత్ సేవలను పెంచడం, తాజాగా ఆవిర్భవిస్తున్న హైడ్రోజన్ వంటి ఇంధనాలవైపు మరలడం, అన్ని ఇంధన వ్యవస్థల్లో డిజిటల్ సృజనాత్మక పరిజ్ఞానాన్ని ప్రోత్సహించడం తదితర అంశాలపై ప్రభుత్వ దృష్టి కేంద్రీకృతం చేసింది.

# నేడు పివి వర్ధంతి....

## భారత ప్రధానమంత్రి పదవిని అధిష్ఠించిన ఒకే ఒక్క తెలుగువాడు భారతరత్న మన పివి

భారత ప్రధానమంత్రి పదవిని అధిష్టించిన ఒకే ఒక్క తెలుగువాడు మన పీవీ. పీవీ గా ప్రసిద్ధుడైన ఆయన బహుభాషావేత్త, రచయిత. భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మకమైన సంస్కరణలకు బీజంవేసి, కుంటుతున్న వ్యవస్థను తిరిగి పట్టాలెక్కించిన ఘనత సొంతం చేసుకున్న వ్యక్తి. 1957లో మంథని నుండి శాసనసభ్యుడిగా రాజకీయజీవితం ఆరంభించిన పివి రాష్ట్రమంత్రిగా, ముఖ్యమంత్రిగానే కాకుండా కేంద్ర రాజకీయాలలో కూడా ప్రవేశించి ప్రధానమంత్రి పదవిని చేపట్టాడు. కాంగ్రెస్ నేతృత్వంలో తగిన సంఖ్యాబలం లేని మైనారిటీ ప్రభుత్వాన్ని పూర్తికాలం పాటు నడిపించడం అతని ఘనకార్యం. తెలంగాణ లోని వరంగల్ జిల్లా, నర్సంపేట మండలం లక్నేపల్లి గ్రామంలో 1921 జూన్ 28 న రుక్మాబాయి, సీతారామరావు దంపతులకు పీవీ జన్మించాడు. వరంగల్లు జిల్లాలోనే ప్రాథమిక విద్య మొదలుపెట్టాడు. తరువాత కరీంనగర్ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామానికి చెందిన పాములపర్తి రంగారావు, రుక్మిణమ్మలు ఆయనను దత్తత తీసుకోవడంతో అప్పటినుండి పాములపర్తి వేంకట నరసింహారావు అయ్యాడు. 1938 లోనే హైదరాబాదు రాష్ట్ర కాంగ్రెసు పార్టీలో చేరి నిజాము ప్రభుత్వ నిషేధాన్ని ధిక్కరిస్తూ వందేమాతరం గేయాన్ని పాడాడు. దీంతో తాను చదువుకుంటున్న ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి అతనును బహిష్కరించారు. దాంతో ఓ మిత్రుడి సాయంతో నాగ్ పూర్ విశ్వవిద్యాలయంలో చేరి నాగ్ పూర్ లో ఆ మిత్రుడి ఇంట్లోనే ఉంటూ 1940 నుండి 1944 వరకు ఎల్లెల్బీ చదివాడు. స్వామి రామానంద తీర్థ, బూర్గుల రామకృష్ణారావు ల అనుయాయిగా స్వాతంత్ర్యోద్యమంలోను, హైదరాబాదు విముక్తి పోరాటంలోను పాల్గొన్నాడు. బూర్గుల శిష్యుడిగా కాంగ్రెసు పార్టీలో చేరి అప్పటి యువ కాంగ్రెసు నాయకులు మర్రి చెన్నారెడ్డి, శంకరరావు చవాన్, వీరేంద్ర పాటిల్ లతో కలిసి పనిచేసాడు. 1951లో అఖిల భారత కాంగ్రెసు కమిటీలో సభ్యుడిగా స్థానం పొందాడు. 1957 లో



మంథని నియోజక వర్గం నుండి శాసనసభకు ఎన్నికవడం ద్వారా పీవీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రస్థాయి పదవీ రాజకీయాల్లోకి అడుగుపెట్టాడు. ఇదే నియోజకవర్గం నుండి వరుసగా నాలుగు సార్లు శాసన సభ్యునిగా ఎన్నికయ్యాడు. 1962 లో మొదటిసారి మంత్రి అయ్యాడు. 1962 నుండి 1964 వరకు న్యాయ, సమాచార శాఖ మంత్రి గాను, 1964 నుండి 67 వరకు న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి, 1967 లో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, 1968-71 కాలంలో న్యాయ, సమాచార శాఖ మంత్రి పదవులు నిర్వహించాడు. 1969 నాటి ప్రత్యేక తెలంగాణా ఉద్యమం అప్పుడే చల్లారింది. ముఖ్యమంత్రిని మార్చడమనేది కాంగ్రెసు పార్టీ ముందున్న తక్షణ సమస్య. తెలంగాణా ప్రజల, ఉద్యమనేతల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని, తెలంగాణా ప్రాంత నేతను ముఖ్యమంత్రిగా ఎంపిక చెయ్యడమనేది అనివార్యమయింది. తెలంగాణా ప్రాంతం నుండి ముఖ్యమంత్రి పదవి ఆశించే వారు తక్కువేమీ లేరు. వివాదాల జోలికి పోని ఆయన వ్యక్తిత్వం, పార్టీలోని ఏ గ్రూపుకూ చెందని ఆయన రాజకీయ నేపథ్యం ఆయనకు 1971 సెప్టెంబర్ 30 న ముఖ్యమంత్రి పదవిని సాధించిపెట్టాయి. ప్రధానమంత్రిగా పీవీ కి ప్రధానమంత్రి పదవి అనుకోకుండా వరించింది. 1991 సార్వత్రిక ఎన్నికలలో పోటీ చెయ్యకుండా, దాదాపుగా రాజకీయ సన్యాసం తీసుకున్నాడు. ఆ సమయంలో రాజీవ్ గాంధీ హత్య కారణంగా కాంగ్రెసు పార్టీకి నాయకుడు లేకుండా పోయాడు. ఆ సమయంలో తనకంటూ ప్రత్యేక గ్రూపు లేని పీవీ అందరికీ ఆమోదయోగ్యుడుగా కనపడ్డాడు. దాదాపుగా వానప్రస్థం నుండి తిరిగివచ్చి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించాడు. ఆంధ్ర ప్రదేశ్ లోని నంద్యాల లోక్‌సభ నియోజకవర్గం నుండి గంగుల ప్రతాపరెడ్డిచే రాజీనామా చేయించి, అక్కడి ఉప ఎన్నికలో గెలిచి, పీవీ లోక్‌సభలో అడుగుపెట్టాడు. సాటి తెలుగువాడు ప్రధాని అవుతున్నాడని నంద్యాల పార్లమెంట్ సీటుకు జరిగిన ఉప ఎన్నికలలో ఎన్.టి.రామారావు ఆయనపై తెలుగు దేశం అభ్యర్థిని పోటీలో పెట్టలేదు. అయితే ప్రభుత్వానికి, కాంగ్రెసు పార్టీకి అది చాలా క్లిష్టసమయం. ప్రభుత్వానికి సంపూర్ణ మెజారిటీ లేని పరిస్థితి. సహజ సిద్ధంగా ఉన్న తెలివితేటలు, కేంద్రంలో వివిధ మంత్రిత్వ శాఖల్లో ఆయనకు ఉన్న అపార అనుభవం ఆయనకు ఈ క్లిష్టసమయంలో తోడ్పడ్డాయి. ఐదు సంవత్సరాల పరిపాలనా కాలాన్ని పూర్తి చేసుకున్న ప్రధానమంత్రుల్లో నెహ్రూ, గాంధీ కుటుంబంబాల బయటి మొదటి వ్యక్తి, పీవీయే. మైనారిటీ ప్రభుత్వానికి నేతృత్వం వహిస్తూ కూడా, ఇది సాధించడం ఆయన రాజనీతికి, చాకచక్యానికి నిదర్శనం. అందుకే ఆయన్ని అపర చాణక్యుడు అని అన్నారు. తన ఆత్మకథ రెండో భాగం వ్రాసే ఉద్దేశం ఆయనకు ఉండేది. ఆ కార్యం నెరవేరకుండానే, 2004, డిసెంబర్ 23 న పి.వి.నరసింహారావు కన్నుమూసాడు. ఆయనకు ముగ్గురు కొడుకులు, ఐదుగురు కుమార్తెలు ఉన్నారు. దేశానికి పివీ చేసిన సేవలకు గాను భారత ప్రభుత్వం భారతరత్న ప్రకటించి గౌరవించింది.

# రైటర్స్ కథపై ఆసక్తికర చర్చ

## మోడీ తర్వాత ప్రధానిగా చంద్రబాబు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 22:**భారత రాజకీయాల్లో మోడీ తర్వాత ఎవరు? అనే ప్రశ్న ఎప్పుడూ ఆసక్తికరమే. అయితే, ప్రముఖ అంతర్జాతీయ వార్తా సంస్థ రాయిటర్స్ ఇటీవల ప్రచురించిన కథనం ఈ చర్చను మరో మలుపు తిప్పింది. 2029 నాటికి ప్రధాని మోడీ వయస్సు 79 ఏళ్లకు చేరుతుందని, ఆ సమయంలో ఆయన క్రియాశీల రాజకీయాల నుండి తప్పుకుంటే వారసులెవరు అనే కోణంలో రాయిటర్స్ ఒక ఆసక్తికర విశ్లేషణను బయటపెట్టింది.రాయిటర్స్ అంచనా ప్రకారం, బిజెపిలో మోడీ తర్వాత అత్యంత శక్తివంతమైన నేతగా ఉన్న అమిత్ షా మొదటి వరుసలో ఉన్నారు. పార్టీ యంత్రాంగంపై ఆయనకున్న పట్టు, వ్యూహకర్తగా ఆయనకున్న గుర్తింపు దీనికి ప్రధాన కారణాలు. ఇక మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక నేతగా ఉన్న దేవేంద్ర ఫడ్నవీస్ పేరును కూడా రాయిటర్స్ పరిగణనలోకి తీసుకోవడం గమనార్హం. అయితే, క్షేత్రస్థాయిలో అత్యంత ప్రజాదరణ పొందిన, హిందుత్వ బ్రాండ్ అంబాసిడర్ గా పేరుగాంచిన యోగి ఆదిత్యనాథ్ పేరును రాయిటర్స్ విస్మరించడం రాజకీయ విశ్లేషకులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఉత్తరప్రదేశ్ వంటి పెద్ద రాష్ట్రంలో వరుస విజయాలు సాధిస్తూ, మోడీ తర్వాత అంతటి ఫాలోయింగ్ ఉన్న నేతను కాదని ఫడ్నవీస్ పేరును తెరపైకి తేవడం వెనుక రాయిటర్స్ లాజిక్ ఏంటన్నది ప్రశ్నార్థకంగా మారింది.. ప్రధాని రేసులో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ పేర్లను ప్రస్తావించడం. ఒకవేళ 2029లో బిజెపికి స్పష్టమైన మెజారిటీ రాకుండా,



ఎన్డీయే కూటమిలోని ప్రాంతీయ పార్టీలు బలంగా ఉంటే, అప్పుడు దక్షిణాది నేతగా చంద్రబాబుకు అవకాశం దక్కవచ్చని రాయిటర్స్ అభిప్రాయపడింది. కానీ ఇక్కడ కొన్ని ప్రాథమిక వాస్తవాలను రాయిటర్స్ విస్మరించినట్లు కనిపిస్తోంది. 2029 నాటికి మోడీకి 79 ఏళ్లు వస్తాయని ఆయనను పక్కన పెడితే, చంద్రబాబు కూడా అదే వయస్సులో ఉంటారు. వాస్తవానికి మోడీ కంటే చంద్రబాబు 6 నెలలు పెద్ద. వయస్సు రీత్యా మోడీ తప్పుకుంటే, అంతకంటే పెద్దవారైన చంద్రబాబును బిజెపి అగ్రనాయకత్వం ఎలా అంగీకరిస్తుంది?. జాతీయ రాజకీయాల్లో బిజెపి నేడు అత్యంత శక్తివంతంగా ఉంది. గడ్కరీ, రాజ్ నాథ్ సింగ్ వంటి హేమాహేమిలను కాదని, ఒక ప్రాంతీయ పార్టీ నేతకు ప్రధాని పీఠాన్ని అప్పగించే పరిస్థితి ప్రస్తుతం కనిపించడం లేదు.చంద్రబాబు కానీ, లోకేశ్ కానీ ఏనాడూ తమకు ప్రధాని కావాలనే ఆకాంక్ష ఉన్నట్లు ఎక్కడా వ్యక్తం చేయలేదు. "నా దృష్టి అంతా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పైనే" అని చంద్రబాబు పలుమార్లు స్పష్టం చేశారు. లోకేశ్ కూడా రాష్ట్ర రాజకీయాల్లోనే తన ముద్ర వేసేందుకు ప్రయత్నిస్తున్నారు. రాజకీయ వర్గాల్లో సాగుతున్న ప్రచారం ప్రకారం.. 2029లో కేంద్రంలో ఎన్డీయే అధికారంలోకి వస్తే, చంద్రబాబుకు జాతీయ స్థాయిలో గౌరవప్రదమైన రాష్ట్రపతి లేదా గవర్నర్ వంటి పదవులు దక్కవచ్చని, ఆ సమయంలో రాష్ట్ర బాధ్యతలను లోకేశ్ కు అప్పగించే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. 'ప్రధాని పదవి' అనేది మాత్రం అతిశయోక్తిగానే తోస్తోంది.అంతర్జాతీయ మీడియా సంస్థలు ఒక్కోసారి క్షేత్రస్థాయి సమీకరణాలను వదిలేసి, కేవలం గణాంకాలు లేదా పాత రాజకీయ ముద్రల ఆధారంగా విశ్లేషణలు చేస్తుంటాయి. రాయిటర్స్ కథనం కూడా ఆ కోవలోకే వస్తుంది. దక్షిణాదిలో టీడీపీకున్న పట్టును గుర్తించిన రాయిటర్స్, దేశ ప్రధాని పదవి విషయంలో మాత్రం భారతీయ రాజకీయాల్లోని 'వయస్సు పరిమితులు', 'బిజెపి అంతర్గత పట్టు' వంటి కీలక అంశాలను సరిగ్గా అంచనా వేయలేకపోయిందనిపిస్తోంది. ఏది ఏమైనా, 2029కి ఇంకా చాలా సమయం ఉంది. పైగా తాను తప్పుకుంటానని మోడీ ఇంతవరకూ ప్రకటించలేదు. పార్టీ కూడా ఆయన్ను తప్పించే ఆలోచనలో లేదు. అయినా అప్పటి రాజకీయ పరిస్థితులు, బిజెపి బలాబలాలను బట్టి ఈ సమీకరణాలు ఎటువైపు అయినా మారవచ్చు.

# మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి

## సిపిఐ,సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో ఎంపీడీవోకు వినతి పత్రం అందజేత

**తుగ్గలి:**మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని సిపిఐ మండల కార్యదర్శి సుల్తాన్, సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు లు తుగ్గలి ఎంపీడీవోకు సోమవారం రోజున వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2005లో మహాత్మా గాంధీ పేరుతో వచ్చిన గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి ఆ స్థానంలో కోట్ల మందికి హామీ లేకుండా గ్యారెంటీ అనే అంశాన్ని కాలరాశి,జాతిపిత మహాత్మా గాంధీ పేరు స్థానంలో జీ రాం జీ పేరుతో తెచ్చిన నూతన చట్టం వల్ల 20 కోట్ల మంది గ్రామీణ పేదలకు తీవ్రమైన నష్టం జరుగుతుందని,2005 ఉపాధి హామీ చట్టం అమలు జరిగిన చోట గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలనతో పాటు, సామాజిక న్యాయం,ఆర్థిక స్వాతంత్రం తోపాటు భూస్వామ్య వర్గాలతో బేరమాడే శక్తి పేదలకు కల్పించిందని వారు తెలియజేశారు.వలసలు నివారించడంలో చట్టం పేదలకు ఎంతో దోహదపడిందని,లక్షలాది ఎకరాల పేదల భూమి అభివృద్ధి జరిగిందని, కరోనా సమయములో దేశమంతా చిన్న భిన్నమైన గ్రామీణ ఉపాధి హామీ చట్టం కోట్లాది మందికి ఉపాధి చూపించి అన్నం పెట్టిందని వారు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ నందు వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించి ఇంతటి ప్రాధాన్యత కలిగిన చట్టాన్ని మరింత బలోపేతం చేయాల్సింది పోయి ఆ చట్టంలోని



కీలకమైనటువంటి అంశాలు గ్యారెంటీ మరియు 90:10ను రద్దుచేసి రాష్ట్రాలకు భారం పడేలా 40% నిధులు ఖర్చు పెట్టాలని మరియు 73,74 పంచాయతీరాజ్ చట్టానికి విరుద్ధంగా స్థానిక సంస్థలకు అధికారాలు లేకుండా పని హక్కును కాలరాస్తూ జీ రాం జీ చట్టం చేయడం కోట్లాదిమంది పేదలకు తీవ్రమైన నష్టం జరుగుతుందని వారు తెలియజేశారు.కాబట్టి 2005 మహాత్మా గాంధీ పేరు మీద ఉన్న చట్టాన్ని యధా విధంగా అమలు చేసి ఆ చట్టాన్ని మరింత బలం చేస్తూ కుటుంబానికి రెండువందల రోజులు పని దినాలను కేంద్ర బడ్జెట్లో రెండున్నర లక్షల కోట్లు కేటాయించాలని,నూతనంగా తెచ్చిన జి రాం జీ చట్టాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి నిరుపేద ప్రజల ఆవేదనను గుర్తించాలని వారు తుగ్గలి విశ్వ మోహన్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బెన్నీ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో పంచాయతీ సెగ..

- మొదటి పేజీ తరువాయి

వ్యక్తం చేయడం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఢిల్లీ నుంచి పార్టీ హైకమాండ్.. రాష్ట్ర వ్యవహారాల ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ లతో అత్యవసర టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించింది. ఈ చర్చల్లో ప్రధానంగా 16 మంది ఎమ్మెల్యేల పనితీరుపై చర్చ జరిగినట్లు సమాచారం. అధికారంలో ఉండి కూడా సగం స్థానాలకే పరిమితం కావడం చెంపపెట్టు వంటిదని అధిష్టానం అభిప్రాయపడింది. కనీసం 80 శాతం స్థానాలను గెలుచుకుంటేనే అది అసలైన అధికార బలమని హైకమాండ్ స్పష్టం చేసింది.చాలా చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులకు వ్యతిరేకంగా పార్టీ నేతలే రెబెల్స్‌గా బరిలోకి దిగారు. వీరిని బుజ్జగించడంలో లేదా దారికి తెచ్చుకోవడంలో ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్ ఛార్జ్ లు విఫలమయ్యారని పార్టీ గుర్తించింది. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచామన్న ధీమాతో క్షేత్రస్థాయిలో ప్రచారాన్ని, ఓటర్ల నాడిని పట్టించుకోకపోవడం కొందరు ఎమ్మెల్యేలకు శాపంగా మారింది. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు ఉన్న ప్రాంతాల్లోనే సర్పంచ్ అభ్యర్థులు ఓడిపోవడం వారి ప్రాబల్యానికి గండికొట్టింది. గ్రూపు



రాజకీయాలు పార్టీ మూలాలనే దెబ్బతీశాయని విశ్లేషణలు వస్తున్నాయి.ఓటమి పాలైన లేదా తక్కువ మెజారిటీ వచ్చిన నియోజకవర్గాల ప్రతినిధుల నుంచి సీఎం రేవంత్ రెడ్డి, మహేశ్ కుమార్ గౌడ్ వివరణ కోరారు. “పార్టీ గీత దాటకుండా పని చేయాలి.. సమన్వయం లేకపోతే భవిష్యత్తులో కఠిన నిర్ణయాలు ఉంటాయి” అని గట్టి హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా సర్పంచ్ ఎన్నికల్లో ఓటమి అంటే క్షేత్రస్థాయిలో పునాదులు కదలడమేనని, ఇది రాబోయే మున్సిపల్ లేదా స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభావం చూపుతుందని హైకమాండ్ ఆందోళన వ్యక్తం చేస్తోంది.అధికార పార్టీకి సాధారణంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో తిరుగులేని ఆధిక్యం ఉంటుంది. కానీ, ఈసారి 50 శాతం మార్కు దగ్గరే ఆగిపోవడం ప్రతిపక్షాలకు ఆయుధంగా మారింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి వెళ్లడంలో లోపం ఉందా? అనే కోణంలో పార్టీ సమీక్షించుకోవాల్సి ఉంది. పీసీసీ చీఫ్ మారిన తర్వాత జరిగిన మొదటి కీలక ఎన్నిక కావడంతో, కేడర్‌ను ఏకతాటిపైకి తేవడంలో ఇంకా కసరత్తు అవసరమనిపిస్తోంది.మొత్తానికి, పంచాయతీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ శ్రేణులకు ఒక మేల్కొలుపు లాంటివి. హైకమాండ్ సీరియస్ అవ్వడం ద్వారా ఎమ్మెల్యేలపై పని ఒత్తిడి పెరిగింది. రానున్న రోజుల్లో ఈ 16 మంది ఎమ్మెల్యేలు తమ పనితీరును మెరుగుపరుచుకోకపోతే, పార్టీలో క్రమశిక్షణ చర్యలు తప్పవనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. 80 శాతం గెలుపు లక్ష్యాన్ని చేరుకోలేకపోవడం ద్వారా పార్టీ ఆశించిన క్లీన్ స్వీప్ కల నెరవేరలేదని చెప్పవచ్చు.

# సెంటిమెంట్ రాజకీయాలనే నమ్ముకున్న కేసీఆర్

- మొదటి పేజీ తరువాయి

సెంటిమెంట్ రగిలించి అధికారాన్ని దక్కించుకుంది. 2023లో ఈ పాచిక పారలేదు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో స్వయంగా కేసీఆర్ వచ్చి ప్రచారం చేసినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. ఆ పార్టీ చరిత్రలో తొలిసారిగా 0 ఎంపీ సీట్లను దక్కించుకుంది. ఇటీవల జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో.. అంతకుముందు జరిగిన కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కూడా గులాబీ పార్టీ దారుణమైన ఫలితాలను చవిచూసింది. పంచాయతీ ఎన్నికల్లో కూడా గులాబీ పార్టీ అనుకున్న స్థాయిలో స్థానాలు రాలేదు.మరికొద్ది రోజుల్లో జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తున్న నేపథ్యంలో గులాబీ దళపతి రంగంలోకి వచ్చారు. భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు..”ఒకప్పుడు యూరియా ఇంటికి, చేరు వద్దకు వచ్చేది. ఇప్పుడు కుటుంబమంతా లైన్లో నిలబడే పరిస్థితి ఏర్పడింది. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పథకాన్ని ప్రకటించకపోగా ఉన్న వాటిని ఆపేసింది. రాష్ట్రంలో ప్రజల ఆస్తుల విలువ పూర్తిగా తగ్గిపోయింది. రైతులను ఆదుకోవడానికి.. వారి పొలాలకు నీరును అందించడానికి నిర్మించిన చెక్ డ్యాములు కూడా పేల్చేస్తున్నారు. పంచాయతీ ఎన్నికల్లో గులాబీ పార్టీ మెరుగైన ఫలితాలు సాధించింది. ప్రభుత్వంపై వ్యతిరేకత స్పష్టంగా కనిపించింది. గర్వంగా ఎగిరే కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు ప్రజలు బుద్ధి చెప్పారు. మేము అధికారంలో ఉన్నప్పుడు అహంకారం ప్రదర్శించలేదు. పార్టీ గుర్తులతో జరిగే ఎన్నికలయితే గులాబీ పార్టీ సత్తా తెలిసేది. నన్ను తిట్టడం, చావాలని శాపాలు పెట్టడమే ఈ ప్రభుత్వ విధానమని” కెసిఆర్ పేర్కొన్నారు.చాలా రోజుల తర్వాత పార్టీ రాష్ట్ర కార్యాలయంలోకి వచ్చిన కేసీఆర్.. చాలా విషయాలు మాట్లాడతారని అందరూ అనుకున్నారు.. కానీ ఆయన సెంటిమెంట్ రాజకీయాలని మళ్ళీ నమ్ముకున్నారు. అయితే ఇప్పటికే రెండు రాష్ట్రాల్లో వాతావరణం ఒకప్పటి మాదిరిగా లేదు.. అక్కడివాళ్ళు ఇక్కడ.. ఇక్కడి వాళ్ళు అక్కడ రకరకాల వ్యాపారాలు చేస్తున్నారు. ప్రజలు కూడా స్నేహభావంతోనే ఉన్నారు. 2023



లో ఎన్నికలు జరిగే ఒకరోజు ముందు నాగార్జునసాగర్ డ్యాం మీద ఏపీ పోలీసులు ఎంతటి హంగామా చేశారో అందరికీ తెలుసు. అప్పుడే తెలంగాణ ప్రజలు తమ మనోగతాన్ని ఓటు రూపంలో వెల్లడించారు. అలాంటప్పుడు ఇప్పుడు కేసీఆర్ ఏపీ ఏర్పాటు తెలంగాణ శాతం అనే మాటలను ప్రజలు ఎంతవరకు నమ్ముతారనేది వేచి చూడాల్సి ఉంది.

# అక్రమంగా కూల్చివేసిన కాంగ్రెస్ గుండాలపై చర్యలు తీసుకోవాలి..

**అభివృద్ధి పేరుతో రౌడీయిజం...**

**రామగుండంలో చేతకాని పాలనపై మండిపాటు..**

**కూల్చివేతల దౌర్జన్యానికి వ్యతిరేకంగా ప్రజలు చైతన్యవంతులు కావాలి...**

**బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి డిమాండ్...**

**గోదావరిఖని :** రామగుండం పట్టణంలో అభివృద్ధి పేరుతో జరుగుతున్న అక్రమ కూల్చివేతలు ప్రజల జీవితాలను అస్తవ్యస్తం చేస్తున్నాయని, ఈ దౌర్జన్య పాలనకు తక్షణమే అడ్డుకట్ట వేయాలని రామగుండం బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి డిమాండ్ చేశారు. అక్రమంగా కూల్చివేతలకు పాల్పడిన కాంగ్రెస్ గుండాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని, బాధితులను బెదిరింపులకు గురి చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు.రామగుండంలో కూల్చివేతల సందర్భంగా బాధితులను భయపెట్టి, ఫోన్ ద్వారా బెదిరింపులకు పాల్పడిన ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని సంధ్యారాణి పేర్కొన్నారు. అసలు ఎవరి ఆదేశాలతో బాధితులకు ఫోన్‌లో మాట్లాడించారో, ఆ ఫోన్‌లో మాట్లాడిన అజ్ఞాత వ్యక్తి ఎవరో, కూల్చివేయమని చెప్పిన నాయకుడికి ఎవరు అధికారం ఇచ్చారో కాంగ్రెస్ నాయకులు దమ్ముంటే బహిరంగంగా వెల్లడించాలని ఆమె సవాల్ విసిరారు. అధికార దుర్వినియోగంతో ప్రజల ఆస్తులను నాశనం చేస్తూ, ప్రశ్నించే గొంతులను అణిచివేసే ప్రయత్నాలు సాగుతున్నాయని ఆమె ఆరోపించారు. రామగుండంలో చేతకాని పాలన కొనసాగుతోందని, కూల్చివేతల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ రౌడీయిజానికి పాల్పడుతున్నారని సంధ్యారాణి మండిపడ్డారు.నిబంధనలు, చట్టాలు పక్కనపెట్టి రాజకీయ అహంకారంతో కూల్చివేతలు చేపట్టడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆమె వ్యాఖ్యానించారు. బాధితులకు ముందస్తు నోటీసులు,ప్రత్యామ్నాయాలు లేకుండా కూల్చివేతలు చేయడం అమానుషమని అన్నారు. అక్రమంగా కూల్చివేతలకు గురైన సిరిశెట్టి మల్లేష్ కుటుంబానికి న్యాయం జరగాలని సంధ్యారాణి డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి బీజేపీ పార్టీ తరఫున పూర్తిస్థాయి అండగా నిలుస్తామని, న్యాయం జరగకపోతే ఆందోళన కార్యక్రమాలకు కూడా సిద్ధమవుతామని ఆమె హెచ్చరించారు. ప్రజల హక్కుల కోసం బిజెపి పార్టీ తరఫున పోరాటం కొనసాగుతుందని



స్పష్టం చేశారు. రామగుండంలో జరుగుతున్న కూల్చివేతల పరిణామాలను ప్రజలు గమనించాలని, దౌర్జన్య పాలనకు వ్యతిరేకంగా చైతన్యవంతం కావాలని సంధ్యారాణి పిలుపునిచ్చారు. అక్రమ విధానాలను అడ్డుకుని చట్టబద్ధ పాలనను నిలబెట్టేందుకు ప్రజలు ఒక్కటై నిలవాలని ఆమె కోరారు. ప్రజల ఆస్తులు, జీవనాధారాలను కాపాడే వరకూ బీజేపీ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

# వెన్నుపోటుకు మారు పేరు సీఎం రేవంత్..

**హైదరాబాద్, డిసెంబర్ 22:** సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు హాట్ కామెంట్స్ చేశారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి... రేపు ఏ పార్టీలో ఉంటాడో తెలియదని అన్నారు. రేవంత్ రెడ్డికి నీతి జాతి ఏమైనా ఉందా అని నిలదీశారు. కేసీఆర్ స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ స్ట్రీట్ రౌడీ మాదిరి మాట్లాడారని విమర్శించారు. త్యాగాల చరిత్ర తమది అని.. వెన్నుపోటుకు మారు పేరు రేవంత్ రెడ్డి అని కామెంట్స్ చేశారు. సంకుచిత, మరగుజ్జు మనస్తత్వంతో ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌ను తెలంగాణ ద్రోహిగా కేసీఆర్ ప్రజల ముందు నిలబెట్టారని అన్నారు. కేసీఆర్ ప్రజల పక్షాన ప్రశ్నిస్తే.. సీఎం, నీళ్ళ మంత్రికి ఎందుకంత నొప్పి అని నిలదీశారు. ఎవరి ఒత్తిడితో నీటి వాటాను తగ్గించుకున్నారని ప్రశ్నించారు. 45 టీఎంసీలకు.. మంత్రి ఉత్తమ్ స్వయంగా తన దస్తూరితో కేంద్రానికి లేఖ రాశారని చెప్పారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఉత్తర కుమారుడిలా మిగిలిపోయారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అనుభవమంతా దోపిడికి, లూటీకి పనికొస్తుందంటూ వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యేను కొంటూ



రూ.50 లక్షలతో పట్టపగలు దొరికిన దొంగ రేవంత్ రెడ్డి అని అన్నారు. రూ.50 కోట్లకు రేవంత్ పీసీసీ పదవి కొనుకున్నాడని కోమటిరెడ్డి వెంకటరెడ్డే చెప్పారని గుర్తుచేశారు. రేవంత్‌కు ఒక స్టాండ్, సిద్ధాంతం, పద్ధతి లేదన్నారు. ధాన్యం, డాక్టర్ల ఉత్పత్తిలో తెలంగాణను నంబర్ వన్ చేసిందే కేసీఆర్ అని అన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఇప్పుడైనా ప్రిపేర్ అయ్యి ప్రెస్‌మీట్స్ నిర్వహించాలని ఎద్దేవా చేశారు. నీళ్ళ మంత్రి ఉత్తమ్‌కు సగం సగం నాలెడ్జ్ మాత్రమే ఉందంటూ మాజీ మంత్రి హరీష్ రావు కామెంట్స్ చేశారు.

# గ్రేటర్ పై రేవంత్ గురి..

- మొదటి పేజీ తరువాయి



ఏర్పాటు కూడా తుది దశకు చేరుకుంది. డివిజన్ల ఏర్పాటు పూర్తవగానే..రిజర్వేషన్ ప్రక్రియను పూర్తిచేసి..ఎన్నికలకు వెళ్లాలనేది రేవంత్ రెడ్డి వ్యూహం అంటున్నారు.ఇంతలోపు గ్రేటర్ అభివృద్ధి ఫోకస్ చేస్తూ?. ఎన్నికలకు వెళ్లాలన్నది రేవంత్ ఆలోచనగా కనిపిస్తోంది. ఇటీవల నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ సక్సెస్ కావడం..సమ్మిట్ లో వచ్చిన 5 లక్షల కోట్ల పెట్టుబడులను ఎక్స్‌పోజ్ చేసుకోవాలని సర్కార్ లక్ష్యంగా పెట్టుకుందట. మెట్రో విస్తరణ, ముఖ్యంగా పాతబస్తీకి మెట్రో..ఫ్యూచర్ సిటీ, మూసీ రివర్ డెవలప్ మెంట్ కారిడార్..ఇలాంటి అంశాలపై రేవంత్ రెడ్డి సీరియస్‌గా ఉన్నారు. దీంతో నగరవాసుల్లో కాంగ్రెస్‌పై పాజిటివిటి పెరిగిందని భావిస్తున్నారట కాంగ్రెస్ లీడర్లు. దీంతో పాటు వచ్చే నెలలో దావోస్ పర్యటనతో సీఎం రేవంత్ పెట్టుబడులు తీసుకొస్తారని అంచనా వేస్తున్నారు.ఇక ఫిబ్రవరిలో జీహెచ్ఎంసీ పాలక మండలి పదవి కాలం ముగుస్తుండటంతో..జనవరి నెలాఖరులో గ్రేటర్ నగారా మోగించాలని రేవంత్ ప్రణాళిక సిద్ధం చేసినట్లు టాక్. ఇక అభివృద్ధి, పెట్టుబడులు, సంక్షేమం ఇవన్నీ ఒక ఎత్తు అయితే..ఎంఐఎం పార్టీతో దోస్తీ మరింత కలిసి వస్తుందని భావిస్తోందట అధికార పార్టీ. కాంగ్రెస్ పోటీ చేసే స్థానాల్లో ముస్లిం ఓట్లు తమకు కన్వర్ట్ కావడంతో పాటు..ఎంఐఎంతో కలిసి గ్రేటర్ పీఠాన్ని సొంతం చేసుకోవచ్చనేది రేవంత్ ఈక్వేషన్ అంటున్నారు.ఒకవైపు పంచాయతీ ఎన్నికల్లో గెలుపు, జూబ్లిహిల్స్‌లో విక్టరీ, గ్లోబల్ సమ్మిట్ సక్సెస్‌తో?.. ఇదే సరైన సమయంగా భావిస్తున్న రేవంత్ రెడ్డి?. గ్రేటర్‌తో పాటు..మరికొన్ని కార్పొరేషన్, మున్సిపాలిటలను కైవసం చేసుకోవాలని ఎత్తు

# టీబీజేపీకి ఏమైంది...

- మొదటి పేజీ తరువాయి



భారీగా పంచాయతీలు గెలవడం నాయకుల స్వేచ్ఛాయుత నిర్ణయాలకు ఉదాహరణ. అయినప్పటికీ, అంతర్గత విరోధాలు పెరగడంతో పార్టీకి కష్టాలు తెచ్చాయి. ప్రధాని మోదీ ఇటీవల హెచ్చరించినా, నాయకుల పద్ధతి మారలేదు.లోక్‌సభ ఎన్నికల్లో 8 స్థానాలు ఇచ్చి మద్దతు పొందినా, కంటోన్‌మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో త్వరిత నిర్ణయాలు తీసుకోలేక భారీ నష్టం అయింది. సర్పంచ్ ఎన్నికల్లో మంచి ఫలితాలు వచ్చినా, అధిష్టానం నాయకులకు స్వతంత్రత ఇవ్వడంలో విఫలమవుతోంది. ఇలా కొనసాగితే చారిత్రక తప్పు జరుగుతుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.పార్టీలో అందరూ పనిచేసే నాయకులు ఉన్నప్పటికీ, అంతర్గత కలహాలు, జాప్య నిర్ణయాలు భవిష్యత్‌ను ప్రమాదంలోకి నెట్టుతున్నాయి. ఇప్పటికైనా ఐక్యత పెంచి, నాయకుల స్వేచ్ఛను ప్రోత్సహించాలి. లేకపోతే తెలంగాణలో బీజేపీ అవకాశాలు దూరమవుతాయి.

# టీ రేషన్ యాప్...




- మొదటి పేజీ తరువాయి

అని తిరిగి చూడవచ్చు. మీ రేషన్ డీలర్ సంప్రదింపు నంబర్, షాప్ అడ్రస్, లొకేషన్ మ్యాప్‌తో కలిపి చూడొచ్చు. నెలవారీ రేషన్ కోటా, ఇప్పటివరకు ఎంత సరుక్కు (బియ్యం, చనా దాలు మొదలైనవి) పొందారో, మిగిలిన మొత్తం అంతా క్లియర్‌గా కనిపిస్తాయి. మునుపటి నెలల డ్రా వివరాలు, కొత్త అప్‌డేట్‌ల గుర్తింపు నోటిఫికేషన్లు. ఈ ఫీచర్లు ఈ కేవైసీ ప్రక్రియలతో ముడిపడి ఉంటాయి, కాబట్టి డేటా కచ్చితంగా ఉంటుంది.యాప్‌ను ఉపయోగించడం చాలా సులభం. గూగుల్ ప్లే స్టోర్‌లో ‘టీ?రేషన్’ టైప్ చేసి శోధించండి. అధికారిక యాప్‌ను ఫ్రీగా ఇన్‌స్టాల్ చేయండి. మొదటిసారి ఓపెన్ చేసినప్పుడు మీ రేషన్ కార్డు నంబర్ లేదా రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌తో లాగిన్ చేయండి. మొబైల్‌కు వచ్చే ఓటీపీ ఎంటర్ చేసి వెరిఫై చేయండి. లాగిన్ అయిన తర్వాత మెయిన్ స్క్రీన్‌లో అన్ని వివరాలు కనిపిస్తాయి. మెనూల ద్వారా స్పెసిఫిక్ సెక్షన్లకు వెళ్లవచ్చు. అండ్రాయిడ్, ఐఓఎ రెండింటిలోనూ త్వరలో అందుబాటులో ఉంటుందని అధికారులు తెలిపారు. ఇంటర్నెట్ లేకపోతే ఆఫ్‌లైన్ మోడ్‌లో కూడా కొన్ని ఫీచర్లు పనిచేస్తాయి.ఈ యాప్ రేషన్ వ్యవస్థలో పారదర్శకతను బలోపేతం చేస్తుంది. లబ్ధిదారులు తమ కోటాను పూర్తిగా పొందుతున్నారా అని తనిఖీ చేసుకోవచ్చు, డీలర్లపై దెబ్బ తీస్తుంది. ప్రభుత్వం లక్ష్యం పీడీఎస్(పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్)ను డిజిటల్‌గా మార్చడం. ఇది మహిళలు, రోజువారీ కూలీలు, గ్రామీణ ప్రజలకు మరింత సహాయకరం. ఏదైనా సమస్యలు ఉంటే యాప్‌లోనే ఫిర్యాదు చేయవచ్చు.తెలంగాణ ప్రభుత్వం డిజిటల్ గవర్నెన్స్‌లో ముందంజలో ఉంది. ఇటీవల మీసేవా వాట్సాప్ ఆప్ ద్వారా సర్వీసులు ఆర్డర్ చేయడం, యూరియా యాప్ ద్వారా ఎరువులు ట్రాక్ చేయడం అందుబాటులోకి వచ్చాయి. ‘టీ?రేషన్’ కూడా ఇలాంటి డిజిటల్ పరివర్తనలో భాగం.

# ఢిల్లీ హైకోర్టుకు ఈడీ..

- మొదటి పేజీ తరువాయి

తదుపరి విచారణను 2026 మార్చి 12వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది.నేషనల్ హెరాల్డ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాఖలు చేసిన చార్జిషీటును పరిగణనలోకి తీసుకునేందుకు ఢిల్లీ కోర్టు గత మంగళవారంనాడు నిరాకరించింది. చార్జిషీటును తిరస్కరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా కాకుండా, ప్రైవేటు వక్తి సుబ్రమణ్యం స్వామి దాఖలు చేసిన ఫిర్యాదు ఆధారంగా చార్జిషీటును పరిగణనలోకి తీసుకోలేమని ఢిల్లీ కోర్టు ప్రత్యేక జడ్జి విశాల్ గాగ్నే తప్పుపట్టారు. చట్టం ప్రకారం దీన్ని విచారించడం సాధ్యం కాదన్నారు. ఢిల్లీ పోలీసు శాఖకు చెందిన ఆర్థిక నేరాల విభాగం ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని ప్రత్యేక న్యాయమూర్తి గుర్తుచేశారు. అలాంటప్పుడు ఈడీ చార్జిషీటు ఆధారంగా తీర్పు ఇవ్వడం తొందరపాటే అవుతుందని అభిప్రాయపడ్డారు. అయితే ఈ కేసులో ఈడీ దర్యాప్తును కొనసాగించవచ్చని కోర్టు ఆదేశాలిచ్చింది. ఈడీ ఛార్జిషీట్లులో సోనియగాంధీ, రాహుల్ గాంధీ పేర్లతో పాటు సుమన్ దూబే, శామ్ పిట్రోడా, యంగ్ ఇండియన్, డోటెక్స్ మర్చండైజ్, సునీల్ భండారి పేర్లు చేర్చింది.

వార్తాతరంగాలు

మంగళవారం 23 డిసెంబర్ 2025

## కేటీఆర్‌తో ఫుట్‌బాల్ ఎలా ఆడాలో సీఎం రేవంత్‌కు తెలుసు: మంత్రి సీతక్క



**హైదరాబాద్, డిసెంబర్ 22:** బీఆర్ఎస్‌పై మంత్రి సీతక్క (ఓతినితిబబివతీ ాావవబిష్ట్రజీనిఎజీ) సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలు ఎప్పుడో బీఆర్ఎస్‌ను ఫుట్‌బాల్ ఆడుకున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రపంచ ఆటగాడితోనే ఫుట్‌బాల్ ఆడినట్లు తెలిపారు. కేటీఆర్‌తో ఫుట్‌బాల్ ఎట్లా ఆడాలో సీఎం రేవంత్ రెడ్డికి తెలుసన్నారు. అధికారం పోయిందని అక్కసుతో హరీష్ రావు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. హరీష్ రావుకు మించి తప్పుడు కూతలు, తప్పుడు మాటలు, గ్లోబల్ ప్రచారం ఎవరు చేయరని విమర్శించారు. అధికారం పోయాక ఎవరో వాళ్ళ ఇంట్లో పడి గుంజుకున్నట్టుగా ఫీలై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. ప్రజలు బీఆర్ఎస్‌కు 10 సంవత్సరాలు అవకాశం ఇచ్చారని.. సరిగా పని చేయకపోతే ప్రజలు అధికారం నుంచి దింపేశారన్నారు. ఇప్పుడు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారన్నారు. కాంగ్రెస్ మంచిగా పని చేయనప్పుడు కాంగ్రెస్‌ను కూడా దించుతారని అన్నారు. కవితకు జవాబు చెప్పలేక కాంగ్రెస్ పార్టీ మీద పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలతో తాము పాజిటివ్ దృక్పథంతో ఉంటామని స్పష్టం చేశారు. తప్పుడు మాటలు మాట్లాడితే ఫుట్‌బాల్ ఆడుకుంటామని మంత్రి సీతక్క హెచ్చరించారు.

## దూకుడు మీద సిట్

**ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం**




**హైదరాబాద్:** హైదరాబాద్ ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో సిట్ వేగాన్ని పెంచింది. దాంతో వరుసగా కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ట్యాపింగ్ రివ్యూ కమిటీలోని వారిని సిట్ మరోసారి విచారించింది. ఈ ట్యాపింగ్ వ్యవహారంలో కీలకంగా వ్యవహరించిన ప్రభాకర్ రావు ఎస్ఐబీ చీఫ్‌గా ఉన్న సమయంలో రివ్యూ కమిటీలో ఉన్న జీఏడీ సెక్రటరీ, సీఎస్‌లు, ఇంటెలిజెన్స్ చీఫ్‌ను సిట్ మరోసారి విచారించింది. వారి ఇచ్చిన స్టేట్‌మెంట్లను సిట్ రికార్డు చేసింది. ముగ్గురు మాజీ ఐఏఎస్‌లతో పాటు మాజీ ఐపీఎస్ అధికారులను సిట్ సాక్షులుగా విచారించింది.మాజీ సీఎస్‌లు సోమేష్ కుమార్, శాంతి కుమారిలను విచారించింది. అలాగే సాధారణ పరిపాలన శాఖ మాజీ పొలిటికల్ సెక్రటరీ రఘునందన్ రావుతోపాటు మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ నవీన్ చంద్‌ను కూడా విచారించింది. ఎస్ఐబీ ఓఎస్డీగా ప్రభాకర్ రావును నియమించడంపై ఐఏఎస్‌లకు సిట్ పలు ప్రశ్నలు సంధించింది. గత ప్రభుత్వంలో ఈ ముగ్గురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు కీలకంగా వ్యవహరించిన సంగతి తెలిసిందే.రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలతోపాటు మీడియా ప్రతినిధుల ఫోన్లను సైతం ప్రభాకర్ రావు ట్యాప్ చేసినట్లు తమ దర్యాప్తులో సిట్ గుర్తించింది. ప్రభాకర్ రావు ఇచ్చిన నెంబర్లను యథావిధిగా హోం శాఖకు ఈ మాజీ ఐపీఎస్ అధికారులు పంపినట్లు దర్యాప్తులో వెల్లడైంది. అనుబంధ చార్జిషీట్ ఫైల్ చేసేందుకు సిట్ ప్రయత్నాలు చేపట్టింది. మరోవైపు ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో చార్జ్‌షీట్ దాఖలు చేయాలని ఇప్పటికే ఉన్నతాధికారులను సిట్ చీఫ్, హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ ఆదేశించిన విషయం విదితమే.

**రంగంలోకి సిద్ధిపేట సీపీ:**

మరోవైపు ఈ కేసులో మూడో రోజు ప్రభాకర్ రావు కస్టడీ విచారణ కొనసాగుతోంది. ఆయన్ని విచారించేందుకు సిట్‌లో సభ్యుడు అయిన సిద్ధిపేట సీపీ విజయ్ కుమార్ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రభాకర్ రావును సిద్ధిపేట సీపీ విచారించనున్నారు. గతంలో ఇదే కేసులో పలుమార్లు ప్రభాకర్ రావును విజయ్ కుమార్ విచారించిన విషయం విదితమే. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో త్వరలో కీలక పరిణామాలు చోటు చేసుకునే అవకాశం ఉందనే ఒక చర్చ సైతం సాగుతోంది.

## కేసీఆర్‌ది అంతా నటనే: మంత్రి జూపల్లి కృష్ణారావు



**హైదరాబాద్, డిసెంబర్ 22:** బీఆర్ఎస్ బలహీనమైందని కేసీఆర్‌కు అర్థమైందని.. పార్టీని కాపాడుకోవడానికే మాజీ సీఎం బయటకు వచ్చారని మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యాఖ్యలు చేశారు. సోమవారం నాడు మాట్లాడుతూ... కొడుకు, అల్లుడు వల్ల పార్టీ దిగజారుతోందని కేసీఆర్ భావించారని తెలిపారు. పాలమూరు ప్రాజెక్టులను కాంగ్రెస్ పట్టించుకోవడం లేదనేది అబద్ధమన్నారు. కేసీఆర్ ముందు చేసే పని వెనక, వెనక చేసే పని ముందు చేశారని విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఇరిగేషన్ కోసం కాదు తాగునీటి కోసమే అని.. సుప్రీం కోర్టులో కేసీఆర్ ప్రభుత్వం చెప్పిందని గుర్తుచేశారు. కేసీఆర్ నీళ్ల విషయంలో అనేక తప్పిదాలు చేశారని మండిపడ్డారు. తెలంగాణ నీటి హక్కులను వాడుకోవడంలో కేసీఆర్ విఫలమయ్యారన్నారు. బీజేపీ ప్రతి అడుగులో బీఆర్ఎస్ తోడుగా ఉందని ఆరోపించారు. జగన్ దగ్గరకు వెళ్ళి రాయలసీమను రతనాల సీమగా చేస్తానని కేసీఆర్ అన్నారని.. నీటి హక్కులను సాధించకపోవడంలో వైఫల్యం కేసీఆర్ దే అని వ్యాఖ్యలు చేశారు. పాలమూరు ప్రాజెక్టులపై ప్రేమ ఉన్నట్టు కేసీఆర్ నటిస్తున్నారని మంత్రి విమర్శలు గుప్పించారు. యూరియాపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి స్పందిస్తూ.. యూరియా కొరతకు కేంద్రమే కారణమన్నారు. సప్లయ్ లేనప్పుడు డిమాండ్ ఎక్కువ అవుతుందని తెలిపారు. ఉన్న యూరియాను సక్రమంగా ఇవ్వాలనుకోవడం తమ తప్పా అని ప్రశ్నించారు. రైతులు లైన్లో ఉండడం చూడలేకనే ప్రత్యామ్నాయ వ్యవస్థ తెస్తున్నామన్నారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ ఎందుకు తెరిపించలేదని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రశ్నించారు.

# కేసీఆర్ బరితెగించి మాట్లాడుతున్నారు.. ఉత్తమ్ స్ట్రాంగ్ వార్నింగ్

**పెద్దపల్లి జిల్లా, డిసెంబరు22 :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై (ఐఅఖీ) తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి (ఓతినితిబబివతీ జబిబిజీఎ ఐబీఎజీతీ ఖీవటటఎ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంపై అనవసరంగా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్ చెప్పేవన్నీ అసత్యాలేనని విమర్శించారు. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ. 27 వేల కోట్లు ఖర్చు పెట్టారని.. అయిన 90 శాతం పనులు కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం రూ.5 వేల కోట్లు పెండింగ్ బిల్లులు పెట్టిందని ఆరోపించారు. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టుకు ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ రాలేదని చెప్పుకొచ్చారు. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయకుండా మహబూబ్‌నగర్ ప్రజలను బీఆర్ఎస్ మోసం చేసిందని ధ్వజమెత్తారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. ఇవాళ(సోమవారం)పెద్దపల్లి జిల్లాలో మంత్రి ఉత్తమ్ పర్యటించారు. ఈ సందర్భంగా గుంపుల, అడవి సోమనపల్లి గ్రామాల్లో కూలిపోయిన చెక్ డ్యాంలను పరిశీలించారు. ఈ ఘటనపై అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంపుల, అడవి సోమనిపల్లి గ్రామాల్లో కూలిపోయిన చెక్ డ్యాంలపై విజిలెన్స్ విచారణకు ఆదేశించామని తెలిపారు. ఈ పనులను నాసిరకంగా, నాణ్యతలేమితో నిర్మించినా లేదా ఎవరైనా కావాలనే ధ్వంసం చేసినట్లు తేలినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయాన్ని తమ ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని అన్నారు. ఈ విచారణను వేగవంతం చేసి బాధ్యులను గుర్తించాలని



ఇప్పటికే విజిలెన్స్ అధికారులను ఆదేశించామని అన్నారు. రైతన్నలకు మేలు చేసే చెక్ డ్యాంలను ఎవరైనా కావాలని ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తే ఊపేక్షించబోమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు.

**హరీశ్‌రావు పేరు మార్చుకో..**

'నీటి వాటాలో 71 శాతం మాకు 29శాతం ఏపీకి ఇవ్వాలని మేము పోరాడుతున్నాం. 17 జనవరి 2024, ఫిబ్రవరిలో కేఆర్ఎంబీకి లేఖ ఇచ్చాం. ఇరిగేషన్ కాంట్రాక్టర్ల లిస్ట్ తీయండి. కేసీఆర్ హయంలో లాగా ఏపీ కాంట్రాక్టర్లకు మేము ఇచ్చామా..? హరీశ్‌రావు పేరు మార్చుకుని గోబెల్స్ అని పెట్టుకోవాలి. కాళేశ్వరం విషయంలో పదే పదే అసత్యాలు మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ నాయకులు సిగ్గుతో తలవంచుకోవాలి. తెలంగాణ ప్రజల తలను తాకట్టు పెట్టి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం కూలిపోయింది. రాష్ట్రంలో ఇప్పుడున్న ప్రాజెక్టులను కట్టింది కాంగ్రెస్. కాళేశ్వరం నుంచి గత ఐదేళ్లలో 70 టీఎంసీల నీళ్లను మాత్రమే ఉపయోగించారు. హరీశ్‌రావు అతి తెలివితేటలు వాడటం ప్రజలు గమనిస్తున్నారు. కృష్ణా జలాల విషయంలో 2014 నుంచి 2020 వరకు జరిగిన అపెక్స్ కౌన్సిల్ భేటీల్లో కేసీఆర్ సంతకాలు పెట్టారు' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రస్తావించారు.

**ఎస్ఎల్‌బీసీ ఎందుకు పూర్తి చేయలేదు..**

'పాలమూరు, డిండి, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టులను కేసీఆర్ ఎందుకు పూర్తి చేయలేదు. కేసీఆర్, హరీశ్‌రావు బరితెగించి మాట్లాడుతున్నారు. కేసీఆర్ అప్పులు తీర్చడానికి మా ప్రభుత్వం ఏడాదికి రూ.16 వేల కోట్లు కడుతుంది. కాళేశ్వరం పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. సిగ్గులేకుండా మళ్లీ ఇప్పుడు కేసీఆర్, హరీశ్‌రావు మాట్లాడుతున్నారు. 45 టీఎంసీల లేఖ కొత్తది కాదు... బీఆర్ఎస్ ప్రభుత్వం ఒప్పందం చేసుకున్న దానినే మేము లేఖలో రాశాం. 90 టీఎంసీలను గతంలో కేసీఆరే డివైడ్ చేసి 45టీఎంసీలుగా చేశారు. పాలమూరుకు ఇప్పటికీ పూర్తిగా పర్యావరణం అనుమతులు రాలేదు. పదేళ్ల పాటు పాలమూరు పూర్తి చేయకుండా అక్కడి ప్రజలను మోసం చేసింది కేసీఆరే. బీఆర్ఎస్ ప్రభుత్వంలో 90శాతం పనులు పూర్తి అయితే... ఒక్క ఎకరాకు కూడా నీళు ఎందుకు ఇవ్వలేదు' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు.

# పంజా విసురుతున్న చలి

**డేంజర్ లో హైదరాబాద్ ఎయిర్**

**హైదరాబాద్, డిసెంబర్ 22:**తెలంగాణలో చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతోంది. ప్రజలు గజగజా వణికిపోతున్నారు. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు రాష్ట్రంలోనే అత్యల్పంగా సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో ఐదు డిగ్రీల సెల్సియస్ నమోదైంది. దాదాపు 15 జిల్లాల్లో 10డిగ్రీల సెల్సియస్ లోపే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. వికారాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, అదిలాబాద్, మెదక్, కామారెడ్డి జిల్లాల్లోని అనేక మండలాల్లో చలి తీవ్రత అధికంగా ఉంది. అయితే, తెలంగాణలోని మమంగళ, బుధవారాల్లో చలితీవ్రత మరింత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది.తెలంగాణపై చలి పులి పంజా విసురుతోంది. రికార్డు స్థాయి అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం, రాత్రి వేళల్లో బయటకు రావాలంటే ప్రజలు వణికిపోతున్నారు. చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు చలి ఎక్కువగా ఉన్న సమయాల్లో బయటకు రావొద్దని, ఒకవేళ వచ్చినా చలి తీవ్రతను తట్టుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఇదిలాఉంటే.. హైదరాబాద్ నగరంలో ప్రమాదకర స్థాయికి వాయు కాలుష్యం చేరింది.దేశ రాజధాని ఢిల్లీ సహా ఇతర నగరాలకు ముప్పుగా మారిన వాయు కాలుష్యం తాజాగా.. హైదరాబాద్ నగరాన్ని చుట్టుముట్టింది. భాగ్యనగర వాయు నాణ్యత సూచీ (ఏక్యూఐ)



255కు చేరుకుని ప్రమాదకర స్థాయికి చేరింది. ముఖ్యంగా బాలానగర్, సనత్ నగర్, జీడిమెట్ల, మల్లాపూర్ వంటి పారిశ్రామిక, రద్దీ ప్రాంతాల్లో కాలుష్యం తీవ్రంగా ఉంది. శీతాకాలపు పొగమంచుకు తోడు వాహనాల ఉద్గారాలు, చెత్త దహనం వల్ల గాలిలో సూక్ష్మ ధూళి కణాలు భారీగా పెరిగిపోతున్నాయి. ఈ నేపథ్యంలో సైనసైటిస్, డస్ట్ అలర్జీ, శ్వాసకోశ సమస్యలు ఉన్నవారు బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని, ముఖ్యంగా ఉదయం వేళల్లో వ్యాయామాలకు దూరంగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు.రాష్ట్రంలోని పలు జిల్లాల్లో అతి తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు రాత్రిపూట రాష్ట్ర వ్యాప్తంగా 4.5 నుంచి 11.12 డిగ్రీల సెల్సియస్ మధ్య కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. చలి తీవ్రతతో ఉదయం 8గంటల తరువాతే ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వస్తున్నారు.సంగారెడ్డి జిల్లాల్లో పదేళ్ల రికార్డు స్థాయి కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ జిల్లాలోని కోహిర్ లో రాష్ట్రంలోనే అత్యల్పంగా 4.5డిగ్రీలు నమోదైంది. గతేడాది ఇదే సమయంలో 17.8డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు కావడం గమనార్హం. ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ లో 4.8డిగ్రీలు నమోదైంది. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లోనూ పదేళ్లలోనే అత్యంత తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.ఖమ్మం, వనపర్తి, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట మినహా మిగిలిన జిల్లాల్లో 10డిగ్రీలలోపు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ జిల్లాల్లోనూ 11.2 డిగ్రీలలోపు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. చలితీవ్రత ఎక్కువగా ఉండటంతో చిన్న పిల్లలు, వృద్ధులు రాత్రి, ఉదయం వేళ్లలో బయటకు రావొద్దని వైద్య నిపుణులు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వచ్చినా చలి తీవ్రతను తట్టుకునేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.హైదరాబాద్ నగరంలో కూడా ఈ ఏడాదిలోనే అత్యంత చలితీవ్రత నమోదైంది. నగరంలో సగటు కనిష్ఠ ఉష్ణోగ్రత 10 డిగ్రీలుగా ఉన్నప్పటికీ.. జీహెచ్ఎంసీ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో ఇది ఇంకా తక్కువగా ఉంది. శేరిలింగంపల్లిలో 7.8డిగ్రీలు, మల్కాజిగిరి ప్రాంతంలో 8.3 డిగ్రీలు, రాజేంద్ర నగర్ ప్రాంతంలో 9.1 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# మధ్య తరగతి వారి కోసం గచ్చిబౌలిలో ఇళ్లు....



**హైదరాబాద్, డిసెంబర్ 22:**పేద, మధ్య తరగతి ప్రజలకు సొంతిల్లు ఒక కల. అందులో హైదరాబాద్ వంటి నగరంలో సొంతిల్లు ఉంటే అది చాలు. అదీ గచ్చిబౌలిలో ఇల్లు తక్కువ ధరకు లభిస్తే అంతకంటే ఏంకావాలి? అందుకోసమే తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పేద, మధ్యతరగతి ప్రజల కోసం సింగిల్ బెడ్ రూం ఇళ్లను అందుబాటులోకి తెచ్చింది. సింగిల్ బెండ్ రూం ఇళ్లను తెలంగాణలోని ముఖ్యమైన ప్రాంతాల్లో విక్రయించేందుకు ప్రభుత్వం సిద్ధమయింది. ఈ మేరకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈవేలం ద్వారా ఈ గృహాలను సొంతం చేసుకునే వీలుంది.ప్రధానంగా హైదరాబాద్ వంటి నగరంలో అదీ గచ్చిబౌలి లో ఒక చిన్న ఇల్లు ఉన్నా చాలు. ఇక జీవితం స్థిరపడిపోయినట్లే. అందుకే లోయర్ ఇన్ కమ్ గ్రూపుల వారి కోసం తీపికబురు చెప్పింది. హైదరాబాద్ తో పాటు ఖమ్మం, వరంగల్ లోని 339 ప్లాట్లను అందుబాటులోకి తెచ్చింది. తక్కువ మొత్తంతో ఈ ప్లాట్లను కొనుగోలు చేసే వీలుంది. ఇరవై ఆరు లక్షల నుంచి ముప్పయి లక్షలోపు చెల్లించి ప్లాట్ ను సొంతం చేసుకునే వీలుంది. తెలంగాణ హౌసింగ్ బోర్డు ఈ మేరకు పత్రికల్లోనూ ప్రకటన జారీ చేసింది. అయితే నెలకు యాభై వేల రూపాయలు లోపు ఉన్నవారు మాత్రమే ఈ ఇంటిని సొంతం చేసుకోవడానికి అర్హులు.తెలంగాణ హౌసింగ్ బోర్డు వీటిని నిర్మించింది. ఇందులో ఖాళీగా ఉన్న 339 ప్లాట్లను విక్రయించేందుకు వేలం నిర్వహిస్తుంది. గచ్చిబౌలిలో 111 ప్లాట్లు ఉన్నాయి. వరంగల్ లో 102, ఖమ్మంలో 126 ప్లాట్లు అందుబాటులో ఉన్నాయని, ఇవన్నీ ప్రైమ్ ఏరియాలోనే అందుబాటులో ఉన్నట్లు తెలిపింది. అయితేవీటిని కొనుగోల చేయడానికి గడువును కూడా విధించింది. 540 – 620 చదరపు అడుగుల్లో వీటిని నిర్మించారు. ఒక చిన్న కుటుంబానికి ఈ ఇళ్లు సరిపోతాయని,భవిష్యత్ బాగుంటుందన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతుంది.గచ్చిబౌలిలో ప్లాట్ల ధర 26 లక్షల నుంచి 36.20 లక్షలవరకూ నిర్ణయించింది. వరంగల్ లో 19 నుంచి 21.50 లక్షలకు, ఖమ్మంలో 11.25 లక్షలకు మాత్రమే విక్రయించనున్నారు. ఈ ప్లాట్లను సొంతం చేసుకోవాలంటే లక్షరూపాయలు డిపాజిట్ ను చెల్లించాల్సి ఉంటుంది. ఆన్ లైన్ లోనూ, మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకునే వీలుంది. గచ్చిబౌలి ప్లాట్లను వచ్చే నెల 6వ తేదీ, వరంగల్ ప్లాట్లను జనవరి 8న, ఖమ్మంలోని ప్లాట్లను జనవరి 10న లాటరీ తీస్తారు. లాటరీ లో ఎంపికయిన వారికి మాత్రమే ప్లాట్లను కేటాయించనున్నారు. మరిన్ని వివరాలకు h__p‹://_Dhb.xDD.Dú తిని వెబ్ సైట్ లో చూడవచ్చు.

## రాచకొండ పరిధిలో పెరిగిన నేరాలు



**హైదరాబాద్:** రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఈ ఏడాది నేరాలు పెరిగాయి. 2024లో 28,626 కేసులు నమోదు కాగా.. 2025లో ఈ సంఖ్య 33,040కు పెరిగింది. మహిళలపైనా గత ఏడాదితో పోలిస్తే 4 శాతం అధికంగా నేరాలు నమోదయ్యాయి. కమిషనరేట్ పరిధిలో ఈ ఏడాది 21,056 కేసులను (78 శాతం) పరిష్కరించాం. 12 కేసుల్లో దోషులకు 20 ఏళ్ల జైలుశిక్ష పడేలా దర్యాప్తు చేశామని సీపీ సుధీర్ బాబు అన్నారు. అడ్డగూడూరు పీఎస్ పరిధిలో జరిగిన హత్య కేసులో 17 మంది నిందితులకు జీవిత ఖైదు పడింది. సైబర్ నేరాలకు పాల్పడిన వారిపై 3,734 కేసులు నమోదు చేశాం. 6,188 మంది సైబర్ నేరగాళ్లను అరెస్టు చేశాం. సైబర్ క్రైమ్ బాధితులకు రూ.40.10 కోట్లను రిఫండ్ చేశాం. డ్రగ్స్ రవాణా చేస్తున్న 495 మందిని అరెస్టు చేసి., 20 కోట్లు విలువ చేసే మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నాం. ఇందులో తెలంగాణకు చెందిన వారు 322 మంది, ఇతర రాష్ట్రాల వారు 172 మంది, ఒక విదేశీయుడు ఉన్నారు. కమిషనరేట్ పరిధిలో 227 ఎన్డీపీఎస్ అనుమానిత షీట్లను తెరిచాం. నాన్బెయిలబుల్ వారెంట్ ఫ్రీ కమిషనరేట్గా రాచకొండను తీర్చిదిద్దాం" అని రాచకొండ సీపీ సుధీర్ బాబు వెల్లడించారు.ఈ యేడాది 579 కిడ్నాప్ కేసులు, 1224 పోక్సో కేసులు, దోపిడి కేసులు 3, దొంగతనాలు 67, ఇళ్లలో చోరీలు 589, వాహనాల చోరీలు 876, సాధారణ చోరీలు 1,161, హత్యలు 73, అత్యాచారాలు 330, వరకట్నం మరణాలు 12, గృహ హింస కేసులు 782 నమోదయ్యాయని అన్నారు.

# గవర్నర్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు...

**జోగులాంబ గద్వాల, డిసెంబర్ 22 (స్కై న్యూస్):**జోగులాంబ గద్వాల జిల్లాలో ఈ నెల 23న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పర్యటించనున్న నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో గవర్నర్ పర్యటన ఏర్పాట్లపై ఎస్పీ శ్రీనివాసరావు తో కలిసి సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశమై తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గవర్నర్ హైదరాబాద్ నుంచి బయలుదేరి ఉదయం 11: 30 గంటలకు అలంపూర్ లోని హరిత హోటల్ కు చేరుకుంటారన్నారు. అలంపూర్ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయానికి 11:45 నిమిషాలకు చేరుకొని అక్కడ పూజల అనంతరం జోగులాంబ అమ్మవారిని దర్శించుకుంటారన్నారు. అనంతరం మధ్యాహ్నం గద్వాల ఐడిఓసి చేరుకొని ఇక్కడ ఏర్పాటు చేసే వివిధ శాఖలకు సంబంధించిన స్టాల్స్ పరిశీలిస్తారన్నారు. గద్వాల చేనేత చీరల ఖ్యాతి ప్రతిబింబించేలా మగ్గం, చేనేత జరీ చీరల ప్రదర్శన



ప్రత్యేక ఆకర్షణగా నిలిచేలా తగిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖ అధికారిని ఆదేశించారు. వివిధ రంగాల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించిన జిల్లాకు చెందిన పలువురు ప్రముఖులతో గవర్నర్ సమావేశమై మాట్లాడుతారన్నారు. ఈ కార్యక్రమాలకు ప్రోటోకాల్ ప్రకారం అతిథులను ఆహ్వానించాలన్నారు. శానిటేషన్, వేదికల అలంకరణ, విద్యుత్ సరఫరా, తదితర ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ గవర్నర్ పర్యటన సందర్భంగా పటిష్ట పోలీస్ బందోబస్తును నియమించినట్లు తెలిపారు. అలంపూర్ లోని హరిత హోటల్ వద్ద, గద్వాల ఐడిఓసి లో గవర్నర్ గౌరవార్థం గార్డ్ ఆఫ్ హానర్ కార్యక్రమం ఉంటుందన్నారు. జెడ్ ప్లస్ సెక్యూరిటీతోపాటు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోనున్నట్లు ఎస్పీ తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్డీవో అలివేలు, జిల్లా పౌర సరఫరాల అధికారి స్వామి కుమార్, అలంపూర్ ఆలయ ఈవో దీప్తి, చేనేత, జౌళి శాఖ ఏడి గోవిందయ్య, డిఎంహెచ్ఓ సంధ్య కిరణ్మయి, డివైఎస్ఓ కృష్ణయ్య, కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై ఆశావాహుల దృష్టి...

**9వ వార్డులో విస్తృతంగా పనులు**

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 22 (స్కై న్యూస్)** మునిసిపాలిటీ లో పోటీ చేసేందుకు ఆసక్తిగా ఉన్న ఆశావాహులు ఎమ్మెల్యే ఎమ్మెల్సీ నిధులతో కాంగ్రెస్ చెందిన నేతలు అభివృద్ధి పనులపై దృష్టి సారిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని తొమ్మిదవ వార్డులో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా ఉన్న మిడిదొడ్డి సురేష్ గత కొద్ది రోజులుగా వార్డులో విస్తృతంగా పర్యటిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఇటీవల కాలంలో నాలుగు సీసీ రోడ్డు పనులను ప్రారంభించడంతోపాటు మంచినీటి సమస్యలు పరిష్కరించేందుకు బోరులను మరమ్మత్తు చేయిస్తున్నారు. ఎమ్మెల్సీ ఎమ్మెల్యే అండదండలతో అధికారుల సహకారంతో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నట్లు ఆయన వివరించారు. అనేక సంవత్సరాలుగా వార్డులో ప్రతి ఇంటిలో



నిలబడి ఉన్న సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అనేక సేవా కార్యక్రమాలతో పాటు పండగ



కార్యక్రమాలలో పాల్గొంటూ అందరికీ అందుబాటులో ఉంటూ అభివృద్ధికి బాటలు వేయడం జరిగిందని ఆయన తెలిపారు

## సింగరేణి దినోత్సవ ప్రధాన వేడుకలు

**ఎంపికైన కార్పొరేట్ ఏరియా ఉత్తమ అధికారి, ఎన్సిడబల్యూప ఉద్యోగులు**



**కొత్తగూడెం డిసెంబర్ 22( స్కై న్యూస్):**సింగరేణి ఆవిర్భావ దినోత్సవము సందర్భంగా కార్పొరేట్ ఏరియాకు గాను ఉత్తమ అధికారి కేటగిరీ నందు బి. శ్రీనివాస రావు, జిఎం ఎక్స్ప్లోరేషన్ ను ఉత్తమ అధికారిగా ఉత్తమ ఎన్సిడబల్యూప ఉద్యోగి కేటగిరీ నందు కే.వేంకటేశ్వర ప్రసాద్, సీనియర్ సిటి టెక్నీషియన్, మెయిన్ హాస్పిటల్, డి.వి.వి. నాగేంద్ర ప్రసాద్, ఫిట్టర్, సెంట్రల్ వర్క్ షాప్ లను ఎన్సిడబల్యూప ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేయడం జరిగింది. వీరికి 23 డిసెంబర్ న కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయము నందు ఉదయం 9 గంటలకు జరుగు సింగరేణి ఆవిర్భావ దినోత్సవము వేడుకలలో ముఖ్య అతిధి చేతులమీదుగా బహుమతుల ప్రధానం జరుగును.

## నూతన సర్పంచులను సన్మానించిన డాక్టర్ కాకర్ల భీమయ్య



**నారాయణపేట డిసెంబర్ 22( స్కైన్యూస్)**ప్రమాణ స్వీకారం చేసిన నూతన సర్పంచులను అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాకర్ల భీమయ్య సోమవారం వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి నూతన సర్పంచులు కృషి చేయాలని ప్రతి గ్రామాన్ని ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్దేందుకు వారు ప్రయత్నించాలని ఆయన ఆకాంక్షించారు. అంతేకాక ప్రభుత్వం నుండి వచ్చే నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా నిలిచే విధంగా వారు ప్రయత్నించాలని ఆయన కోరారు. ఉట్కూర్ గ్రామ సర్పంచ్ బీసీ ముదిరాజ్ రేణుక భరత్, ఉపసర్పంచ్ రమేష్, దామరగిద్ద మండలం బాపనపల్లి గ్రామ సర్పంచ్ గవినోళ్ల శ్రీనివాస్ లను సన్మానించారు.


# ఈనెల 24న మీ డబ్బు మీ హక్కు సమావేశం

**జోగులాంబ గద్వాల, డిసెంబర్ 22 (స్కై న్యూస్):**క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల కోసం ఈ నెల 24న గద్వాల ఐడిఓసి సమావేశ మందిరంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మీ డబ్బు, మీ హక్కు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం ఆదేశాలకు అనుగుణంగా "మీ డబ్బు, మీ హక్కు" అనే ఇతివృత్తంతో క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల సమస్యను పరిష్కరించేందుకు ఈ ఏడాది అక్టోబర్ 01 నుంచి డిసెంబర్ 31 వరకు మూడు నెలల



ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఎంసీఏ, ఆర్బీఐ, సెబీ, ఐఆర్డీఏఐ, పీఎఫ్ఆర్డీఏ, బ్యాంకులు ఉమ్మడి శిబిరాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల వాస్తవ యజమానులు వాటిని పొందేందుకు బ్యాంకు శాఖ, భీమా సంస్థ, మ్యూచువల్ ఫండ్ సంస్థ, శిభిరంలోని స్టాక్ బ్రోకరేజీ సంస్థ, ఆన్లైన్ ద్వారా స్టాక్ బ్రోకర్లలో దేనినైనా సంప్రదించి ఈ అవకాశాన్ని పాటు ఈ కార్యక్రమం కొనసాగుతోందన్నారు. క్లెయిమ్ చేసుకోని బ్యాంకు పొదుపులు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్లు, బీమా తదితరాలను క్లెయిమ్ చేసుకునేందుకు వీలు కల్పించాలన్న లక్ష్యంతో దీనిని చేపట్టారన్నారు. ఆర్థికపరమైన ఆస్తులను ప్రజలు సరైన పద్ధతిలో క్లెయిమ్ చేసుకునేలా సద్వినియోగం చేసుకోవచ్చు అన్నారు.బ్యాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేసుకోని డిపాజిట్ల వివరాలు ఆర్బీఐ ఉద్గమ్ వెబ్సైట్ **(h__p‹://;³DJm.rbÜ.úrD.Ü")** ద్వారా పొందవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.

# ఫర్టిలైజర్ బుకింగ్ మొబైల్ యాప్ పై అవగాహన పెంపొందించుకోవాలి



**జోగులాంబ గద్వాల, డిసెంబర్ 22 (స్కై న్యూస్):**మారుతున్న కాలానుగుణంగా వ్యవసాయ రంగంలో సాంకేతికతను అందిపుచ్చుకోవడానికి ఎరువులు విక్రయించే డీలర్లు ఫర్టిలైజర్ బుకింగ్ మొబైల్ యాప్ పై అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు.సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో డీలర్లకు ఫర్టిలైజర్ బుకింగ్ మొబైల్ యాప్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో మన జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా కొంత ఫర్టిలైజర్ కొరత ఏర్పడడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారనీ, రైతులకు అవసరమైన ఎరువుల సరఫరాకు ఇలాంటి యాప్లు సహకరిస్తాయని పేర్కొన్నారు. తమ మొబైల్ ఫోన్లో యాప్ను డౌన్లోడ్ చేసుకుని బుకింగ్ లావాదేవీల నిర్వహణపై డీలర్లకు సంబంధిత మండల వ్యవసాయ శాఖ అధికారులు సహకరించాలన్నారు. యాప్ ద్వారా ఎరువుల కొనుగోలులో ఏమైనా సమస్యలు ఉత్పన్నమైతే విషయాన్ని వ్యవసాయ శాఖ రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. ప్రతి డీలరు యాప్ ను డౌన్లోడ్ చేసుకుని విజయవంతంగా నిర్వహించుకోవాలని కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, కోపరేటివ్ అధికారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## జి. వెంకటస్వామి సేవలకు జోగులాంబ గద్వాల జిల్లా పోలీసుల ఘన నివాళి

**జోగులాంబ గద్వాల, డిసెంబర్ 22(స్కై న్యూస్):**జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్, పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి స్వర్గీయ జి. వెంకటస్వామి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు



అర్పించారు.స్వర్గీయ జి. వెంకటస్వామి, కేంద్ర మాజీ మంత్రి వర్ధంతిని రాష్ట్ర కార్యక్రమంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో, జోగులాంబ గద్వాల జిల్లాలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ, జి. వెంకటస్వామి ప్రజాసేవనే జీవిత లక్ష్యంగా చేసుకొని కార్మిక వర్గాలు, బలహీన వర్గాల అభ్యున్నతికి అంకితభావంతో సేవలందించారని తెలిపారు. కేంద్ర మంత్రిగా ఆయన చేపట్టిన పలు సంక్షేమ కార్యక్రమాలు దేశవ్యాప్తంగా లక్షలాది మంది జీవితాల్లో మార్పుకు దోహదపడ్డాయని పేర్కొన్నారు.ప్రజల కోసం అంకితభావంతో పని చేసిన నాయకుల సేవలను స్మరించుకోవడం ద్వారా వారి ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత ప్రతి ప్రభుత్వ ఉద్యోగి, ప్రతి పౌరుడిపై ఉందని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె శంకర్, ఎ.ఆర్. డిఎస్పీ నరేందర్ రావు, ఎ.ఓ. బి. సతీష్ కుమార్, గద్వాల, అలంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ లు టంగుటూరి శ్రీను, రవి బాబు, ఆర్.ఐ. వెంకటేష్, ఇట్ సెల్ ఎస్సై సుకూర్,డి.సి.ఆర్.బి. ఎస్సై స్వాతి, భరోసా సెంటర్ ఎస్సీ తారక, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన 2025- 26 కార్యక్రమం

**పాల్గొన్నఅలంపూర్ ఎమ్మెల్యే విజయుడు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్ జోగులాంబ గద్వాల డీఈవో విజయలక్ష్మి**

**జోగులాంబ గద్వాల, డిసెంబర్ 22 (స్కై న్యూస్):** జోగులాంబ గద్వాల కేంద్రంలో ఉన్న శ్రీనివాస రామానుజన్ ప్రాంగణం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నందు జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన 2025- 26 లో భాగంగా జిల్లాస్థాయి ఇన్స్పైర్ ప్రాజెక్ట ప్రదర్శన లో ఏర్పాటుచేసిన వివిధ రకాల ప్రదర్శనను



తిలకించడం జరిగినది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన ఆవిష్కరణలు కొత్త కొత్త మార్పులు విద్యార్థులకు మంచి అనుభూతిని ఇస్తుందని తెలియజేశారు. కొత్త కొత్త ఆవిష్కరణల వల్ల పిల్లలు చాలా చురుకుగా ఉంటారని తెలియజేశారు. అలాగే భవిష్యత్ తరాలకు నాంది పలికింది అని కొనియాడారు. ప్రతి విద్యార్థిని ప్రోత్సహించి శాస్త్రీయ ఆలోచనలను, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఈ జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన ఉపయోగపడుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు విద్యార్థులు ఌ విద్యార్థుల తల్లిదండ్రులు మరియు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచులు లకు హార్దిక శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ..

**జోగులాంబ గద్వాల, డిసెంబర్ 22(స్కై న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామపంచాయతీ సర్పంచిగా గెలుపొంది ఈరోజు గద్వాల నియోజకవర్గంలో గ్రామ పంచాయతీ కార్యాలయాలలో గ్రామ సర్పంచ్ గా, ఉప సర్పంచ్ గా, వార్డు మెంబర్లు గా ప్రమాణ స్వీకారం చేస్తూ పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక హార్దిక శుభాకాంక్షలు ..... ఎమ్మెల్యే మాట్లాడుతూ ..... బిగద్వాల నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో నేడు సర్పంచులు ప్రమాణ స్వీకారం చేస్తూ పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న శుభ సందర్భంగా ప్రతి ఒక్కరికి హార్దిక శుభాకాంక్షలుబి ...సర్పంచులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజలు మీపై ఏ నమ్మకం పెట్టి మిమ్మల్ని గెలిపించాలో ఆ నమ్మకాన్ని నిలబెట్టుకొని ప్రజలకు నిరంతరం సుపరిపాలన అందిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేయాలి అప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. భవిష్యత్తులో గ్రామాల అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.

## జిల్లా వైద్యాధికారికి చిరు సత్కారం

**జోగులమ్మ గద్వాల, డిసెంబర్ 20( స్కై న్యూస్) :** జోగులాంబ గద్వాల జిల్లా వైద్యాధికారిని డాక్టర్ సంధ్య కిరణ్మయినికి దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కాశపోగు జాన్ చిరు సన్మానం చేశారు. జిల్లా కేంద్రంలో శనివారం జిల్లా వైద్యాధికారిని సంధ్యా



కిరణ్మయిని శనివారం ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో పేద ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు, సీజనల్ వ్యాధులు వాటి నివారణ చర్యల గురించి మాట్లాడారు. జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వైద్యులు,సిబ్బంది ఎప్పటికప్పుడు విధి నిర్వహణలో జాగ్రత్తలు పాటిస్తూ ప్రజలకు వైద్యం అందిస్తున్నట్లు డాక్టర్ కిరణ్మయి తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు కాసేపు జాన్ తో పాటు రాము పాల్గొన్నారు.

## ప్రజావాణికి 42 ఫిర్యాదులు

**జోగులాంబ గద్వాల, డిసెంబర్ 22 (స్కై న్యూస్,):** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 42



ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఇట్టి ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్ రావుతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వార్తాతరంగాలు



## మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం...

**శాస్త్రాలకు మార్గదర్శి గణితశాస్త్రం.**

**గణిత శాస్త్రమే ప్రగతికి సోపానం.**

**షేక్ అబ్దుల్ బాసిత్, మోడ్రన్ ఇఖ్రా స్కూల్.**



కొత్తగూడెం కార్పొరేషన్ 12 వ వార్డు, లోని సుభాష్ చంద్రబోస్ నగర్ లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం. షేక్ అబ్దుల్ బాసిత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషి జీవితానికి, గణిత శాస్త్రానికి విడదీయరాని సంబంధం ఉందని., అలాంటి గణిత దినోత్సవం సందర్భంగా ప్రపంచ స్థాయి గణిత శాస్త్రవేత్త. రామానుజన్ సేవలను గుర్తు చేసుకుంటూ, గణితాన్ని మానవాళికి మరింత ఉపయోగకరంగా ఉండేలా విద్యార్థులు కృషి చేయాలని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు. గణిత శాస్త్రము పై పట్టుసాధించడం ద్వారా మిగతా సబ్జెక్టులు బాగా రాణించగలరని తెలిపారు. అర్థమైతే గణిత కన్న సులభమైన సబ్జెక్టు లేదని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు గణిత శాస్త్రం పై నిర్వహించిన వివిధ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు రామానుజన్ జీవిత విశేషాలు, ఆయన సేవలను గురించి చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీమతి పర్వీన్ సుల్తానా, గణిత ఉపాధ్యాయురాళ్ళు ,నాజియా సుల్తాన నస్రత్, శిరిషా , తదితరులు పాల్గొన్నారు

## శబరి కి తరలిన అయ్యప్ప స్వాములు



**నారాయణపేట డిసెంబర్ 22: (స్కై న్యూస్)** నారాయణపేట జిల్లా కేంద్రంలోని యాద్గీర్ రోడ్ లోగల అయ్యప్ప దేవాలయం నుండి సోమవారం గురు స్వామి బుదారపు శ్రీధర్ నేతృత్వంలో స్వాములు శబరి మల దర్శనానికి 3 వాహనాల్లో తరలి వెళ్లారు. సీనియర్ మాల దారణ గురు స్వామి శరణ ఘోషలతో ఇరు ముడులు కట్టారు ఈసంద ర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలోపాల్గొని స్వాముల ఇరుమూడిల్లో బియ్యంపోసి స్వాములకు పాదాభి వందనాలు చేశారు గురు స్వామి ఉమాపతి మాట్లా డుతు 41రోజులపాటు దీక్ష కొనసాంగించి శబరి మలలో 18మెట్లు ఎక్కి స్వామి వారికి ఇరుముడి ముడుపుగా ఇచ్చిన వారి జన్మ సార్థమని అన్నారు శ్రీధర్ గురుస్వామి ఆధ్వర్యంలో స్వాములకు భక్తులకు అన్నదానం నిర్వహించారు.

## నూతన సర్పంచులకు ఘన సన్మానం



**నారాయణపేట డిసెంబర్ 22( స్కై న్యూస్)**నారాయణపేట నియోజకవర్గం దామరగిద్ద మండలం లింగారెడ్డిపల్లి గ్రామపంచాయతీ కావలి మొగలప్ప సర్పంచ్ వారి పాలక వర్గం ప్రమాణ స్వీకారానికి హాజరై మొగులప్పని టిడిపి తరపున ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా టిడిపి పార్లమెంటు మాజీ ఉపాధ్యక్షుడు రాములు యాదవ్,మండలనాయకులు ఈరన్న గౌడ్,మండల ఉపాధ్యక్షుడు నారాయణ గౌడ్,వేంకటప్ప,నర్సప్ప, నారాయణ పేట పట్టణ అధ్యక్షుడు గోపాల్ యాదవ్, వద్దినారాయణ శాలువా తో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా రాములు యాదవ్ మాట్లాడుతూ సర్పంచ్ గా గెలిపించినందుకు అధికారం అని అను కోకుండ ఒక బాధ్యతగా స్వీకరించి గ్రామ అభివృద్ధికి పునాదులు వేయాలని రాములు యాదవ్ అన్నారు. గ్రామ ప్రజలందరూ కూడా సర్పంచు మొగులప్ప కి సహాయ సహకారాలు అందించాలని గ్రామ ప్రజలను కోరారు. సర్పంచ్ మొగులప్ప గ్రామంలో మంచి పనులు చేసి ప్రజల మన్ననాలను పొందాలని సూచించారు. మంచి పనులు చేస్తే మన పార్టీకి మంచి గుర్తింపు వస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి మాజీ ఉపాధ్యక్షుడు రాములు యాదవ్,ఈరన్న గౌడ్, నరసప్ప,నారాయణ గౌడ్, వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

## జి ఎమ్ కార్యాలయంలో సెమీ క్రిస్టమస్ వేడుకలు



**సింగరేణి. డిసెంబరు 22 ( స్కై న్యూస్):** కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం నందు సెమి క్రిస్టమస్ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా కొత్తగూడం ఏరియా జనరల్ మేనేజర్ ఏం షాలేం రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ముందుగా కేక్ కట్ చేసి కొత్తగూడెం ఏరియాలో పనిచేయుచున్న క్రిస్టియన్ సహోదరులందరికీ, సెమి క్రిస్మస్ ప్రోగ్రాంలో పాల్గొన్న ఉద్యోగులందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ మన సింగరేణిలో మతసామరస్యానికి ప్రతీక అని, ఒకరిని ఒకరు గౌరవిస్తూ అన్ని మతాలు వారు అన్ని పండుగలను కలిసి జరుపుకునే సంప్రదాయం చాలా గొప్పదని ఇలా ప్రతి ఒక్కరూ ఒకరిని ఒకరు గౌరవించుకుంటూ సమిష్టి కృషి కృషితో మన కొత్తగూడెం ఎరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని రక్షణతో అధిగమించాలని కోరుకుంటున్నారని హాజరైన ఉద్యోగులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు ఇన్చార్జి ఏం. వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, ఏజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు,కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జై గట్టయ్య ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఎం.వి నరసింహారావు, డీజీఎం (ఐఈడి) ఎన్. యోహాన్, డీజీఎం (ఈ ఒఎం) జె. క్రిస్టఫర్ ఇతర విభాగాల అధిపతులు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో సర్పంచులు భాగస్వామ్యం కావాలి...

**అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తే గుర్తింపు**

**రాజకీయాల కతీతంగా సహకరిస్తా.**

**ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి.**



**నాగర్ కర్నూల్ డిసెంబర్ 22( స్కై న్యూస్)** ప్రపంచంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రభాగంలో నిలిపేందుకు గత రెండు సంవత్సరాలుగా రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగిస్తుందని అందులో భాగంగానే ఇటీవల సర్పంచులుగా ఎన్నికైన అందరూ బాధ్యతతో ప్రజాపాలనలో భాగస్వామ్యం కావాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి కోరారు సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో నూతన సర్పంచులుగా మరియు పాలకమండలిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న వారికి అభినందనలు తెలిపారు. మండల పరిధిలోని శ్రీపురం తూడుకుర్తి గుడిపల్లి గ్రామాలలో ఏర్పాటుచేసిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా పాలకవర్గం ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని నియోజకవర్గంలో వాటిని పరిష్కరించడమే లక్ష్యంగా అందరికీ అందుబాటులో ఉంటూ తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మహాత్మా గాంధీ కన్నా గ్రామ స్వరాజ్యాన్ని నియోజకవర్గంలో తీసుకువచ్చేందుకు నిర్విరామంగా కృషి చేయడం జరుగుతుందని విద్యా వ్యవసాయం వైద్య రంగాలపై దృష్టి సారించి గతంలో ఎన్నడు లేని విధంగా వేల కోట్ల రూపాయల నిధులను నియోజకవర్గానికి తీసుకురావడం జరిగిందని తెలిపారు. పాలకమండలి వెంటనే గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలను పరిశీలించి వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులు ముఖ్యమంత్రి మంత్రులు ఎమ్మెల్సీ సహాయ సహకారాలతో వాటిని పరిష్కరించుకుని గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని ఆయన ఆకాంక్షించారు. బాధ్యతతో పని చేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని అందరూ ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ గ్రామాలలో కూడా ప్రజాపాలనను తీసుకురావాలని ఆకాంక్షించారు శ్రీపురం గ్రామంలో గీతా నర్సింహారెడ్డి తూడుకుర్తి గ్రామంలో లక్ష్మీ కరుణాకర్ రెడ్డి గుడిపల్లి గ్రామంలో అశోక్ రెడ్డి సర్పంచులుగా ప్రమాణ స్వీకారం చేశారు విరిచే అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు ఈ సందర్భంగా పాలకమండలికి అధికారులు ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు

# పేట మండలంలో ఘనంగా పంచాయితీ పాలక వర్గాల ప్రమాణ స్వీకారం



**నారాయణపేట డిసెంబర్ 22: (స్కైన్యూస్)** నారాయణపేట మండలం లో నూతనంగా ఎన్నికైన పంచాయితీ సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డు సభ్యులు సోమవారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. మండలంలోని 28 గ్రామాల పంచాయితీ పాలక వర్గాలు ప్రమాణ స్వీకారం చేశారు. మండలంలోని అభంగాపూర్ సర్పంచ్ గా వి.రవికుమార్,అమిరెడ్డిపల్లి సర్పంచ్ గా లక్ష్మి, ఆంత్వార్ సర్పంచ్ గా రవళిక, అప్పక్పల్లి సర్పంచ్ గా అమ్మకోళ్ళ సుధాకర్ రెడ్డి. అపి రెడ్డి పల్లి సర్పంచ్ గా పోలీస్ వెంకట్ రెడ్డి,బండగొండ సర్పంచ్ గా జి.రామచంద్రయ్య,బాయిరంకొండ సర్పంచ్ గా రాధిక,బోయింపల్లి సర్పంచ్ గా వెంకటేష్,బోయిన్ పల్లి తాండా సర్పంచ్ గా లక్ష్మన్ నాయక్, బోమ్మన్ పాడ్ సర్పంచ్ గా జి.చంద్రకళ,చిన్న జత్రం సర్పంచ్ గా నదిమింటి జ్యోతి, ఎక్లాస పూర్ సర్పంచ్ గా చంద్ర శేఖర్ గౌడ్, జాజపూర్ సర్పంచ్ గా సంగీత, జాలాల్ పూర్ సర్పంచ్ గా మహా లింగప్ప,కొల్లంపలి సర్పంచ్ గా మనెమ్మ,కోట కొండ సర్పంచ్ గా వెంకట్ రాములు గౌడ్,లక్ష్మీపురం సర్పంచ్ గా మమత,లింగంపల్లి సర్పంచ్ గా భాగ్య, మీది టాండ సర్పంచ్ గా సోనూ బాయ్,మేక హనుమాన్ తాండా సర్పంచ్ గా శ్రీధర్,పెరపల్ల సర్పంచ్ గా ఎం.ఆంజనేయులు,పిల్లి గుంట్ల తాండా సర్పంచ్ గా రాథోడ్ సీతమ్మ, శ్యాసన్ పల్లి సర్పంచ్ గా శాంతమ్మ, షేర్ణపల్లి సర్పంచ్ గా అనురాధ,సింగారం సర్పంచ్ గా కే.నాగిరెడ్డి,తిర్మలపూర్ సర్పంచ్ గా లక్ష్మప్ప,ఊత కుంట తాండా సర్పంచ్ గా వెంకట్ నాయక్,వందర గుట్ట తాండా సర్పంచ్ గా రేణుక,ఆయ గ్రామాల ఉప సర్పంచ్ లు,వార్డు సభ్యులను లను ఆర్ ఓ లు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచ్ లు మాట్లాడుతు అందరి సహకారంతో గ్రామాలను అభివృద్ధి చేస్తామని అన్నారు. అభిమానులు,పార్టీల నాయకులు వారిని ఘనంగా సన్మానించారు.

# సీఎం పర్యటనకు భారీ భద్రతా ఏర్పాట్లు

**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**



**నారాయణపేట డిసెంబర్ 22:( స్కైన్యూస్)**నారాయణపేట జిల్లా కోస్గి పట్టణ కేంద్రానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఈ నెల 24న రానున్న నేపథ్యంలో, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్, డీఎస్పీ నల్లపు లింగయ్య, కోస్గి సీఐ సైదులు, ఎస్సై లు, రెవెన్యూ అధికారు లతో కలిసి కొడంగల్ రూట్ లోని లక్ష్మీ నరసింహ గార్డెన్స్ వద్ద భద్రత ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం కాన్వాయ్ రూట్, వీఐపీ పార్కింగ్, ప్రజ ప్రతినిధుల కోసం ఏర్పాటు చేస్తున్న పార్కింగ్, బారికేడింగ్, హెలీప్యాడ్ స్థలం, ప్రజాప్రతి నిధుల సన్మాన కార్యక్రమ వేదిక తదితర ప్రాంతాలను ఎస్పీ పరిశీలించి సంబంధిత అధికారులకు పలు భద్రత పరమైన సూచనలు చేశారు. సీఎం పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, శాంతియుత వాతావరణంలో కార్యక్రమం నిర్వహించేందుకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా కాన్వాయ్ రూట్ లో ట్రాఫిక్ నియంత్రణ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాల ఏర్పాటు, వీఐపీ మరియు పబ్లిక్ పార్కింగ్ ప్రాంతాల్లో క్రమబద్ధమైన నిర్వహణ చేపడుతున్నట్లు వెల్లడించారు. అలాగే ప్రజాప్రతినిధుల సన్మాన కార్యక్రమం జరిగే ప్రాంతంలో అదనపు పోలీసు బలగాలను మోహరించి, బారికేడింగ్ ద్వారా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు అమలు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమానికి వచ్చే ప్రజలు పోలీసు అధికారులకు సహకరించి, నిర్దేశించిన పార్కింగ్ స్థలాల్లోనే వాహనాలను నిలిపి, భద్రతా నిబంధనలను పాటించాలని ఎస్పీ కోరారు. జిల్లా పోలీసు యంత్రాంగం మొత్తం అప్రమత్తంగా ఉండి సీఎం పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ తెలిపారు. ఎస్పీ తో పాటు డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ సైదులు, ఎస్సై లు నరేష్, బాలరాజు, విజయ్ కుమార్, తహశీల్దార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కాకా వెంకటస్వామి సేవలు చిరస్మరణీయం



**అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హూల్ హక్**

**నారాయణపేట డిసెంబర్ 22: (స్కైన్యూస్)** మాజీ కేంద్ర మంత్రి, దివంగత నాయకులు గడ్డం వెంకటస్వా మి (కాకా) సేవలు చిరస్మరణీయం అని జిల్లా అదనపు ఎస్పీ రియాజ్ అన్నారు. సోమవారం ఆయన వర్ధంతి సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అదనపు ఎస్పీ మాట్లాడుతూ, కాకా వెంకటస్వామి కేవలం ఒక నాయకుడే కాదని, లక్షలాది మంది కార్మికుల, నిరుపేదల గొంతుకగా నిలిచిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఒక సాధారణ కార్మికుడి స్థాయి నుండి కేంద్ర మంత్రి స్థాయి వరకు ఎదిగిన ఆయన జీవితం నేటి తరం నాయకులకు, యువతకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ముఖ్యంగా పేదలకు గూడు కల్పించడం కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని, వేలాది మందికి విద్యను అందించడం ద్వారా సమాజంలో వెలుగులు నింపారని ఆయన వివరించారు. కార్మికుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలు చరిత్రలో నిలిచిపోతాయని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజ సేవలో ఆయన చూపిన చొరవను స్ఫూర్తిగా తీసుకుని బాధ్యతాయుతంగా మెలగడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ. నరసింహ, ఆర్ ఎస్సై లు శ్వేత, శిరీష, మద్దయ్య పోలీసు సిబంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన పదవి బాధ్యతలు చేపడుతున్న సర్పంచులు వార్డు సభ్యులకు శుభాకాంక్షలు

**తెలిపిన షాద్ నగర్ మాజీ శాసనసభ్యులు వై. అంజయ్య యాదవ్**



**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్, డిసెంబర్ 22 :-** రంగారెడ్డి జిల్లాలోని షాద్ గర్ నియోజకవర్గంలోని ఆయా గ్రామాలలో నూతనంగా సర్పంచ్, వార్డు సభ్యులుగా పదవి బాధ్యతలు స్వీకరించిన గ్రామాల సర్పంచులకు,ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గ్రామపంచాయతీలోని గ్రామ సచివాలయ కార్యాలయాల్లో నూతన సర్పంచులుగా పదవి స్వీకరణ ప్రమాణోత్సవ కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమని అభిప్రాయపడ్డారు గ్రామాల అభివృద్ధిలో ప్రధానపాత్ర గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులదేనని, ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులను సత్వరంగా సమకూర్చాలని ఈ సందర్భంగా సూచించారు గ్రామీణ ప్రాంత ప్రజలు ఎంతో నమ్మకంగా సర్పంచులుగా, వార్డు సభ్యులుగా ఎన్నుకున్నారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయొద్దని కోరారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్యన వారధిగా ఉంటూ గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని కోరారు నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతున్నానని అన్నారు రానున్న రోజుల్లో మంచి జరగాలని భగవంతుని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# ప్రజలకు అందించిన సేవలే శాశ్వతం

**పారదర్శకమైన పాలన అందించి ప్రజలమెప్పు పొందండి**

**బాధ్యతాయుతమైన పాలన అందిస్తేనే గుర్తింపు**

**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**

**పంచాయతీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ సభలో ఎమ్మెల్యే**

**చుంచుపల్లి డిసెంబర్22( స్కై న్యూస్)::** ప్రజాప్రతినిధులుగా ప్రజలకు అందించిన సేవలు, చేసిన అభివృద్ధి శాశ్వతంగా నిలిచివుంటాయన కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మండలంలో విద్యానగర్ గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి అయన ముఖ్య అతిధిగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ ప్రజలు ఎంతో నమ్మకంతో గెలిపించిన నూతన పాలకవర్గం, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేయాలన్నారు. పేదలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కృషి చేయాలని కోరారు. గ్రామంలో సామాజిక సమతుల్యత, ఐక్యతను కాపాడుకోవడం పాలకవర్గ బాధ్యత



అని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, పారిశుధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ప్రజలకు సేవ చేయాలనే తపనతో పని



చేస్తేనే ప్రజాప్రతినిధులకు శాశ్వత గుర్తింపు ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడటంలో పాలకవర్గం క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. గ్రామాభివృద్ధిలో రాజకీయాలకు తావులేకుండా అందరినీ కలుపుకొని ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సర్పంచి భూక్య శాంతి శ్రీ, ఉప సర్పచి వాసిరెడ్డి మురళి, నూతన వార్డు సభ్యులు, స్థానికులు, అధికారులు పాల్గొన్నారు.

## సర్పంచిగా ప్రమాణ స్వీకారం రోజే బోరు వేయించిన: సర్పంచ్ టి, శివకుమార్

చిన్నచింతకుంట మండల పరిధిలోని పర్దిపూర్ గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆశీస్సులతో గెలుపొందినందుకు సోమవారం గ్రామపంచాయతీ ముందు సర్పంచ్ గా వార్డు మెంబర్స్ గా ప్రమాణ స్వీకారం రోజే సొంత డబ్బులతో సందప్ప కాలనీ లో బోరు మోటార్కు పూజలు చేసి బోరు వేయించగా పుష్పాలంగా నీళ్లు వచ్చినట్లు గ్రామ సర్పంచ్ శివకుమార్ విలేకర్లకు తెలిపారు. అంతకుముందు ప్రాథమికోన్నత పాఠశాల మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థుల మధ్యలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ నేరేటి నరసింహారెడ్డి కాంగ్రెస్ వార్డు మెంబర్లు బోన్ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులను పాఠశాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఇచ్చిన మాట మేరకు గ్రామాన్ని ఒక్కటిగా అభివృద్ధి చేస్తానని మీడియా ముందు తెలిపారు. ప్రజలు గ్రామ సర్పంచ్ కు హర్షం వ్యక్తం చేశారు.





## సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేసిన గుమ్మడి కృష్ణవేణి

**నా గెలుపుకు కృషి చేసిన అందరికీ కృతజ్ఞతలుఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతా**

**బూర్గంపాడు డిసెంబర్ 22 (స్కై న్యూస్ ):**తాళ్ల గోమ్మూరు గ్రామ ప్రజలందరికి ధన్యవాదాలు తెలుపుతూ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన గుమ్మడి కృష్ణ వేణి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికలలో నన్ను నమ్మి నాకు ఓటు వేసినందుకు ప్రతీ ఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదాలని తాళ్ల గోమ్మూరు గ్రామపంచాయతీని అభివృద్ధి చేసి తెలంగాణలోని ఉత్తమ గ్రామపంచాయతీ గా తీర్చిదిద్దుతానని తెలియజేసిన నూతన సర్పంచ్ నా ఈ ప్రయాణం లో నాతో నడిచిన ప్రతీ



స్నేహితులకి గ్రామ యువకులకు కుటుంబ సభ్యులకి శ్రేయోభిలాషులకు కార్యకర్తలకి పేరు పేరున కృతజ్ఞతలు తెలియా చేసినా గుమ్మడి కృష్ణవేణి సర్పంచ్ తాళ్లగుమ్మూరు బర్గంపహాడ్ మండలం. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది అధికారులు ప్రజలు పాల్గొన్నారు

# లింగారెడ్డిగూడెంలో వైభవంగా ప్రమాణస్వీకార మహోత్సవం

ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డిగూడెం గ్రామంలో పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ నూతన పాలక మండలి సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార ఉత్సవం జరిగింది సర్పంచ్ గా ఎన్నికైన ఎంసీ ప్రవీణ్ కుమార్ (రాజు) ప్రమాణ స్వీకారం చేయగా, అనంతరం ఉప సర్పంచ్ గా ఎన్నికైన ఎర్రోళ్ల అశోక్ ఉప సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేశాడు. వార్డు సభ్యులుగా మేహరాజ్, మాధవి లత, గోదా లక్ష్మయ్య యాదవ్, రంగంపల్లి దీపిక వీరేష్ గౌడ్, ఎర్రోళ్ల మమత అరుణ్ కుమార్, వట్టెల మల్లేష్ యాదవ్, భీష్మ బలమని యాదయ్య, కొన్నింటి సాయిరాం, రంగంపల్లి శశాంకం గౌడ్ ఈ సందర్భంగా ప్రమాణస్వీకారం చేశారు. భారీ ఎత్తున జరిగిన ఈ ప్రమాణ స్వీకార మహోత్సవంలో



గ్రామ పెద్దలు మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్రోళ్ల సుజాత, లక్ష్మయ్య, మాజీ ఉప సర్పంచ్ నరేందర్ రెడ్డి, అప్పన్న గారి భాస్కర్ రెడ్డి, భూపతి రెడ్డి, రంగంపల్లి రమేష్ గౌడ్, ఫకీర్ భాష, లక్ష్మీకాంత్ రెడ్డి, ఖదీర్, గంటల శంకరయ్య, పరమేష్, రంగంపల్లి బాలరాజు గౌడ్, హరికృష్ణ యాదవ్, సామల వెంకటయ్య బక్కని శీను, ఎర్రోళ్ల రామకృష్ణ, బక్కని రమేష్, చంద్రశేఖర్, షాబాద్ శంకరయ్య,, బక్కని కృష్ణయ్య, దాదేమియా, సుధాకర్, లావని అశోక్, పక్కనే నరేష్, దేవా, అరుణ్ కుమార్, బస్తపురం అంజయ్య, బస్తాపురం రమేష్, వట్టెల యాదయ్య, చాకలి బాలయ్య, మైసయ్య, అక్బర్, బక్కని చైతన్య, మంగలి మల్లేష్ గోదా అంజయ్య ధనుంజయ సురేష్ గౌడ్ వివిధ యువజన సంఘాల నాయకులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## కొత్తగూడెం ఏరియా ఉత్తమ అధికారులు, ఎన్‌సిడబల్యూఏ ఉద్యోగులు వీరే

**కొత్తగూడెం డిసెంబర్ 22( స్కై న్యూస్):**సింగరేణి దినోత్సవ సందర్భంగా కొత్తగూడెం ఏరియాకు గాను ఉత్తమ అధికారి కేటగిరీ నందు జర్పలా లింగా, డివై ఎస్ఈ (ఈ ఉఎం) ఆర్.సి.హెచ్.పి,కానమళ్ళ శ్రావణ్ కుమార్, డిప్యూటీ మేనేజర్, పద్మావతి ఖని ఉత్తమ అధికారులుగా ఉత్తమ ఎన్‌సిడబల్యూఏ ఉద్యోగి కేటగిరీ నందు శెనిగరపు శంకర్, రిగ్ మెన్, పద్మావతి ఖని, జి. రాంబాబు, లారీ ముఖద్దం, ఆర్.సి.హెచ్.పి లను ఎంపిక చేయడం జరిగింది. వీరికి 23 డిసెంబర్ న కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయము నందు ఉదయం 9.30 గంటలకు జరుగు సింగరేణి దినోత్సవ వేడుకలలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు చేతుల మీదుగా సన్మానం జరుగును.




# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 17 మంది సర్పంచ్ లకు ఘన సన్మానం

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తూము.చౌదరి**

**లక్ష్మి దేవి పల్లి డిసెంబర్ 22( స్కై న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి. శ్రీనివాసరెడ్డి ఆశీస్సులతో, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి వ్యూహ చతురతతో మండల పరిధిలో మొత్తం 31 సర్పంచ్ స్థానాల్లో 17 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో గెలిచిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలిపి, శాలువాకప్పి ఘనంగా సత్కరించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తూము.చౌదరి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలిచిన వారందరూ రాజకీయాలకు అతీతంగా గ్రామ ప్రజల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని, అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలు అందేలా చూడాలని, గ్రామ ప్రజల హక్కులను అండగా నిలవాలని, ప్రజల



గుండెల్లో సిస్తిర స్థానం పొంది రానున్న ఏ ఎన్నికైలైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలిచే విధంగా పనిచేయాలని సూచించారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు



జేవిఎస్ చౌదరి, పెదబాబు, పూణెనీ. శ్రీనివాస్, మైనార్టీ జిల్లా కార్యదర్శి ఎండి . గౌస్ పాషా, గెలిచిన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలి

**బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అరవింద్ చారి.**

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 22( స్కై న్యూస్)** గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు నూతన సర్పంచ్ బంగారమ్మ కృషి చేయాలని బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అరవింద్ చారి కోరారు సోమవారం ప్రమాణ స్వీకారం చేసిన ఆమెను శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి చేపట్టే కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు



# సంతాపూర్ గ్రామ పంచాయితీ నూతన పాలక మండలి పండుగలా ప్రమాణ స్వీకారోత్సవ వేడుకలు

సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు ప్రమాణ స్వీకారం చేయించిన కేశంపేట్ మండల తహసిల్దార్ రాజేందర్ రెడ్డి.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలంలోని సంతాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవాలు పండుగలా నిర్వహించారు గ్రామ సర్పంచ్ బర్కం యాదయ్య, ఉప సర్పంచ్ బిజారం అంజయ్య, వార్డు సభ్యులకు కేశంపేట్ మండలం తాహసీల్దార్ సుధీర్ రెడ్డి ప్రమాణస్వీకారం చేయించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెటర్నరీ డాక్టర్ సబితా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఫీఖ్ అహ్మద్ పటేల్, ఉబెద్ పటేల్ హాజరయ్యారు ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులు మాట్లాడుతూ నూతన పాలక మండలికి శుభాకాంక్షలు తెలుపుతూ మన జాతిపిత మహాత్మా గాంధీ గారు కలలు గన్న గ్రామ స్వరాజ్యాన్ని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ఆచరిస్తూ గ్రామంలో త్రికరణశు




ద్ధితో పాలనను కొనసాగిస్తూ ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో బురమోని నరసింహ, పరిగి సురేందర్ రెడ్డి, ఎద్దు శేఖర్, వాడల అరుంధతి, కే. అంజయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ కే. రాజు, మాజీ ఉపసర్పంచ్ యాలాల యాదయ్య, ఎం శివకుమార్, జి. శ్రీరాములు, బురమోని శ్రీనివాస్ యాదవ్, సి హెచ్.



సాయికుమార్, దూలం రవీందర్, బి. విజయ్, ఎండి రసూల్, ఎండి. వాజీద్ రాఘవేందర్ గౌడ్, వాడల వెంకటయ్య, కిన్నరి రమేష్, ఎం. మల్లేష్, ఎల్ కృష్ణయ్య, యశ్వంత్, జి నారాయణ, ఎల్ ప్రణయ్ కుమార్, ఎండి. ఉస్మాన్ పుర ప్రముఖులు, తదితరులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## అట్టహాసంగా కోటకొండ సర్పంచ్ ప్రమాణ స్వీకారం...

**నారాయణపేట డిసెంబర్ 22: (స్కైన్యూస్)** నారాయణపేట మండలం కోటకొండ సర్పంచ్ వెంకట్ రాములు గౌడ్ ఉప సర్పంచ్ చెన్నప్ప యాదవ్ ,13 మంది వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం సోమవారం అట్ట హస్సంగా జరిగింది.గ్రామంలో ఊరేగింపు గా బాణాసంచ కాలుస్తూ పంచాయితీ కార్యాలయానికి చేరుకున్నారు.వారితో ఆర్ ఓ ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం వారిని మాజీ ఎంపిపి అమ్మకోల్ల శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపిటిసి కెంచే శ్రీనివాసులు,బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు వేపూర్ రాములు,నాయకులు పి. రాములు,వి ఏచ్ పి రాష్ట్ర కార్యదర్శి పి. బాల స్వామి,పార్టీ నాయకులు,అభిమానులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకట్ రాములు గౌడ్ మాట్లాడుతూ గ్రామాన్ని అందరి సహకారంతో అభివృద్ధి చేస్తానని పారదర్శక పాలన అందిస్తానని అన్నారు.



# కంది కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**కేస్‌నారాయణపేట డిసెంబర్ 22:( స్కైన్యూస్)**రైతులు నష్ట పోకుండా కంది కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని భారతీయ కిసాన్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. నారాయ ణపేట జిల్లాలో రైతులు కంది పంటలు కోస్తున్న సందర్భంగా రైతులు తమ కంది పంటని ప్రైవేట్ వ్యాపారస్తుల దగ్గర తక్కువ ధరకు అమ్ముకుంటు న్న సందర్భంగా ప్రభుత్వం రైతులను గుర్తించి వెంటనే నారాయణపేట జిల్లాలో ప్రభుత్వం ద్వారా మార్క్ ఫైడ్ ద్వారా



కందుల కొనుగోలు సెంటర్లు వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు.ఈ మేరకు నారాయణపేట మండల తహసీల్దార్, నారాయణపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి,జిల్లా కోశాధికారి రంగారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆకుల వెంకటప్ప, పట్టణ ఉపాధ్యక్షులు తంగా విశ్వనాథ్ రెడ్డి, గొడుగు లక్ష్మీనారాయణ, పట్టణ కార్యదర్శి అంజి యాదవ్, మండల ఉపాధ్యక్షులు కాట్రే నరసింహులు, తదితర రైతులు పాల్గొన్నారు.

# సమీకృత పాఠశాలలు.. కావాలి ప్రగతికి ప్రతీకలు



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కార్యక్రమం ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ స్థాపన. రాష్ట్రంలో దాదాపు ముప్పై సమీకృత పాఠశాలల నిర్మాణానికై మంత్రులు శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో రంగారెడ్డి జిల్లాలోని కొందుర్గ్ గ్రామంలో శంకుస్థాపన చేశారు. ఈ సమీకృత పాఠశాలల నిర్మాణం పూర్తి అయితే విద్యారంగంలో తెలంగాణ ఒక గొప్ప మైలు రాయిని దాటినట్టే.. విద్యార్థులను విడదీసి విద్యా బోధన చేయడం ద్వారా వారిలో ఒకరకమైన అనారోగ్య విత్తనాన్ని నాటడం జరిగింది. అలా కాకుండా ధనిక, బీద, కుల వివక్ష లేకుండా అందరికీ సమాన విద్యా అవకాశాలు కల్పించి ఉంటే ఈ పాటికి అందరూ సమానమనే భావం పురుడుపోసుకునేది. ఇప్పటికైనా ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నం చేయడం ముదావహం. తెలంగాణ ప్రభుత్వం సంకల్పించిన ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఇంటిలెక్చువల్ స్కూల్స్ కావాలి. అందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడ్జెట్లో తగిన నిధులు కేటాయించి భావి భారత యువతకు బంగారు భవిష్యత్‌ను ఇవ్వాలి. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి నేటి వరకు విద్యారంగంలో అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చుకుంటే మన దేశం గణనీయమైన ప్రగతి సాధించలేదనే చెప్పాలి. మనకన్నా చిన్న దేశాలైన ఫిన్లాండ్, దక్షిణ కొరియా, జపాన్, డెన్మార్క్ అత్యుత్తమ విద్యను అందిస్తున్నాయి. అక్కడ అందరికీ సమాన అవకాశాలున్నాయి. మన దేశంలో ప్రభుత్వ పాఠశాలలు ఉనికిలోకి వచ్చాక ప్రభుత్వాలు విద్య అందరికీ అందుబాటులో తేవాలనే సంకల్పంతో గిరిజన, ఎస్సీ, ఎస్టీ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు స్థాపించారు. ఈ విధమైన వర్గీకరణతో పాఠశాలలు నిర్మించడం వల్ల మంచి కన్నా చెడే జరిగింది అని చెప్పవచ్చు. భారత దేశం కేవలం వివిధ రాష్ట్రాలు గానే కాకుండా ప్రజలు కుల, మతాలు ప్రాతిపదికగా విభజించబడింది. ప్రభుత్వాలు కుల మతాలకు అతీతంగా వ్యవహరించాల్సింది పోయి కుల మతాలను ప్రోత్సహిస్తూ పోషిస్తున్నాయి. తద్వారా కుల మత వ్యవస్థ మరింత వేళ్ళూనుకుంటుంది. విద్యార్థి దశలోనే వారి లేత మనస్సులో ఒక విధమైన వివక్ష, వేర్పాటువాదం బీజం వేస్తుంది. బీద, ధనిక అనే భావం ఏర్పడుతుంది. విద్యార్థులను విడదీసి విద్యా బోధన చేయడం ద్వారా వారిలో ఒకరకమైన అనారోగ్య విత్తనాన్ని నాటడం జరిగింది. అలా కాకుండా ధనిక, బీద, కుల వివక్ష లేకుండా అందరికీ సమాన విద్యా అవకాశాలు కల్పించి ఉంటే ఈ పాటికి అందరూ సమానమనే భావం పురుడుపోసుకునేది. ఇప్పటికైనా ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నం చేయడం ముదావహం. అయితే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఈ ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు సమాన అవకాశాలు ఉంటాయి అని చెప్పారు. కానీ ఆ పాఠశాలల్లో అందరికీ సమాన హక్కులు అవకాశాలు ఉండాలి. అగ్ర వర్ణ (%ఖీజ%) లేదా ఇతర కులాలకు (%ూజ%)కూడా అంతే అవకాశం కల్పించాలి. విద్యను అభ్యసించడానికి బీదరికం, కులం అడ్డుగోడలు కారాదు. ఇప్పుడున్న %ూజ, ూ, దీజ% ల హాస్టళ్లు, పాఠశాలలు క్రమేపి పేర్లు మార్చి ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌గా మార్చి అందరికీ సమాన స్థాయిలో అవకాశాలు కల్పించాలి. కులం, మతం, బీదరికం, ధనికం అనే వివక్షలేని విద్యను అందించాలి.

## ఏడాది పెరిగిన నేరాలు

**హైదరాబాద్, డిసెంబర్ 22:**రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 2025 సంవత్సరంలో నేరాలు పెరిగాయని సీపీ సుధీర్ బాబు వెల్లడించారు. 2024 సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది నేరాల సంఖ్య పెరిగిందని ఆయన తెలిపారు. 2024లో 28,626 కేసులు నమోదు కాగా, 2025లో 33,040 కేసులు నమోదైనట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సంవత్సరం 579 కిడ్నాప్ కేసులు... 1,224 పోక్సో కేసులు... 73 హత్యలు... 330 అత్యాచారాలు నమోదయ్యాయి.మహిళలపై నేరాలు గత ఏడాదితో పోలిస్తే 4 శాతం పెరిగినట్లు ఆయన తెలిపారు. ఈ ఏడాది రూ.20 కోట్ల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. డ్రగ్స్ కేసుల్లో మొత్తం 668 మంది నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. కమిషనరేట్ పరిధిలో ఈ ఏడాది 21,056 కేసులను పరిష్కరించినట్లు సీపీ తెలిపారు. 12 కేసుల్లో దోషులకు 20 ఏళ్ల జైలు శిక్ష పడిందన్నారు.సైబర్ నేరాలకు పాల్పడిన వారిపై 3,734 కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. 6,188 మంది సైబర్ నేరగాళ్లను అరెస్టు చేశామని అన్నారు. సైబర్ క్రైమ్ బాధితులకు రూ.40.10 కోట్లను రిఫండ్ చేసినట్లు వెల్లడించారు. డ్రగ్స్ రవాణా చేస్తున్న 495 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. ఇందులో తెలంగాణకు చెందిన వారు 322 మంది, ఇతర రాష్ట్రాల వారు 172 మంది, ఒక విదేశీయుడు ఉన్నట్లు తెలిపారు.

## లవర్ మోసం తట్టుకోలేక ఆత్మహత్య

**హైదరాబాద్, డిసెంబర్ 22:** ప్రేమించిన వ్యక్తి పెళ్లికి నిరాకరించాడని బాధతో హైదరాబాద్ శివారులో విద్యార్థి ఆత్మహత్య చేసుకుంది. బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్న తమ కుమార్తె మరణాన్ని ఆ తల్లిదండ్రులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ మధ్య పోలీసుల వరకు వీళ్ల పంచాయితీ వెళ్లింది. ఇప్పుడు ఏకంగా కుమార్తె తమ కళ్ల ముందు లేకపోయే సరికి తట్టుకోలేకపోతున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా రాచకొండ కమిషనరేట్ మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటు చోటుచేసుకుంది. మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆల్మాస్‌గూడ ఎస్ఎస్ఆర్ నగర్ కాలనీలో ప్రేమ విఫలమై విహారిక అనే యువతి ఆత్మహత్య చేసుకుంది. అంబాదళ అశోక్,రూపకు ఇద్దరు పిల్లలు. అందులో ఒకరైన విహారిక బీటెక్ మూడో సంవత్సరం చదువుతోంది. స్థానికంగా ఉండే జై కిషోర్‌ను కొన్ని సంవత్సరాలుగా విహారిక ప్రేమిస్తున్నారు. అతను కూడా ఓకే చెప్పాడు. ఇన్ని రోజులు సాఫీగా సాగిన ప్రేమ కథలో చీలకలు వచ్చాయి. ఈ నెల 17న ఇద్దరూ కనిపించకుండా పోయారు. కంగారుపడిన విహారిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసుగా నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. ఒకరు రోజు తర్వాత అంటే డిసెంబర్ 18న ఇద్దరూ ఇంటి దగ్గర ప్రత్యక్షమయ్యారు. విహారికను తీసుకొచ్చిన కిషోర్ ఇంట్లో అప్పగించాడు. ప్రేమ గురించి తెలిసిన ఆమె తల్లిదండ్రులు పెళ్లి ప్రస్తావన తీసుకొచ్చారు. వద్దని కిషోర్ అన్నట్టు సమాచారం. తాను మోసపోయినట్టు భావించిన విహారిక బ్రేకప్ తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుంది.విషయాన్ని తెలుసుకున్న పోలీసులు విహారిక ఇంటికి వచ్చారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కళ్లముందే ఆడుతూపాడుతూ తిరిన కుమార్తె ఇలా ఆత్మహత్య చేసుకోవడాన్ని కన్నవాళ్లు తట్టుకోలేకపోతున్నారు.

## భారతీయతకు నిలువుటద్దం చీర కట్టు

అనాదిగా భారత ఉపఖండ సాంస్కృతిక వారసత్వానికి, నేతన్నల హస్తకళా నైపుణ్య వికాసానికి పెట్టింది పేరు మహిళలు ధరించే సప్తవర్ణాల చీర. ఎలాంటి కుట్లు లేకుండా పొడవైన పలు అద్భుత డిజైన్లతో చీరను మహిళలు నడుం చుట్టు ధరించి, కొంగును భుజాన వేసుకొని చక్కటి సింగులతో కాళ్ల వరకు వేలాడే విధంగా బొడ్లో చెక్కుకుని, శరీరానికి హత్తుకునే విధంగా జాకెట్ ధరించి మహిళల అందాలను ద్విగుణీకృతం చేసే చీర మన భారతీయతకు మరుపురాని చిహ్నం. చీర కట్టు, నుదుటిన బొట్టు, కళ్లకు కాటుకతో భారతీయత ఉట్టిపడే సనాతన సాంప్రదాయం మన స్త్రీ సమాజానికే వన్నె తెచ్చి పెడుతున్నది. ఇండస్ వ్యాలీ సంస్కృతిగా క్రీస్తుకు పూర్వం 2,800 – 1,800 కాలంలో ప్రారంభంపైన చీర కట్టు నేటికీ అంతే ఆదరణను కలిగి ఉంటున్నది. నవ్య చీరల రూపం క్రీ పూ 300ల్లో రావటం, క్రీ శ 1200ల్లో చీరలు నేత సంబంధిత పరిశ్రమలు ఏర్పడడం, బ్రిటీష్ పాలన సమయంలో 1600–1940ల్లో చీరలకు ఆధునిక రూపం ఇవ్వడం, 1950ల్లో సినిమాల ద్వారా చీర కట్టు ప్రచారం కావడం, 2015 నుంచి "అంతర్జాతీయ చీరల దినోత్సవం (ఇంటర్నేషనల్ సారీ డే)" నిర్వహించుకోవడం జరుగుతోంది. మహిళలు చీరలను దాదాపు 80 రకాలుగా ధరించడం గమనిస్తున్నాం. ఇండియాతో పాటు పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్ లాంటి దేశాల్లో చీరలను ధరించడం మన మహిళలకు అలవాటుగా మారింది. చీర కట్టులో మహిళలు అందంగా కనిపించడం, చీరలు స్త్రీ సమాజ చిహ్నాలుగా మారడం గమనిస్తున్న ప్రపంచ మానవాళి ప్రతి ఏట 21 డిసెంబర్‌న "అంతర్జాతీయ చీరల దినోత్సవం (ఇంటర్నేషనల్ సారీ డే)" పాటించడం ఆనవాయితీగా మారింది. ఆధునిక డిజిటల్ యుగంలో చక్కటి అంచుల రంగులు/డిజైన్‌లో తో ఆర్గాంజా చీరలు, బోల్డ్ నియాన్ చీరలు, బెనారస్ చీరలు, బార్డర్‌లెస్ చీరలు, టిష్యూ చీరలు, పస్టేల్ సెక్విన్ చీరలు, 3డి బొమ్మలు కలిగిన చీరలు, టస్సర్ చీరలు, ఇక్కత్ చీరలు, చందేరీ చీరలు, పైథాన్ చీరలు, పటోలా చీరలు, భుజ్ బంధనీ చీరలు, మెటాలిక్ చీరలు, జిమ్మీ ఛూ చీరలు, వెల్వెట్ చీరలు లాంటి డిజైనర్ సారీస్‌ను మహిళలు మక్కువతో ధరించడం చూస్తున్నాం. ఏపీలోని వెంకటగిరి పట్టణం చేనేత వస్త్ర నైపుణ్యాలకు వెంకటగిరి సిల్క్ చీరలు ప్రసిద్ధి చెందినవి. అదే విధంగా తెలుగు రాష్ట్రాల మహిళల మన్ననలు పొందిన చీరల్లో ఉప్పాడ పట్టు, పోచంపల్లి, గద్వాల్, కంచి కలంకారి, ఇక్కత్, ధర్మవం, హాండ్ ప్రింట్, మైసూర్ సిల్క్, చెట్టినాడ్, కసవు, మంగళగిరి, కంచీవరం లాంటి అనేక రకాలు ఉన్నాయి. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా "ఆర్థికాభివృద్ధి, జీవనోపాధి, సాంస్కృతిక పరిరక్షణ"లో భాగంగా మన వస్త్రాలంకరణల సంరక్షణకు పెద్ద పీట వేయడం జరిగింది. అందమైన, ఆకర్షణీయమైన డిజైన్లతో చీరల ఉత్పత్తులు కొత్త పుంతలు తొక్కడానికి కారణమైన నేతన్నల హస్తకళా నైపుణ్యాలను ప్రశంసిస్తూ, చీర కట్టు ఆచారాన్ని కొనసాగిస్తూ, మహిళలు/బాలికలు మనదైన చీర కట్టుకు పట్టం కట్టి తమ సౌందర్యాలను పలు రెట్లు పెంచుకోవాలని కోరుకుందాం, గౌరవానికి ప్రతీకలుగా చీర కట్టును ప్రోత్సహిద్దాం.

## చింతగూడెం నూతన సర్పంచ్ గా తగుళ్ల అంజయ్య ప్రమాణ స్వీకారం..

**తగుళ్ల అంజయ్య అనే నేను..**



చింతగూడెం గ్రామపంచాయతీ రెండవ సర్పంచ్ గా తగుళ్ల అంజయ్య ప్రమాణం స్వీకారం...

నిరంతరం గ్రామ అభివృద్ధికై కృషి చేస్తా..

గ్రామంలో ప్రతి సమస్యను పరిష్కరిస్తాం..

విద్య ,వైద్యం మరియు వ్యవసాయ రంగాలపై దృష్టి..





**గ్రామ ప్రజలను ఉద్దేశించి సర్పంచ్ ప్రసంగం...**

గౌరవనీయులైన పెద్దలకు, నా తోటి గ్రామస్తులకు, అక్కాచెల్లెళ్లకు మరియు యువతీ యువకులకు నమస్కారం. ముందుగా, నాపై నమ్మకం ఉంచి, నన్ను చింతగూడెం గ్రామ సర్పంచ్‌గా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికీ పేరుపేరునా నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఈ రోజు నేను తీసుకున్న ఈ ప్రమాణం కేవలం ఒక పదవి కాదు, మన గ్రామాభివృద్ధి కోసం నేను తీసుకున్న ఒక బాధ్యత.

**మన గ్రామం – మన అభివృద్ధి:**

తగుళ్ల అంజయ్య అనే నేను, మీలో ఒకడిని. మీ కష్టసుఖాలు తెలిసిన వాడిని. మన గ్రామంలో ఉన్న సమస్యలన్నింటినీ ఒక్కొక్కటిగా పరిష్కరించడమే నా మొదటి ప్రాధాన్యత.

**పారిశుధ్యం:** మన గ్రామాన్ని స్వచ్ఛమైన గ్రామంగా తీర్చిదిద్దుకుందాం.

విద్య మరియు ఆరోగ్యం: బడుల్లో వసతులు, స్థానిక వైద్య సౌకర్యాల మెరుగుదలకు కృషి చేస్తాను.

రైతు సంక్షేమం: మన రైతన్నలకు సాగునీరు, ఇతర ప్రభుత్వ పథకాలు సకాలంలో అందేలా చూస్తాను.

**అందరి సహకారం అవసరం:**

అభివృద్ధి అనేది ఒక్కరితో సాధ్యం కాదు. పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా మనమంతా 'చింతగూడెం బిడ్డలం' అనే భావనతో కలిసి పని చేద్దాం. మీ సలహాలు, సూచనలు నాకు ఎంతో ముఖ్యం. ఏ చిన్న సమస్య ఉన్నా మీరు నేరుగా నన్ను సంప్రదించవచ్చు.

**ముగింపు:**వచ్చే ఐదేళ్లలో నేను మన గ్రామం కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని తెలియజేస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మరోసారి ధన్యవాదాలు.






**అనుముల డిసెంబర్ 22: (స్త్రైన్యూస్)** నల్లగొండ జిల్లా అనుముల మండలం చింతగూడెం గ్రామ పాలక వర్గం సోమవారం కొలువుదిరింది. నేడు రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీలకు నూతన పాలకులు ప్రమాణం చేశారు. దీనిలో భాగంగా చింతగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ గా తగుళ్ళ అంజయ్య ప్రమాణం చేశారు. ఉప సర్పంచ్ నామ సైదులు మరియు వార్డు సభ్యులు కూరాకుల వెంకటేశ్వర్లు ,కూరాకుల రమేష్ కూరాకుల, రామలింగయ్య మిగతా వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ న్యాయవాది ముప్ప అరుణ్ కుమార్ పాల్గొని వారిని ఘనంగా సత్కరించారు. అదేవిధంగా గ్రామ కార్యదర్శి సంతోష్ రెడ్డి నూతన పాలకవర్గాన్ని సత్కరించారు. తదుపరి గ్రామ పెద్దలు యువకులు, మహిళలు భారీగా సత్కారాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యామ్, చల్లా మధుసూదన్ రెడ్డి, కూరాకుల వెంకటేశ్వర్లు, పిల్లి వెంకట్ కదిర కొండల్ కూరాకుల రాజు, నల్లమోతు బాలయ్య తదితరులు కూరాకుల నరసింహ, వస్తాపూరి శ్రీను, యువకులు తదితరులు పాల్గొన్నారు.



వార్తాతరంగాలు

మంగళవారం 23 డిసెంబర్ 2025

# కిడ్నీల్లో రాళ్లను పిప్పిచేసే దివ్యౌషధం

కిడ్నీలో రాళ్లకు మూల కారణం యూరిక్ యాసిడ్ పెరుగుదల. దీనిని సకాలంలో నియంత్రించకపోతే, ఇది ఆర్థరైటిస్, డయాబెటిస్, కీళ్ల నొప్పులు, వాపు వంటి అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. అయితే, కిడ్నీలో రాళ్ల కిడ్నీ వైఫల్య ప్రమాదాన్ని పెంచుతాయి. ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఉరుకులు పరుగుల జీవితంలో ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. అలాంటి సమస్యల్లో మూత్రపిండాల్లో రాళ్లు ఒకటి.. కిడ్నీలో రాళ్లకు మూల కారణం యూరిక్ యాసిడ్ పెరుగుదల.. దీనిని సకాలంలో నియంత్రించకపోతే, ఆర్థరైటిస్, డయాబెటిస్, కీళ్ల నొప్పులు, వాపు వంటి అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. కిడ్నీలో రాళ్లు మూత్రపిండాల వైఫల్య ప్రమాదాన్ని పెంచుతాయి. అందువల్ల, యూరిక్ యాసిడ్‌ను నియంత్రించడం చాలా ముఖ్యం. మందులతో పాటు, కొన్ని ఆయుర్వేద మూలికలతో.. మీ ఆహారంలో కొన్ని మార్పులు చేయడం ద్వారా యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించవచ్చని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. అలాంటి ఒక ఆయుర్వేద మూలిక తిప్పతీగ. దీనిని ఆయుర్వేదంలో అమృతవల్లిగా పేర్కొంటారు.. ఈ తిప్పతీగ ఆకులు, వేర్లు అనేక వ్యాధులను నయం చేయడంలో ప్రభావవంతంగా ఉంటాయి.. తిప్పతీగను ఆయుర్వేద మందులలో విస్తృతంగా ఉపయోగిస్తారు. మీరు యూరిక్ యాసిడ్ సమస్యలతో పోరాడుతుంటే దీని ఆకులు, వేర్లు ప్రయోజనకరంగా ఉంటాయి. తిప్పతీగలో యాంటీఆక్సిడెంట్లు, శోథ నిరోధక లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. జలుబు, దగ్గు వంటి శ్వాసకోశ సమస్యలను తగ్గించడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో, మధుమేహం %-% గుండె జబ్బులను నియంత్రించడంలో ఇది సహాయపడుతుందని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు.





# ఈ వ్యక్తులకు వంకాయ విషమే!

వంకాయను కూరగాయల రాజు’ అని పిలుస్తారు. ఫైబర్, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే వంకాయను ప్రపంచవ్యాప్తంగా రకరకాల వంటకాల్లో వాడుతుంటారు. కానీ, ఎంత పోషక విలువలు ఉన్నా.. వంకాయ అందరికీ మంచిది కాదు. దీనిలోని కొన్ని సమ్మేళనాలు కొంతమందిలో అలర్జీలు లేదా ఇతర ఆరోగ్య సమస్యలను ప్రేరేపించే అవకాశం ఉంది. కిడ్నీ స్టోన్స్ ఉన్నవారు: వంకాయలో ఆక్సలేట్లు మితంగా ఉంటాయి. మూత్రపిండాల్లో రాళ్ల సమస్యతో బాధపడేవారు వీటిని ఎక్కువగా తీసుకుంటే, రాళ్లు ఏర్పడే ప్రక్రియ వేగవంతం అవుతుంది. కిడ్నీ సమస్యలు ఉన్నవారు వంకాయను ఉడకబెట్టడం లేదా ఆవిరిపై ఉడికించడం వంటి పద్ధతుల ద్వారా ఆక్సలేట్ స్థాయిలను తగ్గించి తినవచ్చు. రక్తహీనత ఉన్నవారు: వంకాయ తొక్కలో నాసునిన్ అనే యాంటీ ఆక్సిడెంట్ ఉంటుంది. ఇది శరీరంలోని ఐరన్‌తో బంధాన్ని ఏర్పరుస్తుంది. దీనివల్ల శరీరం ఐరన్ గ్రహించే సామర్థ్యం తగ్గుతుంది. రక్తహీనతతో బాధపడేవారు వంకాయను అతిగా తింటే ఐరన్ లోపం మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉంది. అలర్జీలు – నైట్ షేడ్: వంకాయ నైట్ షేడ్ కుటుంబానికి చెందిన కూరగాయ. టమోటాలు, బంగాళాదుంపలు పడని వారు వంకాయకు కూడా దూరంగా ఉండాలి. దీనివల్ల చర్మంపై దద్దుర్లు, తలనొప్పి లేదా జీర్ణ సమస్యలు తలెత్తవచ్చు. జీర్ణసమస్యలు: వంకాయలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది సాధారణంగా మంచిదే అయినా ఇరిటబుల్ బవెల్ సిండ్రోమ్ లేదా సున్నితమైన జీర్ణ వ్యవస్థ ఉన్నవారికి ఇది కడుపు ఉబ్బరం, గ్యాస్ లేదా అసౌకర్యాన్ని కలిగిస్తుంది. కీళ్ల నొప్పులు, ఆర్థరైటిస్: నైట్ షేడ్ కూరగాయలు ఆర్థరైటిస్ ఉన్నవారిలో వాపును, నొప్పులను పెంచుతాయని కొందరు నిపుణులు భావిస్తారు. శాస్త్రీయంగా పూర్తి ఆధారాలు లేకపోయినా వంకాయ తిన్నప్పుడు నొప్పులు పెరుగుతున్నాయని గమనిస్తే వాటిని మానుకోవడం మంచిది. తక్కువ రక్తపోటు : వంకాయ సహజంగా రక్తపోటును తగ్గిస్తుంది. ఇప్పటికే లో–బీపీతో బాధపడేవారు వంకాయను అధికంగా తీసుకుంటే రక్తపోటు మరింత తగ్గి నీరసం, తలతిరగడం వంటి సమస్యలు రావచ్చు. గర్భిణీ స్త్రీలు: కొన్ని సాంప్రదాయక నమ్మకాల ప్రకారం.. వంకాయ గర్భాశయ సంకోచాలను ప్రేరేపిస్తుందని అంటారు. దీనిపై శాస్త్రీయ ఆధారాలు తక్కువగా ఉన్నప్పటికీ, గర్భిణీలు వంకాయను మితంగా తీసుకోవడం లేదా వైద్యుల సలహా పాటించడం ఉత్తమం. జాగ్రత్తలు – సూచనలు: వంకాయను వేయించడం కంటే గ్రిల్ చేయడం లేదా బేకింగ్ చేయడం ఆరోగ్యకరం. వంకాయను కాల్షియం అధికంగా ఉండే ఆహారాలతో కలిపి తీసుకోవడం వల్ల ఆక్సలేట్ శోషణ తగ్గుతుంది. వంకాయ చాలా మందికి మేలు చేసే కూరగాయే, కానీ మీ శరీర తత్వాన్ని బట్టి అది ఎలా స్పందిస్తుందో గమనించడం ముఖ్యం.

# నాలుకలోనే ఆరోగ్య రహస్యాలు



మీ నాలుక రంగు మీ అంతర్గత ఆరోగ్యం గురించి చాలా విషయాలు చెబుతుంది. గులాబీ రంగు ఆరోగ్యకరమైన నాలుకను సూచిస్తే, తెల్లటి పూత, ఎరుపు, పసుపు, ఊదా లేదా ముదురు రంగులు వివిధ ఆరోగ్య సమస్యలకు సంకేతాలు కావచ్చు. విటమిన్ లోపాలు, ఇన్ఫెక్షన్లు, కామెర్లు లేదా గుండె సంబంధిత సమస్యలను నాలుక రంగు మార్పులు ప్రతిబింబిస్తాయి. మనం ఏదైనా అనారోగ్యంతో ఆసుపత్రికి వెళ్లినప్పుడు వైద్యులు మొదట మన నాలుకను చూపించమని అడుగుతారు. ఎందుకంటే, మన శరీరంలోని అంతర్గత ఆరోగ్య స్థితిని ప్రతిబింబించే అద్దం వంటిది మన నాలుక. సాధారణంగా ఆరోగ్యవంతుల నాలుక గులాబీ రంగులో, కొద్దిగా తేమగా ఉంటుంది. అయితే ఈ రంగులో మార్పులు వస్తే అవి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు సంకేతమని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. తెల్లటి పూత: నాలుకపై తెల్లటి పొరలా ఏర్పడితే అది బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ లేదా నోటి పరిశుభ్రత సరిగా లేకపోవడాన్ని సూచిస్తుంది. పిల్లలు, వృద్ధులు, మధుమేహం లేదా ఊపిరితిత్తుల వ్యాధి ఉన్నవారిలో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. ఒక్కోసారి యాంటీబయాటిక్స్ వాడకం వల్ల కూడా ఇలా జరగవచ్చు. పసుపు రంగు: నాలుక పసుపు రంగులోకి మారితే అది కామెర్లు లేదా మధుమేహానికి ప్రాథమిక సంకేతం కావచ్చు. నోటి పరిశుభ్రత లోపించడం వల్ల కూడా ఇలా జరుగుతుంది. ఊదా రంగు: నాలుక ఊదా రంగులో కనిపిస్తే అది గుండె సంబంధిత సమస్యలు లేదా శరీరంలో రక్త ప్రసరణ సరిగా జరగడం లేదని అర్థం. ముదురు రంగు లేదా నలుపు: బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ ఎక్కువగా ఉన్నప్పుడు లేదా ధూమపానం, మాదకద్రవ్యాల వ్యసనం ఉన్నవారిలో నాలుక ముదురు రంగులోకి మారుతుంది. గోధుమ రంగు: నాలుక గోధుమ రంగులో ఉంటే అది శరీరంలో ఐరన్ లోపాన్ని సూచిస్తుంది. నారింజ రంగు: నోరు పొడిబారడం, అపరిశుభ్రత వల్ల నాలుక నారింజ రంగులో కనిపిస్తుంది. నాలుక రంగులో మార్పు అనేది కేవలం తాత్కాలికం కావచ్చు. కానీ ఈ క్రింది లక్షణాలు ఉంటే మాత్రం అశ్రద్ధ చేయకూడదు..నాలుక రంగు మార్పు రెండు వారాల కంటే ఎక్కువ కాలం కొనసాగడం.రంగు మార్పుతో పాటు జ్వరం, గొంతు నొప్పి లేదా కడుపు నొప్పి ఉండటం.నాలుకపై వింతైన మచ్చలు లేదా నొప్పి కలగడం. జీర్ణ సమస్యలు, అధిక ఒత్తిడి, కొన్ని రకాల క్యాన్సర్ల లక్షణాలు కూడా నాలుకపైనే మొదట కనిపిస్తాయి. అందుకే ప్రతిరోజూ పళ్లు తోముకునే సమయంలో నాలుకను కూడా శుభ్రం చేసుకోవడం అలవాటు చేసుకోవాలి. ఏదైనా అసాధారణ మార్పు కనిపిస్తే వెంటనే వైద్య సలహా తీసుకోవడం ఉత్తమం.

# మునగ మంచిది అనుకుంటే ముంచేస్తుంది



మునగకాయలు విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లతో నిండిన ఆరోగ్యకరమైన ఆహారం. ఇవి జీర్ణక్రియ, రోగనిరోధక శక్తిని పెంచుతాయి. అయితే, గర్భిణీలు, తక్కువ రక్తపోటు ఉన్నవారు, దీర్ఘకాలిక జీర్ణ సమస్యలు లేదా అధిక రక్తస్రావం ఉన్న మహిళలు మునగకాయలను దూరంగా ఉంచాలి. దీని వేడి స్వభావం, అధిక ఫైబర్ కొన్ని ఆరోగ్య పరిస్థితులకు ప్రతికూల ప్రభావాలను కలిగిస్తుంది. మునగ మంచిది అనుకుంటే ముంచేస్తుందని తెలుసా..? వీళ్లు అసలు ముట్టనే కూడదట..! మునగకాయల్లో ముఖ్యమైన విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉంటాయి. ఇవి రోజువారీ భోజనాలలో భాగంగా చేస్తాయి. మునగ అని కూడా పిలిచే డ్రమ్ స్టిక్.. దాదాపు అన్ని కాలాల్లో లభిస్తుంది. దీని రుచి, ఆరోగ్య ప్రయోజనాల కారణంగా కూరలు, సూప్లు, సాంప్రదాయ వంటల్లో ఉపయోగిస్తారు. మునగ ఆకులు, కాయల్లో సహజంగా ప్రోటీన్ ఉంటుంది. ఇవి పోషకాహారాన్ని పెంచడానికి విలువైనవి. వాటి వినియోగం మొత్తం ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. మునగ కాయలు జీర్ణక్రియ, రోగనిరోధక శక్తి, మంటల సమస్యలకు మేలు చేస్తాయి. వాటి ఔషధ విలువ వాటిని సహజ ఆరోగ్య ప్రయోజనాల వల్ల ఎక్కువగా తీసుకుంటారు. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నప్పటికీ.. మునగకాయలు కొందరు వ్యక్తులకు హానికరంగా ఉండవచ్చు. దాని శక్తివంతమైన లక్షణాలు ఒకరి ఆరోగ్య పరిస్థితిని బట్టి ప్రతికూల ప్రతిచర్యలను కలిగిస్తాయని మీకు తెలుసా..? గర్భిణీ స్త్రీలు మునగను తీసుకోకూడదని సలహా ఇస్తారు. ఎందుకంటే ఇది శరీరానికి వేడిని కలిగిస్తుందని నమ్ముతారు. ఈ వేడి ప్రభావం గర్భధారణ సమయంలో అసౌకర్యం లేదా సమస్యలను కలిగిస్తుంది. పీరియడ్స్లో రక్తస్రావం ఎక్కువగా ఉన్న మహిళలు మునగకాయకు దూరంగా ఉండాలి. దాని వేడి స్వభావం రక్తస్రావాన్ని మరింత పెంచి బలహీనత లేదా అసౌకర్యానికి దారి తీయవచ్చు. మునగకాయలు సహజంగా రక్తపోటును తగ్గిస్తాయి. ఇప్పటికే తక్కువ రక్తపోటుతో బాధపడుతున్న వారి పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారవచ్చు. మైకం లేదా అలసట వంటి లక్షణాలు తీవ్రమవుతాయి. దీర్ఘకాలిక జీర్ణ సమస్యలు ఉన్నవారు మునగకాయలను పరిమితం చేయాలి. లేదా పూర్తిగా మానుకోవాలి. దీని అధిక ఫైబర్ కంటెంట్, బలమైన శక్తి కొంతమందిలో ఉబ్బరం, ఆమ్లత్వం లేదా కడుపు అసౌకర్యాన్ని కలిగిస్తుంది.

# అరటిపండ్లు తింటే బాడీలో జరిగే అద్భుతాలు

ప్రపంచవ్యాప్తంగా ఎక్కువమంది ఇష్టపడే పండు ఏదైనా ఉందంటే అది అరటిపండు మాత్రమే. రంగు, రుచిలోనే కాదు.. పోషకాల విషయంలోనూ అరటిపండు మేటి. అథ్లెట్లు, జిమ్‌కు వెళ్లేవారు తమ బ్యాగుల్లో తప్పనిసరిగా ఉంచుకునే ఈ పండులో ఉండే గుణాలు శరీరాన్ని లోపలి నుండి బలోపేతం చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. శక్తికి కేరాఫ్ అడ్రస్: అరటిపండులో సుక్రోజ్, ఫ్రక్టోజ్, గ్లూకోజ్ అనే మూడు రకాల సహజ చక్కెరలు ఉంటాయి. ఇవి తిన్న వెంటనే శరీరానికి అపారమైన శక్తిని అందిస్తాయి. అందుకే శారీరక శ్రమ ఎక్కువగా చేసే రన్నర్లు, క్రీడాకారులు దీనిని ప్రధాన శక్తి వనరుగా భావిస్తారు. శక్తికి కేరాఫ్ అడ్రస్: అరటిపండులో సుక్రోజ్, ఫ్రక్టోజ్, గ్లూకోజ్ అనే మూడు రకాల సహజ చక్కెరలు ఉంటాయి. ఇవి తిన్న వెంటనే శరీరానికి అపారమైన శక్తిని అందిస్తాయి. అందుకే శారీరక శ్రమ ఎక్కువగా చేసే రన్నర్లు, క్రీడాకారులు దీనిని ప్రధాన శక్తి వనరుగా భావిస్తారు. గుండెకు రక్షణ.. రక్తపోటుకు చెక్: అరటిపండ్లలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. శరీరంలోని ఎలక్ట్రోలైట్ల సమతుల్యతను కాపాడుతూ.. గుండె జబ్బులు మరియు స్ట్రోక్ వచ్చే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. అలాగే ఇందులోని మెగ్నీషియం కండరాల పనితీరును మెరుగుపరుస్తుంది. జీర్ణక్రియ: మలబద్ధకం సమస్యతో బాధపడేవారికి అరటిపండు ఒక వరమని చెప్పాలి. ఇందులో ఉండే డైటరీ ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచి, ప్రేగుల కదలికలను సాఫీగా చేస్తుంది. విటమిన్ బి 6, విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచి కణాల నష్టాన్ని నివారిస్తాయి. బరువు పెరగాలన్నా.. తగ్గాలన్నా: అరటిపండును తీసుకునే విధానాన్ని బట్టి అది బరువును నియంత్రిస్తుంది. ఇందులోని ఫైబర్ కడుపు నిండుగా ఉంచుతుంది. తద్వారా అతిగా తినడాన్ని నిరోధిస్తుంది. అరటిపండును పాలు, పెరుగు లేదా డ్రై ఫ్రూట్స్‌తో కలిపి తీసుకుంటే బరువు పెరగాలనుకునే వారికి మేలు చేస్తుంది. ఎవరు ఎన్ని తినాలి? ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం: సాధారణ వ్యక్తులు:లిలి రోజుకు 1 నుండి 2 అరటిపండ్లు. వ్యాయామం చేసేవారు: రోజుకు 2 నుండి 3 అరటిపండ్లు. పిల్లలు – వృద్ధులు:లిలి రోజుకు 1 పండు సరిపోతుంది.



## బిజినెస్

### భారతీ ఎయిర్‌టెల్ ఎండీ, సీఈఓగా శాశ్వత్ శర్మ



టెలికాం దిగ్గజం భారతీ ఎయిర్‌టెల్ మేనేజింగ్ డైరెక్టరు (ఎండీ), ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈఓ)గా శాశ్వత్ శర్మ 2026 జనవరి 1న బాధ్యతలు చేపట్టనున్నారు. అయిదేళ్ల పాటు ఆయన ఈ పదవిలో ఉంటారు. 'ప్రస్తుతం శాశ్వత్ శర్మ ఎయిర్‌టెల్ వినియోగదారు వ్యాపార విభాగానికి నేతృత్వం వహిస్తున్నారు. మిగతా అన్ని వ్యాపార విభాగాలు, కార్యకలాపాలను లోతుగా అర్థం చేసుకునేందుకు, ప్రస్తుత సీఈఓ గోపాల్ విత్తల్‌తో కలిసి పనిచేస్తారు. ఇంతకుమునుపు ఎయిర్‌టెల్ ముఖ్య కార్య నిర్వాహక అధికారిగానూ శర్మ బాధ్యతలు నిర్వహించార'ని స్టాక్ ఎక్స్ఛేంజీలకు భారతీ ఎయిర్‌టెల్ తెలిపింది. ప్రస్తుతం సీఈఓ హోదాలో ఉన్న గోపాల్ విత్తల్ 2026 జనవరి 1 నుంచి భారతీ ఎయిర్‌టెల్‌కు ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. కంపెనీ, దాని అనుబంధ సంస్థలను పర్యవేక్షిస్తారు. ఈయన కూడా కొత్త హోదాలో అయిదేళ్లుంటారు. 'కంపెనీ వృద్ధి జోరును గోపాల్, శాశ్వత్ ఇద్దరూ కలిసి ముందుకు తీసుకెళ్తారనడంలో సందేహం లేద'ని భారతీ ఎయిర్‌టెల్ ఛైర్మన్ సునీల్ భారతీ మిత్తల్ తెలిపారు. భారతీ ఎయిర్‌టెల్ గ్రూపునకు ముఖ్య ఆర్థిక అధికారిగా (సీఎఫ్ఓ) సౌమెన్ రాయ్ నియమితులయ్యారు. ఈయన నాలుగేళ్లుగా భారతీ ఎయిర్‌టెల్ భారత కార్యకలాపాల విభాగానికి సీఎఫ్ఓగా ఉన్నారు. భారతీ ఎయిర్‌టెల్ ఇండియాకు సీఎఫ్ఓగా అఖిల్ గార్గ్ నియామకానికీ బోర్డు ఆమోదం తెలిపింది. గార్గ్, సౌమెన్ తమ కొత్త బాధ్యతలను 2026 జనవరి 1న చేపడతారు. భారతీ ఎయిర్‌టెల్‌కు కంపెనీ సెక్రటరీ, కాంప్లియెన్స్ అధికారిగా రోహిత్ పురిని నియమించనున్నారు.

### వడ్డీ రేట్లు తక్కువగానే ఉండొచ్చు!



రాబోయే కాలంలో వడ్డీ రేట్లు తక్కువ స్థాయిలోనే కొనసాగొచ్చని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా అభిప్రాయ పడ్డారు. ఈ అంచనాలో అమెరికాతో పెండింగ్‌లో ఉన్న వాణిజ్య ఒప్పందాలు, యూరోపియన్ యూనియన్‌తో దాదాపు పూర్తయిన ఒప్పందాల ప్రభావాలను ఇంకా పరిగణనలోకి తీసుకోలేదని ఆయన పేర్కొన్నారు. అమెరికాతో జరిగే వాణిజ్య ఒప్పందం వల్ల ఆర్థిక వ్యవస్థపై సుమారు అర శాతం మేర సానుకూల ప్రభావం ఉండవచ్చని గవర్నర్ పేర్కొన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ త్రైమాసికంలో భారత జీడీపీ అనుహ్యంగా 8.2 శాతం వృద్ధిని సాధించడం పట్ల ఆయన ఆశ్యర్చం వ్యక్తం చేశారు. ఆర్బీఐ గతంలో 7 శాతం వృద్ధిని అంచనా వేయగా, కేంద్ర గణాంకాలు అంతకంటే ఎక్కువగా రావడం గమనార్హం. డేటా రివిజన్ (సవరణలు) జరిగే క్రమంలో స్వల్ప తప్పిదాలు ఉండటం సహజమేనని, అయితే మొత్తం మీద గణాంకాలు పటిష్టంగానే ఉన్నాయని తెలిపారు.

# భారీ ఒడిదుడుకుల మధ్య ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం ట్రేడింగ్‌ను ఫ్లాట్‌గా ముగించాయి. రోజంతా తీవ్ర ఒడుదొడుకులకు లోనైన సూచీలు, చివరికి స్వల్ప నష్టాలతో సరిపెట్టుకున్నాయి. ఐటీ షేర్లలో బలమైన కొనుగోళ్లు కనిపించినప్పటికీ ఆటో, మెటల్, ఫార్మా రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడి మార్కెట్లను కిందకు లాగింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 78 పాయింట్లు నష్టపోయి 84,482 వద్ద స్థిరపడింది. దీంతో సెన్సెక్స్ వరుసగా నాలుగో రోజు కూడా నష్టాల్లో ముగిసినట్లయింది. ఈ నాలుగు రోజుల్లో సూచీ సుమారు 785 పాయింట్లు కోల్పోయింది. మరోవైపు, ఎన్ఎస్ఈ నిఫ్టీ కేవలం 3 పాయింట్ల స్వల్ప నష్టంతో 24,815.55 వద్ద ముగిసింది. ట్రేడింగ్ సమయంలో సెన్సెక్స్ 542 పాయింట్ల పరిధిలో కదలాడింది. ఒక దశలో 84,238 కనిష్ఠ స్థాయికి పడిపోయి, ఆ తర్వాత 84,780 గరిష్ఠ స్థాయికి చేరింది. సెన్సెక్స్ షేర్లలో టీసీఎస్ దాదాపు 2 శాతం లాభపడి టాప్ గెయినర్‌గా నిలిచింది. టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్ 1.7 శాతం చొప్పున లాభపడ్డాయి. అదానీ పోర్ట్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, యాక్సిస్ బ్యాంక్ కూడా లాభాల్లో ముగిశాయి. మరోవైపు, సన్ ఫార్మా షేరు 2.7 శాతం నష్టపోయి టాప్ లూజర్‌గా నిలిచింది. కంపెనీకి చెందిన బస్కా ప్లాంట్‌పై యూఎస్ డ్రగ్ రెగ్యులేటర్ ప్రతికూల నివేదిక ఇవ్వడం ఇందుకు కారణమైంది. టాటా స్టీల్, పవర్ గ్రిడ్, ఏషియన్ పెయింట్స్, ఎల్‌టీ, ఎన్టీపీసీ షేర్లు కూడా నష్టపోయాయి.




రంగాల వారీగా చూస్తే ఐటీ ఇండెక్స్ 1 శాతానికి పైగా లాభపడగా, పవర్ సెక్టార్ 1 శాతం, ఆటో రంగం 0.5 శాతం నష్టపోయాయి. ఇక అమెరికా ద్రవ్యోల్బణం, నిరుద్యోగ గణాంకాలు, ఇతర అంతర్జాతీయ కేంద్ర బ్యాంకుల వడ్డీ రేట్ల నిర్ణయాల కోసం మదుపరులు వేచి చూస్తున్నారని విశ్లేషకులు తెలిపారు. నిఫ్టీకి 25,700 వద్ద మద్దతు, 25,900 వద్ద నిరోధం ఉందని అంచనా వేస్తున్నారు.

# దేశీయ మార్కెట్‌లో బంగారం, వెండి ధరల మిశ్రమ స్పందన

దేశీయ బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు మిశ్రమంగా కదలాడాయి. స్పాట్ మార్కెట్‌లో బంగారం ధర స్వల్పంగా పెరిగితే, వెండి మాత్రం రికార్డు స్థాయిలో దూసుకెళ్లింది. ఏకంగా కిలో వెండి ధర రూ.2 లక్షల కీలక మైలురాయిని దాటింది. అయితే, ఫ్యూచర్స్ మార్కెట్, అంతర్జాతీయ మార్కెట్లలో మాత్రం ధరలు తగ్గుముఖం పట్టాయి. ఇండియా బులియన్ జ్యువెలర్స్ అసోసియేషన్ గణాంకాల ప్రకారం, 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.157 పెరిగి రూ.1,32,474 వద్ద స్థిరపడింది. అదేవిధంగా 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,21,346కి చేరింది. మరోవైపు వెండి ధర మాత్రం కిలోపై రూ.1,479 పెరిగి రూ.2,01,120 పలికింది. దీంతో దేశీయ మార్కెట్‌లో వెండి సరికొత్త రికార్డును నమోదు చేసింది. దీనికి విరుద్ధంగా, మల్టీ-కమోడిటీ ఎక్స్ఛేంజ్ లో ధరలు తగ్గాయి. ఫిబ్రవరి గోల్డ్ ఫ్యూచర్స్ కాంట్రాక్ట్ 0.50 శాతం క్షీణించి రూ.1,34,218కి చేరగా, మార్చి సిల్వర్ కాంట్రాక్ట్ 1.19 శాతం తగ్గి రూ.2,04,961 వద్ద ట్రేడ్ అయింది. అంతర్జాతీయ మార్కెట్‌లోనూ ఔన్సు బంగారం ధర 0.34 శాతం తగ్గి 4,357 డాలర్ల వద్ద, వెండి ధర ఒక శాతం తగ్గి 66.24 డాలర్ల వద్ద కదలాడింది. ఇటీవలి భారీ ర్యాలీ తర్వాత ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో ఫ్యూచర్స్ మార్కెట్‌లో ధరలు తగ్గాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రస్తుతం పసిడి, వెండి ధరలు స్థిరీకరణ దశలో ఉన్నాయని, రాబోయే ప్రపంచ ఆర్థిక డేటా ఆధారంగా తదుపరి మార్పులు



ఉండొచ్చని అంచనా వేస్తున్నారు.

## టీ20 ప్రపంచకప్, న్యూజిలాండ్‌తో సిరీస్‌కు..
# ఈ తేదీనే జట్లను ప్రకటించనున్న బీసీసీఐ!

కొత్త ఏడాదిలో భారత్-శ్రీలంక సంయుక్తంగా ఐసీసీ టీ20 ప్రపంచ కప్ జరుగనున్నది. అదే సమయంలో స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగే వన్డే, టీ20 సిరీస్‌లో భారత జట్టు తలపడనున్నది. ప్రపంచకప్, న్యూజిలాండ్‌తో సిరీస్‌కు భారత జట్టును ఎంపిక చేసేందుకు బీసీసీఐ సెలక్షన్ కమిటీ శనివారం సమావేశం కాబోతుందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. రాబోయే బిజీ షెడ్యూల్ నేపథ్యంలో భారత జట్టును ఎంపిక చేసేందుకు ముంబయిలోని బోర్డు ప్రధాన కార్యాలయంలో సమావేశం జరుగనున్నట్లు తెలిపింది. ఈ సమావేశంలో టీ20 ప్రపంచకప్ కోసం 15 మంది సభ్యులతో జట్టును.. అంతకంటే ముందు న్యూజిలాండ్‌తో జరిగే ఐదు మ్యాచుల టీ20 సిరీస్ కోసం జట్టును ఎంపిక చేయడంపై సెలక్షన్ కమిటీ దృష్టి సారించనున్నది. సెలక్షన్ కమిటీ ప్రస్తుతం ఉన్న జట్టును కొనసాగించేందుకే మొగ్గు చూపుతుంది. న్యూజిలాండ్‌తో సిరీస్‌కు ఎంపిక చేసిన టీ20 జట్టునే ప్రపంచకప్‌లో ఆడించే అవకాశం ఉంది. జట్టులో పెద్దగా ఊహించని మార్పులు ఏవీ ఉండవని భావిస్తున్నారు. 15 మంది సభ్యుల జట్టును ఐసీసీకి ముందుగానే సమర్పించాల్సి ఉన్నప్పటికీ.. టోర్నీ మొదలయ్యే సమయానికి ఆటగాళ్లను మార్చుకునే అవకాశం ఉందని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ఎవరైనా ఆటగాళ్లు గాయాల బారినపడినా.. ఫామ్‌లో గణనీయమైన మార్పులు ఎదురైనా ఎదుర్కొనేందుకు టీమ్ మేనేజ్‌మెంట్‌కు కొంత వెసులుబాటును కల్పిస్తుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. భారత్ న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు సైతం ఆతిథ్యం ఇస్తుంది. ఇరు జట్లు జనవరి 11 నుంచి 31 వరకు మూడు వన్డేలు, ఐదు టీ20 మ్యాచ్‌లు ఆడుతాయి. టీ20 ప్రపంచకప్ ఫిబ్రవరిలో మొదలవుతుంది. టీమిండియా తొలి మ్యాచ్‌ను ఫిబ్రవరి 7న ముంబయిలో యూఎస్ఏతో ఆడుతుంది. ఆ తర్వాత ఫిబ్రవరి 12న నమీబియాతో ఢిల్లీలో ఆడుతుంది. ఆ తర్వాత గ్రూప్ దశలో భాగంగా ఫిబ్రవరి 15న కొలంబోలోని ఆర్ ప్రేమదాస స్టేడియంలో పాకిస్తాన్‌తో మ్యాచ్ ఆడుతుంది. అనంతరం ఫిబ్రవరి 18న అహ్మదాబాద్‌లోని భారీ నరేంద్ర మోదీ స్టేడియంలో నెదర్లాండ్స్‌తో చివరి గ్రూప్ మ్యాచ్ ఆడుతుంది. ఇప్పటికే ఐసీసీ షెడ్యూల్‌ను ఖరారు చేసిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా.. ప్రపంచకప్‌కు ముందు



టీమిండియా కెప్టెన్‌తో పాటు పలువురు ఆటగాళ్ల ఫామ్‌పై ఆందోళన కొనసాగుతున్నది. టీ20 సారథి సూర్య కుమార్ యాదవ్ ఫామ్ లేమితో సతమతమవుతున్నాడు. నిలకడగా పరుగులు లేయలేకపోవడంతో తీవ్ర విమర్శలు ఎదురవుతున్నాయి. బ్యాట్‌తో పరుగులు చేయలేకపోయినా కెప్టెన్‌గా రికార్డు బాగుంది. ఈ క్రమంలో ప్రపంచకప్‌లో జట్టును నడిపించేందుకు బీసీసీఐ, సెలక్షన్ కమిటీ సూర్యపైనే నమ్మకం ఉంచే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి. ఇక వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ స్థానం ప్రశ్నార్థకంగా ఉంది. ప్రపంచకప్ జట్టులో చోటుపై అనిశ్చితి కొనసాగుతున్నది. గిల్ టెస్టులు, వన్డే ఫార్మాట్‌లో సారథిగా కొనసాగుతున్నప్పటికీ.. టీ20లో మాత్రం పెద్ద స్కోర్ లేయలేక ఇబ్బందిపడుతున్నాడు. దాంతో జట్టులో స్థానం ప్రశ్నార్థకంగా మారింది. ప్రస్తుతం, సంజు శాంసన్‌తో పాటు పలువురు యువ ఆటగాళ్ల గిల్ పోటీని ఎదుర్కొంటున్నాడు. గిల్ ఫామ్ మెరుగుపడకపోతే 2024 ప్రపంచకప్ గెలిచిన జట్టులో అత్యద్భుతంగా రాణించిన యశ్వసీ జైస్వాల్ అతని స్థానంలోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

### రజత్ పాటిదార్ అవుట్..
### కెప్టెన్‌గా వెంకటేశ్ అయ్యర్.. ప్రకటన విడుదల



వెంకటేశ్ అయ్యర్‌కు కెప్టెన్‌గా ప్రమోషన్ వచ్చింది. దేశవాళీ వన్డే టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీ-2025 సీజన్‌లో అతడు మధ్యప్రదేశ్ జట్టుకు సారథిగా వ్యవహరించనున్నాడు. కాగా 2015లో మధ్యప్రదేశ్ తరఫున దేశీ క్రికెట్లో అడుగుపెట్టిన వెంకీ.. ఇప్పటికి ఫస్‌క్లాస్ క్రికెట్‌లో 20, లిస్ట్-ఎ క్రికెట్‌లో 48, టీ20లలో యాభైకి పైగా మ్యాచ్‌లు ఆడాడు. పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్‌గా సత్తా చాటుతూ పరుగులు రాబట్టడంతో పాటు ఆయా ఫార్మాట్లలో వికెట్లు కూల్చాడు. ఈ క్రమంలో ఐపీఎల్‌లోనూ అడుగుపెట్టిన వెంకటేశ్ అయ్యర్ (ఎవఅన్ఖ్‌వంష్ర ×ఎవతీ).. ఇప్పటి దాకా కోల్‌కతా నైట్ రైడర్స్ (ఖఖ=)తో కొనసాగాడు. 2024లో ట్రోఫీ గెలిచిన జట్టులోనూ అతడు సభ్యుడు. ఈ నేపథ్యంలో ఈ ఆల్‌రౌండర్‌ను 2025 వేలానికి ముందు రిలీజ్ చేసిన కేకేఆర్.. ఏకంగా రూ. 23.75 కోట్ల భారీ ధరకు తిరిగి కొనుగోలు చేసింది. అయితే, తాజా ఎడిషన్‌లో వెంకటేశ్ బ్యాట్, బంతితో పూర్తిగా తేలిపోయాడు. చెత్త ప్రదర్శనతో విమర్శలు మూటగట్టుకున్నాడు. ఈ నేపథ్యంలో 2026 మినీ వేలానికి ముందు అతడిని విడిచిపెట్టగా.. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (=జదీ) రూ. 7 కోట్లకు సొంతం చేసుకుంది. ఇదిలా ఉంటే.. దేశీ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ-2025లోనూ వెంకటేశ్ అయ్యర్ స్థాయికి తగ్గట్లు రాణించలేదు. అయినప్పటికీ ఆర్సీబీ ఈ మేర భారీ మొత్తమే చెల్లించగా.. మధ్యప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ సైతం మరోసారి నమ్మకం ఉంచి ఏకంగా కెప్టెన్‌గా నియమించింది. అయితే, ఆర్సీబీకి తొలి ఐపీఎల్ టైటిల్ అందించిన సారథి, మధ్యప్రదేశ్‌కు గతేడాది విజయ్ హజారే ట్రోఫీ అందించిన రజత్ పాటిదార్ ఈ జట్టులో లేడు. కెప్టెన్‌గా అతడి స్థానాన్ని వెంకటేశ్ అయ్యర్ భర్తీ చేశాడు. ఇక ఈ ఇద్దరు ఆర్సీబీ బాయ్స్‌తో పాటు జట్టులో కొత్తగా చేరిన మరో మధ్యప్రదేశ్ ఆటగాడు మంగేశ్ యాదవ్ కూడా దేశీ వన్డే టోర్నీ ఆడబోతున్నాడు. కాగా పాటిదార్ గత కొంతకాలంగా మోకాలి నొప్పితో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో కోలుకున్న అతడు భారత క్రికెట్ నియంత్రణ మండలి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నుంచి క్లియరెన్స్ సర్టిఫికెట్ కూడా పొందాడు.

## స్పోర్ట్స్

### వరల్డ్‌కప్ కోసం కెప్టెన్‌పై వేటు.. 25 మందితో శ్రీలంక స్క్వాడ్..!



టీ20 ప్రపంచకప్ కోసం సమీపిస్తున్న వేళ శ్రీలంక సెలెక్టర్లు కెప్టెన్ చరిత అలసంకకు బిగ్ షాకిచ్చారు. స్వదేశంలో జరుగబోయే మెగా టోర్నీలో లంకను నడిపించాలనుకున్న అతడికి చెక్ పెడుతూ.. మాజీ సారథి దసున్ శనకకు మళ్లీ పగ్గాలు అప్పగించారు. ఇటీవల కాలంలో పేలవ ప్రదర్శనకు అలసంక భారీ మూల్యం చెల్లించుకోగా.. అనుభవజ్ఞుడైన శనకపై విశ్వాంసం ఉంచారు. ప్రపంచకప్ సన్నద్ధతలో భాగంగా స్వదేశంలో పాకిస్థాన్, ఇంగ్లండ్ సిరీస్‌ల కోసం శుక్రవారం 25 మందితో కూడిన ప్రీ- స్క్వాడ్‌ను ఎంపిక చేశారు. ఇందులో అసలంక కూడా ఉన్నాడు.

మరో రెండు నెలల్లో భారత్, శ్రీలంక టీ20 వరల్డ్ కప్ పోటీలకు ఆతిథ్యమివ్వనున్నాయి. ఈ నేపథ్యంలో ప్రమోదయ విక్రమసింఘే నేతృత్వంలోని సెలెక్షన్ కమిటీ అలసంక ఫామ్‌లేమిని ఎత్తిచూపుతూ వేటు వేసింది. మూడు పొట్టి ప్రపంచకప్‌లు ఆడిన అనుభవమున్న శనకను కెప్టెన్‌గా నియమించారు. 'ఆల్‌రౌండర్‌గా శనక పాత్ర కీలకమైనది. దీర్ఘకాలికంలో సారథిగా అసలంకను అనుకున్నాం. అయితే.. ఇటీవల కాలంలో అతడు ఫామ్ కోల్పోయాడు. ఇకపై కెప్టెన్సీ ఒత్తిడి లేనందున అలసంక త్వరలోనే టచ్‌లోకి వస్తాడని అనుకుంటున్నా' అని విక్రమసింఘే తెలిపాడు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 7 నుంచి భారత్, శ్రీలంక వేదికగా ప్రపంచకప్ షురూ కానుంది. శ్రీలంక స్క్వాడ్ : దసున్ శనక(కెప్టెన్), పథుమ్ నిశాంక, కుశాల్ మెండిస్, కమిల్ మిశ్రా, కుశాల్ పెరీరా, ధనుంజయ డిసిల్వా, నిరోషన్ డిక్‌వెల్లా, జనిత్ లియనగే, చరిత అసలంక, కమిందు మెండిస్, పవన్ రత్నానాయకే, శహాన్ అరచ్చిగే, హసరంగ, దునిత్ వెల్లలాగే, మిలాన్ రత్ననాయకే, నువాన్ తుషార, ఇషాన్ మలింగ, చమీర, ప్రమోద్ మదుషాన్, మథీశ పథిరన, దిల్షాన్ మధుశనక, మహీశ్ థీక్షణ, దుషాన్ హేమంత, విజయకాంత్ వైషాక్, త్రవీన్ మథ్యూ.




## 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' టీజర్ రిలీజ్.. ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్యాక్

మాస్ మహారాజ్ రవితేజ హీరోగా తెరకెక్కుతున్న లేటెస్ట్ మూవీ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని క్రియేట్ చేస్తోంది. ఎస్ఎల్వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మాణంలో, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్స్‌కు పేరున్న దర్శకుడు కిశోర్ తిరుమల ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. డింపుల్ హయతి, ఆషిక రంగనాథ్ హీరోయిన్లుగా నటిస్తుండగా, సినిమా మొత్తం ఎంటర్‌టైన్‌మెంట్‌పై గట్టి ఫోకస్ పెట్టినట్లు ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ చెబుతోంది.ఇప్పటికే ఈ సినిమా నుంచి గ్లింప్స్, పాటలు రిలీజ్ అయి పాజిటివ్ రెస్పాన్స్ తెచ్చుకున్నాయి. తాజాగా మేకర్స్ టీజర్‌ను విడుదల చేయగా, ఇది సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతోంది. టీజర్ చూస్తే, రవితేజ క్యారెక్టర్ చుట్టూ తిరిగే ఫుల్ టెన్షన్ కామెడీకి సినిమా సిద్ధమవుతోందన్న విషయం స్పష్టంగా తెలుస్తోంది. టీజర్‌లో హీరోకు భార్య ఉండగానే మరో అమ్మాయి జీవితంలోకి రావడం, ఒకరికి తెలియకుండా మరొకరితో ఎలా వ్యవహరించాల్సి వస్తుందో, ఆ క్రమంలో హీరో ఇద్దరి మధ్య ఎలా నలిగిపోతాడో సరదాగా చూపించారు. ఒక చిన్న పొరపాటు నుంచి మొదలయ్యే పరిస్థితులు ఎలా పెద్ద సమస్యలుగా మారతాయన్న పాత సూపర్ హిట్ ఫార్ములాను, రవితేజ స్టైల్ కామెడీ టైమింగ్‌తో కొత్తగా ప్రెజెంట్ చేసినట్లు టీజర్‌లో కనిపిస్తోంది. డబుల్ రోల్ టెన్షన్, అపార్థాలు, దాచిపెట్టే ప్రయత్నాలు, అనుకోని ట్విస్టులతో సినిమా మొత్తం నవ్వులు పూయించబోతుందన్న హింట్ టీజర్ ఇస్తోంది. రవితేజ ఎనర్జీ, కామెడీ టైమింగ్ మరోసారి ఈ సినిమాకు ప్రధాన బలంగా నిలవబోతుందని అభిమానులు అంటున్నారు. డింపుల్ హయతి, ఆషిక రంగనాథ్ పాత్రలు కూడా కథలో కీలకంగా ఉండబోతున్నాయని, ఇద్దరి మధ్య హీరో ఇరుక్కునే సన్నివేశాలు ప్రేక్షకులను బాగా ఎంటర్‌టైన్ చేస్తాయని టీజర్ ద్వారా అర్థమవుతోంది. కిశోర్ తిరుమల గతంలో తెరకెక్కించిన ఫ్యామిలీ డ్రామాలు, రిలేషన్‌షిప్ ఆధారిత కథల అనుభవం ఈ సినిమాకు అదనపు ప్లస్‌గా మారనుంది. సినిమా టెక్నికల్ అంశాల పరంగా కూడా మంచి క్వాలిటీ కనిపిస్తోంది. బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్, ఎడిటింగ్, విజువల్స్ అన్నీ టీజర్‌లో బాగానే వర్క్ అయ్యాయి. ముఖ్యంగా కామెడీ సీన్స్‌కు సరైన పేస్ సెట్ చేసిన విధానం సినిమాపై అంచనాలు పెంచుతోంది.'భర్త మహాశయులకు విజ్ఞప్తి' సినిమాను మేకర్స్ సంక్రాంతి కానుకగా జనవరి 13న థియేటర్లలో విడుదల చేయనున్నారు. పండుగ సీజన్‌లో ఫ్యామిలీ ఆడియెన్స్‌ను టార్గెట్ చేస్తూ వస్తున్న ఈ టెన్షన్ కామెడీ ఎంటర్‌టైనర్, రవితేజ కెరీర్‌లో మరో హిట్‌గా నిలుస్తుందేమో చూడాలి.

## ప్రైవేట్ జెట్లలోనే ప్రభాస్ ప్రయాణం.. ఎందుకో తెలుసా..?

బాలీవుడ్ నుంచి టాలీవుడ్ వరకు నటీనటులు అత్యంత విలాసవంతమైన జీవనశైలిని గడుపుతూ ఉంటారని తెలిసిదే.. వారు "రాజులా జీవించడం" అనే పదబంధానికి నిజంగా ప్రాణం పోసుకుంటారు. వారికి సంబంధించిన ఖరీదైన ఆస్తులు తరచుగా మనల్ని ఆశ్చర్యపరుస్తాయి. కనీసం ఒక్కసారైనా సరే విమానంలో ప్రయాణించాలనే కోరిక ప్రతి సామాన్యుడిలో ఉంటుంది. కానీ, సినిమా నటీనటులకు సొంతంగానే కోట్ల విలువైన ప్రైవేట్ జెట్‌లు కూడా ఉన్నాయి. చిరంజీవి, నాగార్జున, అల్లు అర్జున్, ప్రభాస్, నయనతార వంటి వారికి లగ్జరీ జెట్‌లు ఉన్న విషయం తెలిసిందే. అయినప్పటికీ వీరందరూ ఒక్కోసారి పబ్లిక్ విమానంలోనే ప్రయాణం చేస్తుంటారు. కానీ, ప్రభాస్ మాత్రం ఎప్పుడు కూడా ప్రైవేట్ జెట్లలో ప్రయాణం చేయడానికి ఇష్టపడుతుంటారు. అందుకు సంబంధించి కారణాలు కూడా ఉన్నాయి. ప్రభాస్ వాణిజ్య విమానాల్లో కాకుండా ప్రైవేట్ జెట్లలో మాత్రమే ప్రయాణించడానికి ఇష్టపడతారని సోషల్‌మీడియాలో చర్చ జరుగుతూనే ఉంటుంది. ఈ అంశంలో కొందరు తనని తప్పుగా కూడా అనుకుంటూ ఉంటారు. ఇటీవల, ఒక నిర్మాతను ప్రభాస్ తన టీమ్ కోసం ఖూాకి ప్రైవేట్ జెట్ బుక్ చేయమని అడిగినట్లు వార్తలు వచ్చాయి. అనేక కారణాలు ఊహాగానాలు వచ్చినప్పటికీ, మరికొందరు కొన్ని ప్రధాన అంశాలను తెలిపారు. ప్రభాస్ ఎప్పుడు కూడా ఇతరుల నుంచి ఏదీ ఆశించరు. తన వ్యక్తిగత ప్రయాణాలు ఉంటే అందుకు కావాల్సిన డబ్బు తనే సమకూర్చుకుంటారు. సినిమాకు సంబంధించి ఏదైనా షెడ్యూల్ ఉంటే ఆయా నిర్మాతలు చూసుకోవాల్సిన బాధ్యత ఉంటుంది. అంతేకానీ నిర్మాతల చేత అవసరం లేని ఖర్చులు పెట్టించరు అనే మంచి పేరు తనకు ఉంది.

ప్రభాస్ చేతిలో ప్రస్తుతం స్పిరిట్, రాజాసాబ్, సలార్2, కల్కి2 వంటి భారీ చిత్రాలు ఉన్నాయి. అయితే, ఒక్కో చిత్రంలో ఒక్కో గెటప్‌లో ఆయన కనిపించనున్నారు. ఈ కారణం వల్లే తన లుక్‌ను బహిరంగంగా వెల్లడించకూడదని మేకర్స్ సూచిస్తారు. యాదృచ్ఛికంగా పబ్లిక్‌లో ఆయన కనిపిస్తే అతని లుక్‌ను లీక్ చేసి వైరల్ చేస్తారు. గతంలో ఆది పురుష్ విడుదలకు ముందు ప్రభాస్ బహిరంగ ప్రదేశంలో కనిపించగానే కొందరు ఫోటోలు తీసి వైరల్ చేశారు. దీంతో జాతీయ స్థాయి ట్రోలింగ్‌కు దారితీసిన సందర్భాలు ఉన్నాయి. ఇలాంటి వాటిని నివారించడానికి, వాణిజ్య విమానాల్లో ప్రయాణం చేసేందుకు ఆయన ఇష్టపడరని సమాచారం. వాస్తవంగా ప్రభాస్ జీవనశైలి ఇతర హీరోలకు భిన్నంగా ఉంటుంది. ఉదార స్వభావంతో పలు సందర్భాల్లో భారీగా విరాళాలు ఇచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఎలాంటి విషయంలోనైనా సరే పూర్తిగా రాజీ పడకుండా జీవిస్తారు.






## ధర్మేంద్ర చివరి చిత్రం.. 'ఇక్కీస్' ట్రైలర్ విడుదల


బాలీవుడ్ లెజెండ్ ధర్మేంద్ర ఆఖరి చిత్రం 'ఇక్కీస్' ట్రైలర్ తాజాగా విడుదలైంది. చిన్న వయసులోనే దేశ అత్యున్నత సైనిక పురస్కారం పరమవీర చక్రను అందుకున్న వీరుడు, సెకండ్ లెఫ్టినెంట్ అరుణ్ ఖేతర్‌పాల్ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందుతున్న చిత్రం 'ఇక్కీస్' ఈ బయోపిక్‌లో అరుణ్ ఖేతర్‌పాల్ పాత్రలో బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ మనవడు అగస్త్య నంద నటిస్తుండగా.. దివంగత నటుడు ధర్మేంద్ర, పాతల్ లోక్ నటుడు జైదీప్ అహ్లావత్ ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. 'అంధాధున్' ఫేం దర్శకుడు శ్రీరామ్ రాఘవన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రం మొదట డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉండగా.. అవతార్, ధురంధర్ చిత్రాల వలన వాయిదా పడింది. అయితే ఇప్పుడు ఇదే సినిమాను జనవరి 01 న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా మూవీ నుంచి కొత్త ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ ట్రైలర్ చూస్తుంటే 1971లో జరిగిన ఇండో-పాక్ యుద్ధం నాటి వాస్తవ సంఘటనలను కళ్లకు కట్టినట్లు చూపించనుంది.

## ఆమిర్ ఖాన్ నిర్మాణంలో క్రేజీ స్పై కామెడీ.. వీర్ దాస్ 'హ్యాపీ పటేల్' ట్రైలర్ చూశారా?"

బాలీవుడ్ మిస్టర్ ఫర్‌ఫెక్ట్ ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్ నుంచి వస్తున్న క్రేజీ మూవీ 'హ్యాపీ పటేల్: ఖతర్నాక్ జాసూస్' ఈ సినిమాకు ప్రముఖ స్టాండప్ కమెడియన్ వీర్ దాస్ దర్శకత్వం వహించడంతో పాటు ప్రధన పాత్రలో నటిస్తున్నాడు. 'ఢిల్లీ బెల్లీ' తర్వాత ఆమిర్ ఖాన్ వీర్ దాస్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో ప్రేక్షకులు దీనిపై ఎంతో ఆసక్తిగా ఉన్నారు.. ఈ చిత్రం జనవరి 16న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా చిత్రబృందం ట్రైలర్‌ను విడుదల చేసింది. ఈ ట్రైలర్ చూస్తుంటే.. అమెరికాలో ఉన్న ఒక ఎన్ఆర్ఐ వ్యక్తి తన జీవితంలో అనుకోకుండా గూఢచారిగా మారాల్సి వస్తే ఎదురయ్యే పరిణామాలు ఏంటి అనేది ఈ సినిమా కథ. ట్రైలర్ ఆద్యంతం వీర్ దాస్ మార్క్ కామెడీతో, యాక్షన్ సీక్వెన్స్‌లతో ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా ఆమిర్ ఖాన్ మార్క్ ప్రమోషన్ స్ట్రాటజీ ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ చిత్రంలో వీర్ దాస్‌తో పాటు మోనా సింగ్, మిథిలా పాల్కర్, షరీబ్ హష్మీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా ద్వారా చాలా కాలం తర్వాత ఇమ్రాన్ ఖాన్ వెండితెరపై కనిపించబోతుండడం విశేషం.



## 'పుష్ప 2' రికార్డును బ్రేక్ చేసిన 'ధురంధర్'.. నెట్‌ఫ్లిక్స్‌తో భారీ ఓటీటీ డీల్!




బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో, 'ఉరి' ఫేమ్ ఆదిత్య ధార్ దర్శకత్వంలో రూపొందిన స్పై యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్' ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద ప్రకంపనలు సృష్టిస్తున్న విషయం తెలిసిందే. ఒకవైపు థియేటర్‌లలో ఈ చిత్రం దూసుకుపోతుండగా.. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులకు సంబంధించి ఒక భారీ డీల్ కుదిరినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా డిజిటల్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ భారీ ధరకు సొంతం చేసుకున్నట్లు సమాచారం. తాజా నివేదికల ప్రకారం నెట్‌ఫ్లిక్స్ ఈ సినిమా కోసం ఏకంగా రూ. 285 కోట్లు చెల్లించినట్లు టాక్ నడుస్తోంది. ఇది 'పుష్ప 2' ఓటీటీ డీల్ (దాదాపు రూ. 275 కోట్లు) కంటే ఎక్కువ అని ఇండస్ట్రీ వర్గాల సమాచారం. థియేటర్లలో విడుదలైన 8 వారాల తర్వాత, అంటే 2026 జనవరి 30న లేదా ఫిబ్రవరి మొదటి వారంలో ఈ సినిమా నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అయ్యే అవకాశం ఉంది. ఈ సినిమాకు సీక్వెల్ కూడా ఉండటంతో, ఈ డీల్ రెండు భాగాలకు కలిపి జరిగిందా లేక మొదటి భాగానికే ఇంత భారీ మొత్తం ఇచ్చారా అనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. డిసెంబర్ 5న విడుదలైన ఈ చిత్రం ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా రూ. 700 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను సాధించింది. ఫుల్ రన్ ముగిసే సమయానికి రూ. 1000 కోట్ల క్లబ్‌లో చేరుతుందని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. రణవీర్ సింగ్, ఆర్. మాధవన్, సంజయ్ దత్, అక్షయ్ ఖన్నా, అర్జున్ రాంపాల్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించారు. 'ధురంధర్: రివెంజ్' పేరుతో పార్ట్ 2 వచ్చే ఏడాది మార్చి 19, 2026న విడుదల కానుంది.

## లులూ మాల్ ఘటన తర్వాత హాట్ టాపిక్‌గా మారిన నిధి.. పాత వీడియో వైరల్

నిధి అగర్వాల్‌ఢ గత కొన్ని రోజులుగా టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారిన పేరు. ఇటీవల హైదరాబాద్‌లోని లూలు మాల్‌లో 'రాజాసాబ్' సినిమా సాంగ్ ప్రమోషన్ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆమెకు ఎదురైన చేదు అనుభవం ఇప్పుడు పెద్ద చర్చకు దారి తీసింది. ప్రమోషన్ ఈవెంట్‌కు భారీగా తరలివచ్చిన అభిమానులు నిధి దగ్గరకు చేరుకునేందుకు ప్రయత్నించడంతో పరిస్థితి అదుపు తప్పింది. కొందరు హద్దులు దాటి ప్రవర్తించడంతో నిధి తీవ్ర అసౌకర్యానికి గురైనట్లు సమాచారం. ఈ ఘటన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో మహిళల భద్రతపై మరోసారి ప్రశ్నలు తెరపైకి వచ్చాయి.

పరిస్థితి తీవ్రతను గమనించిన బాడీగార్డులు వెంటనే రంగంలోకి దిగడంతో నిధిని అక్కడి నుంచి సురక్షితంగా బయటకు తీసుకెళ్లారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో నిధి అగర్వాల్‌కు సంబంధించిన పాత వీడియోలు, ఇంటర్వ్యూల్లో చేసిన వ్యాఖ్యలు నెట్టింట మళ్లీ వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా ఆమె గతంలో కాస్టింగ్ కౌచ్ అంశంపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు మరోసారి చర్చనీయాంశంగా మారాయి.ఓ ఇంటర్వ్యూలో నిధి మాట్లాడుతూ, సినిమా పరిశ్రమలో కాస్టింగ్ కౌచ్ అనేది "రాక్షసి లాంటిదని" పేర్కొన్నప్పటికీ, అది తనకు వ్యక్తిగతంగా ఎదురుకాలేదని చెప్పింది. అలాంటి పరిస్థితి వస్తే చాలా బాధగా అనిపిస్తుందని ఆమె స్పష్టం చేసింది. ఇప్పుడు లూలు మాల్ ఘటన తర్వాత ఆమె అప్పటి వ్యాఖ్యలు మరోసారి వెలుగులోకి రావడంతో, అభిమానులు మరియు నెటిజన్లు నిధికి మద్దతుగా నిలుస్తున్నారు. ప్రస్తుతం నిధి అగర్వాల్ డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో ప్రభాస్ నటిస్తున్న భారీ చిత్రం 'రాజాసాబ్'లో కథానాయికగా నటిస్తోంది. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగానే ఆమె లూలు మాల్ ఈవెంట్‌కు హాజరైన విషయం తెలిసిందే. తాజా ఘటన నేపథ్యంలో సెలబ్రిటీ ఈవెంట్లలో భద్రత మరింత కట్టుదిట్టం చేయాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోంది. మహిళా నటులు ఎదుర్కొనే ఇబ్బందులపై సమాజం మరింత సున్నితంగా స్పందించాల్సిన అవసరం ఉందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.



# 'పంచాయతీ చట్టాలు అన్ని రాష్ట్రాల్లో ఒకే రకంగా ఉండాలి'

అఖిల భారత పంచాయత్ పరిషత్ 18 వ జాతీయ మహాసభల్లో భాగంగా కర్ణాటక రాష్ట్రంలో గదగ్ మహాత్మా గాంధీ రూరల్ డెవలప్మెంట్ & పంచాయతీ డెవలప్మెంట్ యూనివర్సిటీ లో జరిగిన సభలో అఖిల భారత పంచాయతీ పరిషత్ జనరల్ సెక్రటరీ, ఆంధ్ర ప్రదేశ్‌శాఖ అధ్యక్షులు వీ. చిదంబర రెడ్డి ప్రసంగిస్తూ...స్థానిక సంస్థల అవశ్యకతను, సర్పంచుల విధులు, నిధులు, విడుదల పై చర్చించి 2011 సెన్సెస్ ప్రకారం కేంద్ర నిధులు గ్రామ పంచాయతీలకు విడుదల చేస్తున్నారని, అప్పటి జనాభా అవసరాలకు, ఇప్పటి 2025. జనాభా అవసరాలకు సరిపడా సదుపాయాలకు 4 రెట్లు పెరిగినది కావున గ్రాంట్ 4 రెట్లు పెంచవలసిన అవసరం ఉందని, ఇండియా 1 అని నాయకులు మాటలు చెప్తున్నారని, దేశం అంతా పంచాయతీ చట్టాలు ఒకే రకంగా ఉండాలని, అయితే ఒకో రాష్ట్రం లో ఒక విధంగా అమలు చేస్తున్నారని, కేరళ రాష్ట్రంలో మాత్రమే సర్పంచుల విధులు చాలా బాగున్నాయని, గ్రామ పంచాయతీ వ్యవస్థ ఉద్యోగులు, వారి జీతాలు, పని తీరు సర్పంచుల ఆదేశాలు మేరకే జరుగుతాయని.గ్రామాలకు మీూా,వీూ నిధులు వినియోగించాలి అంటే గ్రామ సభ, సర్వ సభ్య సమావేశం లో



పంచాయతీ రిజల్యూషన్ ద్వారా అధికారులు నడుచుకుంటారు. స్థానిక సంస్థలలో (సర్పంచి /ఎంపిటిసి/కౌన్సిలర్/ జడ్పీటీసీ/కార్పొరేటర్ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు కనీస విద్యార్థత ఉండేలా చట్టం తేవాలని, గౌరవ వేతనం దేశం మొత్తం ఒకే విధంగా ఉండాలని,మీూా,వీూ,మీూజ లకు పింఛను రిటైర్డ్ అయినాక స్థానిక సంస్థల ప్రతినిధులకు ఇచ్చే చట్ట సవరణ చేయాలని , గత ప్రభుత్వం లో మాజీ ముఖ్యమంత్రి గౌ.శ్రీ.వూ జగన్ మోహన్ రెడ్డి గారు ప్రతి గ్రామంలో సచివాలయం, హాస్పిటల్, రైతు భరోసా,గ్రంథాలయం, డైరీల సముదాయాలు ఏర్పాటు చేసి దాదాపు ప్రతి గ్రామంలో 11 నుంచి 13 మంది ఉద్యోగులు పని చేసేలా చేశారు. ప్రతి రోజూ ఈ సముదాయాలకు వందల సంఖ్యలో ప్రజలు తమ అవసర నిమిత్తం వందలాదిగా వచ్చేవారు. ప్రభుత్వం మార్పు వల్ల, ఇప్పటి ప్రభుత్వశీ ఉద్యోగులను కుదించి మరీ అన్యాయంగా ఒకరో, ఇద్దరో వస్తున్నారు. ప్రజలకు చాలా ఇబ్బంది ఉంటుందని, ఉద్యోగులను నియామకం చేయాలని. పై విషయాల పై కమిటీ చర్చించి.. కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రి గారి దృష్టి కి మరియు ప్రధాన మంత్రి గారిని మనం కలవాల్సిన అవసరం ఉందని అఖిల భారత పంచాయత్ పరిషద్ అధ్యక్షులు, మాజీ యూనియన్ మినిస్టర్ శ్రీ సుభోద్ కాంత్ సహాయి గారిని కోరగా.. సభలో అందరూ సహకారం అందిస్తామని చెప్పారు

# బంగ్లాదేశీయులు అక్రమంగా భారత్‌లోకి వచ్చేందుకు కాంగ్రెస్ సాయం

దేశవ్యతిరేక కార్యకలాపాలతో పాటు అక్రమంగా బంగ్లాదేశీయులు భారత్‌లోకి స్థిరపడేందుకు సాయం చేస్తున్నారంటూ కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. కాంగ్రెస్ హయాంలో రైతుల కష్టాలను వినే నాథుడే లేకుండాపోయాడని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాతే రైతు సమస్యలను పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. అసోంలో రెండో రోజూ పర్యటించిన ప్రధాని మోదీ, డిబ్రూగడ్‌లో రూ. 10 వేల 601 కోట్ల వ్యయంతో నిర్మించతలపెట్టిన బ్రౌన్ ఫీల్డ్ యూరియా ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 'ది అస్సాం వ్యాలీ ఫెర్టిలైజర్ కంపెనీ లిమిటెడ్' 2030 నాటికి ఏటా 12.7లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఈ యూరియా ప్లాంట్‌ను నిర్మించనుంది. కాంగ్రెస్ పాలనలో సాంకేతికత పాతదైపోయి ఎరువుల ప్లాంట్‌లు మూతపడినప్పటికీ పట్టించుకోలేదని ప్రధాని దుయ్యబట్టారు. 2014లో దేశంలో యూరియా ఉత్పత్తి 225 లక్షల మెట్రిక్ టన్నులు ఉండగా పది, 11 ఏళ్లు కష్టపడిన తర్వాత అది 306 లక్షల మెట్రిక్ టన్నులకు చేరిందని మోదీ వివరించారు. "అసోం మాదిరిగానే దేశంలోని ఇతర రాష్ట్రాల్లోనూ ( కాంగ్రెస్ పాలనలో) అనేక యూరియా పరిశ్రమలు మూతపడ్డాయి. అప్పుడు రైతులు పడిన కష్టాలు గుర్తుకు తెచ్చుకోండి. యూరియా కోసం రైతులు బార్లు తీరేవారు. యూరియా దుకాణాల్లో పోలీసులను మోహరించేవారు. రైతులపై లాఠీఛార్జ్ చేసేవారు. కాంగ్రెస్




చెడగొట్టిన ఈ వ్యవస్థలను సరిచేసేందుకు మా ప్రభుత్వం మొత్తం శక్తినంతా ఉపయోగిస్తోంది. ఎంతచేసినా సరే 11 ఏళ్ల తర్వాత కూడా ఇంకా మేము చేయాల్సింది చాలా ఉండిపోయింది. కాంగ్రెస్ పాలనలో యూరియా పరిశ్రమలు మూతపడ్డాయి. మా ప్రభుత్వం గోరఖ్‌పూర్, సింద్రీ, బరౌనీ, రామగుండం వంటి అనేక ప్లాంట్లను తిరిగి ప్రారంభించింది. ఈ చర్యల వల్ల యూరియా రంగంలో స్వయం స్వావలంబన సాధించే దిశగా బలమైన అడుగులు పడుతున్నాయి."

**'ఏదైనా మంచి చేద్దాం అనుకుంటే కాంగ్రెస్ దానికి అడ్డుపడుతుంది'**

"కాంగ్రెస్ పార్టీ దేశ వ్యతిరేక కార్యకలాపాల్లో మునిగిపోయింది. అసోంలోకి బంగ్లాదేశ్ అక్రమ చొరబాటుదారులు రావడం వారికి కావాలి. ప్రతిపక్ష పార్టీకి అసోం ప్రజల అస్థిత్వం, గౌరవంపై ఆందోళన లేదు. అధికారంలోకి రావడమే కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుంది. అందుకోసమే ఓటర్ జాబితా సవరణను కాంగ్రెస్ వ్యతిరేకిస్తోంది. నేను ఏదైనా మంచి చేద్దాం అనుకుంటే కాంగ్రెస్ దానికి అడ్డుపడుతుంది. అసోం ప్రజల ఆత్మగౌరవానికి, గుర్తింపును, భూమిని కాపాడేందుకు బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుంది. అసోంను శక్తిమంతమైన రాష్ట్రంగా చేయడమే బీజేపీ ప్రభుత్వ లక్ష్యం. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అసోం యువత కలలు నిజం చేసేందుకు కృషి చేస్తోంది." అని నరేంద్ర మోదీ అన్నారు.

**అసోం ఉద్యమంలో అమరులైనవారికి ప్రధాని నరేంద్ర మోదీ నివాళులు**

అంతకుముందు అసోం ఉద్యమంలో అమరులైనవారికి ప్రధాని నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు. పశ్చిమ బొరగావ్‌లో స్వాహిద్ స్మారకాన్ని సందర్శించిన మోదీ, అసోం ఉద్యమంలో అమరులైన 860 మందికి నివాళులు అర్పించారు. అసోం ముఖ్యమంత్రి హిమంత బిస్వాశర్మ అమరుల వివరాలను ప్రధానికి వివరించారు. అంతకుముందు బ్రహ్మపుత్ర నదిలో క్రూయిజ్‌లో మోదీ ప్రయాణించారు. క్రూయిజ్‌లోనే 'పరీక్షా పే చర్చ'లో భాగంగా ప్రతిభావంతులైన 25 మంది విద్యార్థులతో ఆయన ముచ్చటించారు.

# ప్రశాంత్ కిశోర్ కొత్త మిషన్

కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకాగాంధీతో రాజకీయ వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ కన్వీనర్ ప్రశాంత్ కిశోర్ రహస్య భేటీ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. డిసెంబరు 15న దిల్లీ వేదికగా దాదాపు రెండు గంటల పాటు జరిగిన ఈ ప్రైవేటు సమావేశంలో ఏయే అంశాలపై చర్చించారనే దానిపై సస్పెన్స్ నెలకొంది. దీంతో బిహార్‌లో కాంగ్రెస్ పార్టీ కోసం ఒక ప్రధాన ప్రాజెక్టును ప్రశాంత్ కిశోర్ చేపడతారనే ప్రచారం మొదలైంది. వచ్చే సంవత్సరం(2026) అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న కేరళ, అసోం, పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో హస్తం పార్టీకి పీకే చేదోడుగా నిలిచే అవకాశాలు ఉన్నాయనే అంచనాలు వెలువడుతున్నాయి. ఈనేపథ్యంలో పీకే, ప్రియాంకాగాంధీ రహస్య సమావేశం లోతుపాతులపై ఓ లుక్ వేద్దాం.

**పీకేతో భేటీపై ప్రియాంక ఏం చెప్పారు?**

తాజాగా పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో పాల్గొనేందుకు ప్రియాంకా గాంధీ వచ్చినప్పుడు, ప్రశాంత్ కిషోర్‌తో భేటీపై ఆమెను మీడియా ప్రశ్నించింది. దీనికి ప్రియాంక బదులిస్తూ.. "ఇది కూడా ఒక ప్రశ్నేనా?" అన్నారు. "కేంద్ర ప్రభుత్వం లోక్‌సభను ఎందుకు పనిచేయనివ్వడం లేదు. సభ కార్యకలాపాలకు పదే పదే అంతరాయం ఎందుకు కలిగిస్తోంది ? ఈ విషయాలపై మీరు ఎందుకు అడగరు?" అని ప్రియాంక పేర్కొన్నారు.

**ప్రియాంక నాయకత్వ పటిమపై పీకే అభిప్రాయమేంటి ?**

ప్రియాంకా గాంధీని పీకే ఎందుకు కలిశారు అనేది తెలుసుకునే ముందు, ఆమె నాయకత్వ పటిమపై పీకేకు ఉన్న వ్యక్తిగత అభిప్రాయాలను మనం తెలుసుకోవాలి. ప్రియాంక రాజకీయంగా ప్రతిభావంతురాలు అని గతంలో చాలాసార్లు పీకే కొనియాడారు. రాహుల్ గాంధీతో పోలిస్తే ప్రియాంకాగాంధీతోనే పీకే చనువుగా ఉంటారు. రాజకీయ అంశాలపై ఆమెతో స్వేచ్ఛగా చర్చిస్తుంటారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి బలమైన గొంతుకలుగా రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ ఉన్నారు. వారికి రాజకీయ గురువుగా తల్లి సోనియాగాంధీ వ్యవహరిస్తున్నారు. సోనియా దిశానిర్దేశంలో రాహుల్, ప్రియాంక ముందుకు సాగుతున్నారు.

**ప్రియాంకను పీకే ఎందుకు కలిశారు?**

ప్రశాంత్ కిశోర్‌కు కాంగ్రెస్‌తో పాటు విపక్ష ఇండియా కూటమిలోని అన్ని పార్టీల అగ్రనేతలతోనూ బలమైన సంబంధాలు ఉన్నాయి. తమిళనాడు సీఎం స్టాలిన్, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీలకు కూడా పీకే సన్నిహితుడే. కేరళ, అసోం రాష్ట్రాల రాజకీయ సమీకరణాలపైనా ఆయనకు మంచి అవగాహన ఉంది. ఇటీవలే బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విపక్ష ఇండియా కూటమి ఘోర పరాజయాన్ని ఎదుర్కొంది. దీంతో ఆ కూటమి ఉనికి ప్రశ్నార్థకంగా మారిందనే టాక్ మొదలైంది. ఈనేపథ్యంలో పీకే సుదీర్ఘ అనుభవాన్ని, విస్తృత రాజకీయ పరిచయాలను వినియోగించుకోవాలనే ఆలోచనలో కాంగ్రెస్ పార్టీ ఉండొచ్చనే అంచనాలు వెలువడుతున్నాయి. ఈక్రమంలోనే కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకా గాంధీతో పీకే భేటీ అయి ఉండొచ్చని అంటున్నారు. భవిష్యత్ రాజకీయ ప్రణాళికలు, సమీకరణాలపై వారి మధ్య చర్చ జరిగి ఉండొచ్చని చెబుతున్నారు.

**ఆ పోరాటాన్ని బలోపేతం చేయడమే మా టార్గెట్ : జన్ సురాజ్**

ప్రియాంకా గాంధీతో పీకే భేటీకి సంబంధించిన వివరాల గురించి జన్ సురాజ్ పార్టీ బిహార్ రాష్ట్ర అధ్యక్షుడు మనోజ్ భారతిని 'ఈటీవీ భారత్' పలు ప్రశ్నలు అడిగింది. బీజేపీకి వ్యతిరేకంగా పోరాటాన్ని మరింత బలోపేతం చేయాలనే ప్రశాంత్ కిశోర్ విజన్ ఈ మీటింగ్‌లో స్పష్టంగా కనిపిస్తోందని ఆయన చెప్పారు. ఇందులో భాగంగానే ప్రియాంకా గాంధీ, మమతా బెనర్జీ లాంటి నేతలను పీకే కలుస్తున్నారని తెలిపారు. బిహార్ తరహాలో ఇతర రాష్ట్రాల్లో బీజేపీకి గెలుపు దక్కకుండా అడ్డుకోవాలనే సంకల్పంతో పీకే ఉన్నారని మనోజ్ భారతి పేర్కొన్నారు. అయితే పీకే ప్రయత్నాలకు కాంగ్రెస్, ఇతర విపక్ష పార్టీల నుంచి రాబోయే రోజుల్లో ఎలాంటి మద్దతు లభిస్తుందనేది వేచి చూడాలి.

**జనవరి 15లోగా పీకే కీలక నిర్ణయం**

బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత ప్రశాంత్ కిశోర్ కొంత విరామం తీసుకొని పాట్నాకు తిరిగి చేరుకున్నారు. ఆయన జనవరి 15 తర్వాత రాష్ట్రంలో మళ్లీ పాదయాత్రను ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి. బిహార్‌లోని ప్రతీ బ్లాక్‌ను కవర్ చేస్తూ ఈ యాత్ర ఉంటుందని జన్ సురాజ్ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దేశంలోని ఇతర రాష్ట్రాలకు పార్టీని ఇప్పుడే విస్తరించాలా వద్దా అనే దానిపైనా జనవరి 15 కంటే పీకే ఒక నిర్ణయాన్ని తీసుకుంటారని తెలుస్తోంది.

**తగిన సమయం వచ్చాకే ఇతర రాష్ట్రాలకు జన్ సురాజ్**

"జన్ సురాజ్ పార్టీని దేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా విస్తరింప చేయాలనే డిమాండ్లు వస్తున్నాయి. చాలా రాష్ట్రాల వాళ్లు ఈవిషయంపై పీకేకు విన్నపాలు చేశారు. కానీ ఆ విషయంలో మేం తొందరపడం. తొలుత మా ఫోకస్ మొత్తం బిహార్ రాష్ట్రంపైనే ఉంటుంది. తగిన సమయం వచ్చినప్పుడే బిహార్ అవతల జన్ సురాజ్ పార్టీని విస్తరిస్తాం. ఇటీవలే బిహార్ ఎన్నికల్లో మా పార్టీ ఓటమికి గల కారణాలను తెలుసుకుంటున్నాం. వాటిని సమీక్షించుకొని భవిష్యత్ కార్యాచరణను రెడీ చేసుకుంటాం. మేం మా అసెంబ్లీ అభ్యర్థులను ఆలస్యంగా ప్రకటించాం. కనీసం రెండున్నర నెలల ముందే అభ్యర్థులను మేం ప్రకటించి ఉంటే, పరిస్థితి భిన్నంగా ఉండేది. మా పార్టీ ఇప్పుడు బిహార్‌లో బ్లాక్ స్థాయిలో బలంగా ఉంది. జన్ సురాజ్ పార్టీకి ఓట్లు వేస్తే ఆర్‌జేడీ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందనే భయాన్ని ఎన్నికల టైంలో వ్యాపింపజేశారు. ఇది మా పార్టీకి ప్రతికూలించింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటానికి సరిగ్గా కొన్ని రోజుల ముందు కోట్లాది మంది మహిళల బ్యాంకు ఖాతాల్లో రూ.10వేలను నీతీశ్ సర్కారు జమచేసింది. తద్వారా ప్రజలను ప్రలోభపెట్టింది. దీనిపై మేం హైకోర్టు,సుప్రీంకోర్టులలో రిట్ పిటిషన్ దాఖలు చేయబోతున్నాం" అని జన్ సురాజ్ పార్టీ బిహార్ రాష్ట్ర అధ్యక్షుడు మనోజ్ భారతి తెలిపారు.


**పీకే, కాంగ్రెస్ మధ్య గ్యాప్ పెంచిన '2022'**

ప్రశాంత్ కిశోర్ రాజకీయ వ్యూహకర్తగా చాలా ఫేమస్ అయ్యారు. ఆయన సలహాలు పొందిన చాలా ప్రాంతీయ పార్టీలు ఆశించిన ఫలితాలను సాధించాయి. కానీ కాంగ్రెస్ పార్టీకి మాత్రం ఆయన ఐడియాలు కలిసి రాలేదు. ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్, సమాజ్‌వాదీలతో పీకే ఏర్పాటు చేయించిన కూటమి సక్సెస్ కాలేకపోయింది. అయినప్పటికీ విపక్ష కూటమిలోని అన్ని పార్టీలతో పీకేకు మంచి సంబంధాలే ఉండేవి. ఈక్రమంలో 2021 సంవత్సరంలో కాంగ్రెస్ అగ్రనేతలతో సమావేశమైన పీకే, మొత్తం పార్టీని పునర్ వ్యవస్థీకరణ చేస్తేనే భవిష్యత్ ఎన్నికల్లో గెలవడం సాధ్యమవుతుందని ప్రతిపాదించారు. అనంతరం పలుమార్లు కాంగ్రెస్ అగ్రనేతలతో దీనిపై ఆయన చర్చించారు. చివరకు 2022 ఏప్రిల్‌లో కాంగ్రెస్ పార్టీ పునర్ వ్యవస్థీకరణ ప్లాన్‌ను ప్రియాంకాగాంధీ, రాహుల్ గాంధీ సమక్షంలో సోనియాగాంధీకి పీకే సమర్పించారు. అవసరమైతే తాను కూడా కాంగ్రెస్‌లో చేరుతానని అప్పట్లో పీకే ప్రతిపాదించారు. కానీ కాంగ్రెస్ పార్టీ పునర్ వ్యవస్థీకరణ ప్లాన్‌ను సోనియా తిరస్కరించారు. ఈవిధంగా పీకే, కాంగ్రెస్ పార్టీ మధ్య గ్యాప్ ఏర్పడిందని అప్పట్లో మీడియాలో కథనాలు వచ్చాయి.

**పీకే టార్గెట్స్ ఇవేనా ?**

ఈనేపథ్యంలో 2026లో జరగబోయే నాలుగు కీలకమైన రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపై ప్రత్యేక ఫోకస్‌తో పీకే పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. ఈవిషయంలో కాంగ్రెస్‌తో కలిసి పనిచేయాలనే ఆసక్తితో ఆయన ఉన్నారు.

## ఆర్ఎస్ఎస్‌కు ఎటువంటి రాజకీయ ఉద్దేశం లేదు



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌కు ఎటువంటి రాజకీయ అజెండా లేదని ఆ సంస్థ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. ఆదివారం కోల్‌కతాలో జరిగిన సంఘ్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సంఘ్ గమ్యాలను బీజేపీ దృష్టికోణంతో చూస్తున్నారని ఇది చాలా తప్పని మోహన్ భగవత్ హెచ్చరించారు. ప్రస్తుతం కాషాయపార్టీ హవా దేశవ్యాప్తంగా నడుస్తోంది. వరుసగా మూడోసారి గెలిచి కేంద్రంలో అధికారం ఏర్పాటు చేయడంతో పాటు చాలా రాష్ట్రాల్లో అధికారంలో ఉంది. అయితే చాలా మంది బీజేపీకి బ్యాక్‌గ్రౌండ్‌లో ఆర్ఎస్ఎస్ పనిచేస్తుందంటుంటారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ రెండింటి భావజాలాలు దాదాపు ఒకటే అని అంటుంటారు. అయితే ఆర్ఎస్ఎస్ చీఫ్ ఈ మేరకు సంచలన ప్రకటన చేశారు. స్వయంసేవక్ సంఘ్ భావనలను సంకుచిత భావజాలంతో చూడడం చాలా తప్పని మోహన్ భగవత్ అన్నారు. "చాలా మంది బీజేపీ దృష్టితో సంఘ్‌ని చూస్తారు. ఇది చాలా తప్పు. ఆర్ఎస్ఎస్‌కు ఎటువంటి రాజకీయ ఉద్దేశం లేదు. కేవలం హిందూ సమాజం రక్షణ అభివృద్ధి కోసమే ఆర్ఎస్ఎస్ పనిచేస్తుంది". అని ఆయన తెలిపారు. సంఘ్ ప్రజలను ఉన్నతమైన వ్యక్తులుగా మారేలా చేస్తోందని వారిలో నైతిక విలువలు పెంపోందించేలా శిక్షణ ఇస్తుందని ఆయన తెలిపారు. తద్వారా వారు భారతదేశ గౌరవాన్ని పెంపొందించడంతో పాటు దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతారని అన్నారు. సంఘ్ కార్యకలాపాలన్ని దేశం బాగు కోసం హిందు సమాజ రక్షణ కోసం ఉంటాయి. అయితే చాలా మంది సంఘ్‌ను ముస్లిం వ్యతిరేకిగా భావిస్తారని కాని అది అవాస్తవమని తెలిపారు. భారత్ మరోసారి విశ్వగురుగా మారుతుందని ఆ విధంగా సమాజాన్ని రూపొందించడం ఆర్ఎస్ఎస్ బాధ్యతని మోహన్ భగవత్ పేర్కొన్నారు.

## వీజీ జీ రామ్‌జీ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం.. కనుమరుగైన గాంధీ పేరు..!




మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మారుస్తూ కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన వీబీ గ్రామ్ బిల్లు 2025కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. నరేంద్ర మోదీ సర్కార్ సంకల్పించిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అజీవిక మిషన్(గ్రామిన్) బిల్లుపై ఆదివారం ముర్ము సంతకం చేశారు. దాంతో.. దాంతో.. దాదాపు ఇరవై ఏళ్లుగా కరువు పనిగా కొనసాగుతున్న ఎంజీనరేగా చట్టం కనుమరుగవ్వనుంది. వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా పలు సంస్కరణలకు రూపమిస్తున్న మోదీ ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొత్త పేరుతో కొనసాగించనుంది. గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు 100 రోజులు ఉపాధి కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం 2005లో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చింది. అయితే.. మోదీ ప్రభుత్వం ఈ పథకం నుంచి గాంధీ పేరును తొలగించాలనే ఉద్దేశంతో కొత్త చట్టంతో వస్తోంది. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అజీవిక మిషన్(గ్రామిన్) బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపింది ప్రభుత్వం. ఆదివారం ఆ బిల్లుపై ప్రెసిడెంట్ సంతకం చేశారు. ఈ కొత్త స్కీమ్‌లో పని దినాలతో పాటు వేతనం కూడా పెంచిన విషయం తెలిసిందే. ఇదివరకూ 100 రోజులున్న పని దినాలను 125కు, కనీన వేతనాన్ని కూడా రూ.240కి పెంచారు. అలానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాల్లోనూ కీలక మార్పులు చేశారు. ఇంతకుముందు హిమాలయ పర్వత ప్రాంత రాష్ట్రాల్లో ఈ వాటా 90:10గా ఇతర రాష్ట్రాల్లో 75:25గా ఉండేది. ఇకనుంచి కేంద్ర, రాష్ట్రాలు ఖర్చులను 60:40 శాతంలో భరించనున్నాయి.

## సౌతాఫ్రికాలో కాల్పుల కలకలం.. 9 మంది మృతి

సౌతాఫ్రికాలోని జోహెన్నెస్ బర్గ్ లో కాల్పుల కలకలం చోటుచేసుకుంది. జొహన్నెస్‌బర్గ్ శివారులోని ఓ టౌన్‌షిప్‌లో ఈరోజు ఉదయం ఓ బార్ ముందు దుండగులు విచక్షణారహితంగా కాల్పులు జరిపాడు. దీంతో ఆ చుట్టుపక్కల ఉన్న వారు తొమ్మిది మంది చనిపోయారు. మరో పది మందికి గాయాలయ్యాయి. దుండగులు రెండు కార్లలో అక్కడికి చేరుకుని అకస్మాత్తుగా కాల్పులు జరిపారని పోలీసులు తెలిపారు. తొలుత ఈ ఘటనలో పదిమంది చనిపోయారని ప్రకటించారు. ఆ తర్వాత మృతులు తొమ్మిది మంది అని స్పష్టత ఇచ్చారు. సమాచారం అందిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నామని, అప్పటికే దుండగులు పారిపోయారని పోలీసులు తెలిపారు. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. క్షతగాత్రులను వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించామన్నారు. కాల్పులు జరిగిన ఏరియా చుట్టుపక్కల బంగారు గనులు ఉన్నాయని, అక్కడ కార్మికులే ఎక్కువగా ఉంటారని పోలీసులు వివరించారు. కాగా, ఈ నెలలో దక్షిణాఫ్రికాలో ఇది రెండో సామూహిక కాల్పుల ఘటన. డిసెంబరు 6న ప్రిటోరియా సమీపంలో జరిగిన కాల్పుల్లో మూడేళ్ల చిన్నారిసహా 10 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు.

## మధ్యప్రదేశ్ అప్పు రూ.4.65 లక్షల కోట్లు..



భోపాల్: మధ్యప్రదేశ్ రాష్ట్ర అప్పు రూ.4.65 లక్షల కోట్లకు చేరింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర మొత్తం బడ్జెట్ రూ.4.21 లక్షల కోట్లను ఇది మించిపోయింది. ఈ నేపథ్యంలో మధ్యప్రదేశ్ ఆర్థిక పరిస్థితి, పెరుగుతున్న అప్పులపై ఆ రాష్ట్ర మంత్రులు ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో భోపాల్‌లోని కుషాభావు ఠాక్రే కన్వెన్షన్ సెంటర్‌లో ఉత్తర, మధ్య రాష్ట్రాల పట్టణాభివృద్ధి మంత్రుల ప్రాంతీయ సమావేశం జరిగింది. కాగా, మధ్యప్రదేశ్ పట్టణాభివృద్ధి, గృహనిర్మాణ మంత్రి కైలాష్ విజయవర్గియా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ రాష్ట్ర అప్పు రూ.4.65 లక్షల కోట్లకు చేరినట్లు ఆయన తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర మొత్తం బడ్జెట్ రూ.4.21 లక్షల కోట్లను అప్పులు మించిపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు మధ్యప్రదేశ్ ఆర్థిక పరిస్థితి గణనీయంగా క్షీణించిందని మంత్రి కైలాష్ విజయవర్గియా అంగీకరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థిక ఒత్తిడిని పెంచాయని తెలిపారు.

VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad. Published from PRME Home.Old Bus Stand Road Mahabubnagar - 509001 ,Editor K.A.Vijayaraju Ph.08542-222208 ,Website: www.vaarthatarangalu.com,Email: vtarangalu_222208@rediffmail.com,RNI.NO:APTEL 2004/14137